ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

4-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 155 పేజీలు: 12 వెల: 6.50

రాష్ట్రంలో గ్రూప్-2 మెయిన్స్ వాయిదా 2లో

హాత్రాస్ తొక్కిసలాట తర్వాత బాబా ఎక్కడ? 5లో

# ప్రజల రాజధాని అమరావతి

- గత ప్రభుత్వం విధ్వంసక చర్యలకు పాల్పడింది..
- 29 వేలమంది రైతుల నోట మట్టికొట్టాలనుకుంది..
- రైతుల త్యాగాలు మరువను.. న్యాయం చేస్తా
- ఉపాధికల్పన, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాజధానిని నిర్మిస్తా
- శిథిలాల నుంచే బంగారు భవిష్యత్తుకు నాంది
- అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేసి ప్రసంగించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల రాజధాని అమరావతిని ఉపాధికల్పన,సంపదసృష్టి,పేదరిక నిర్మూలన లక్ష్యంగా నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.గతంలో ఎందరో పెట్టుబడులకు ముందుకు వచ్చారు.గత ప్రభుత్వ వికృత చేష్టలు,విధ్వంసక చర్యలతో వెనక్కు తగ్గారు.సింగపూర్ అమరావతి రాజధాని నిర్మాణానికి ఒక ప్రణాళికను ఇచ్చింది.ఆ దేశంలో కీలక కంపెనీ ఇక్కడ పెట్టుబడులకు ముందుకు వచ్చింది.గత ప్రభుత్వం ఏం చేసిందో తెలియనది కాదు. అమరావతి రైతుల త్యాగాలు మరవను, వారిపై గత ప్రభుత్వం పెట్టిన కేసుల విషయంలో త్వరలో కీలక నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద భూ సేకరణ ప్రాజెక్టు అమరావతి అన్నారు.ఇంత పెద్ద రాజధాని ఎక్కడా ఉండదన్నారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రాజధాని అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కొంత భావోద్వేగానికి గురయ్యారు. ఎంత నీచమైన పరిస్థితులు గత ప్రభుత్వం సృష్టించిందన్నారు. అందమైన భవనాలను తుది దశలో నిలిపివేసింది, రహదారులు, అంతర్గత దారుల స్దితి దారుణంగా మారిందన్నారు.

2019 ముందు అమరావతి పరిస్థితి,నేటి పరిస్థితులను చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు.ఇది ఏ ఒక్కరి రాజధాని కాదు. యావత్ రాష్ట్ర ప్రజలదని తెలిపారు. ప్రతి తెలుగు బిడ్డ అమరావతి నాది అని గర్వంగా గుర్తించాలి చెప్పుకోవాలన్నారు కొత్తగా ప్రణాళికలు ఏమీ లేవని, పాత వాటినే కొనసాగిస్తూ నిర్మాణం చేస్తామని తెలిపారు. అమరావతి అనేది ఆ కాలంలో ప్రముఖ నగరం, రాష్ట్ర విభజన జరుగుతుందని అమరావతి రాజధాని >>2



బుధవారం అమరావతిపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌చేస్తున్న సిఎం చంద్రబాబు

అమరావతి అనుసంధాన రహదారుల అభివృద్ధి 3లో



## 3 నెలల్లో ఉచిత ఇసుక పాలసీ
### - మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,జులై 3,ప్రభాతవార్త :** రానున్న మూడునెలల్లో ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చి ఉచితంగా ఇసుకను అందరికీ అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర గనులు,భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమల్లోకి తేవడం ద్వారా నిర్మాణ రంగాన్ని పునరుద్దరించి,ఆ రంగంపై ఆధారపడిన కార్మికులు అందరికీ >>2

## సముద్రపు కోతకు శాశ్వత పరిష్కారం
### ఉప్పాడ తీర ప్రాంతాన్ని పరిశీలించిన డి.సిఎం పవన్
### మారిటైం బోర్డు, కేంద్ర శాఖల అధికారులతో కలిసి తీరప్రాంతంలో పర్యటన


బుధవారం పిఠాపురం నియోజకవర్గంలో ప్రజల సమస్యలు వింటున్న డిప్యూటీ సిఎం పవన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 3, ప్రభాతవార్త :** పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే పనిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మొదలు పెట్టారు. ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలను సముద్రపు కోత నుంచి కాపాడేందుకు గానూ కార్యా చరణకు దిగారు. బుధవారం ఉప్పాడ తీరంతో సముద్రపు కోతకు గురవుతున్న ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ మారీటైం బోర్డు, కేంద్ర ఖగోళ శాస్త్ర మంత్రిత్వ శాఖ (ఎర్త్ సైన్స్ మినిస్ట్రీ) అధికా రులు, రెవెన్యూ అధికారులతో చర్చలు జరిపారు. సముద్రపు కోతకు గలకారణాలు, నివారణ మార్గాలను వారిని అడిగి తెల్సుకున్నారు. ఉప్పాడ తీరంలోనే సముద్రం ఎందుకు ముందుకు వస్తోంది..? దీనికి గల కారణాలు, తీరాన్ని కోతకు గురి కాకుండా చేయాల్సిన నివారణ మార్గాలు అన్వేషించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. దీనిపై శాస్త్రీయంగా సర్వే నిర్వహించి పనులు మొదలు పెట్టాలని చెప్పారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.ఉప్పాడ గ్రామ తీర ప్రాంతంలో మొత్తం 84ఎకరాల విస్తీర్ణంలో భూమి సముద్రంలో కలిసిపోయిందని జిల్లా సర్వేయర్ శ్రీ లక్ష్మి నారాయణ పవన్ కల్యాణ్‌కు సూచించారు. 60 ఎకరాలుకోతకు గురయ్యాక సర్వే ప్రారంభించినట్లు తెలిపారు. సర్వే ప్రారంభించిన తర్వాత మరో 20 ఎకరాలు సముద్రంలోకి వెళ్లి పోయిన విషయాన్ని వివరించారు. మొత్తం యు.కొత్తపల్లి మండల పరిధిలోని 8 తీర ప్రాంత గ్రామాల్లో 1360 ఎకరాలు కోతకుగురైన విషయాన్ని తెల్సుకుని పవన్ కల్యాణ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చెన్నై నుంచి ఉప్పాడ తీర ప్రాంత కోతపై పరిశోధన జరిపేందుకు వచ్చిన కేంద్ర ఖగోళ శాస్త్ర మంత్రిత్వ శాఖ అధికారులు, మారీటైం బోర్డు అధికారులను సముద్రపు కోతపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎంపి ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీవర్మ, జనసేన సమన్వయకర్త మ ర్రెడ్డి శ్రీనివాస్, బిజెపి ఇంచార్జ్ కృష్ణంరాజు, జనసేన పార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పూల వర్షంతో స్వాగతించిన ఉప్పాడ ప్రజలు..**

ఉప్పాడ తీర ప్రాంత కోతకు గురవుతున్న సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు అధికారు లతో కలిసి వాటి అధ్యయనానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ విచ్చేశారు. ఆ ప్రాంతంలో ఉప్పాడ గ్రామ ప్రజలు, తీర ప్రాంత గ్రామాల ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. మత్స్యకార మహిళలు పూల వర్షం కురిపించి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## ఆర్థిక పరిస్థితిపై పూర్తి వివరాలివ్వండి
### అధికారులను ఆదేశించిన ఆర్థిక మంత్రి పయ్యావుల



**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆర్థిక పరిస్దితులపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. అయిదేళ్లుగా ఆయా శాఖలో నిధుల వినియోగం, వాటితో నిర్వహించిన పనులు ఇతరంశాలపై సవివర నివేదికను ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ నెలలో రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ వివరాలను కోరుతున్నారు. ఇప్పటి పరిస్దితుల్లో రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ ఉన్న బిల్లులపై ఆర్థిక శాఖ అధికారులు సమాచారం సేకరిస్తున్నారు. పెండింగ్ బిల్లులపై వెంటనే పూర్తి సమాచారం ఇవ్వాలని అన్ని శాఖలకు ఆర్థిక శాఖ లేఖలు రాసింది. అయితే, పెండింగ్ బిల్లులు అరకొరగా సమాచారాన్ని కొన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారు ఇస్తున్నారు.

మొత్తంగా 10వేల కోట్ల రూపాయలు మాత్రమే పెండింగ్ బిల్లులు ఉన్నట్టు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే, శ్వేత పత్రం కోసం చేస్తున్న కసరత్తులో పెండింగ్ బిల్లుల అరకొర సమాచారం పై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అభ్యంతర వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులపై పూర్తి సమాచారం తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ బిల్లులపై పూర్తి సమాచారం కోరుతూ మరోసారి అన్ని శాఖలకు లేఖలు రాయాలని ఆర్థిక మంత్రి వెల్లడించారు.

పెండింగులో సమాచారం ఇవ్వని అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని లేఖలో పేర్కొన్నాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలు జారీ చేశారు.

## ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ రాజీనామా



**అమరావతి, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ బుధవారం రాత్రి తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నీజర్ ఆమోదించినట్టు తెలిసింది. కాగా గత అయిదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో గౌతమ్‌సవాంగ్ కొన్నాళ్లపాటు డిజిపిగా విధులు నిర్వహించారు. 2019 మే నుంచి 2022 ఫిబ్రవరి వరకు ఆ పదవిలోఉన్న ఉద్యోగ విరమణకు రెండేళ్ల ముందుగానే రాజీనామా చేసిన ఆయన్ని అనంతరం అప్పటి ప్రభుత్వం ఎపిపిఎస్సీ చైర్మన్‌గా నియమించిన సంగతి తెలిసిందే.

2022 మార్చిలో ఆయన ఆ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా ఒక దశలో సవాంగ్ వైఎస్సార్సీతో అంటకాగిన అధికారిగా ముద్రవేసుకున్నారు. అప్పట్లో టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు వైఎస్సార్సీ మూకలు రాళ్లదాడికి యత్నిస్తే.. నిరసన తెలిపే హక్కు.. రాజ్యాంగం కల్పించిందని అంటూ సవాంగ్ చేసిన వ్యాఖ్యలు భారీస్థాయిలో వివాదాస్పదమయ్యాయనే విషయం విదితమే.

## 'నిఘా' అధిపతిగా లడ్డా బాధ్యతలు



**విజయవాడ,జూలై3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర నిఘా విభాగాధిపతిగా మహేష్‌చంద్ర లడ్హాను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. 1998 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన లడ్హా కేంద్ర సర్వీసుల్లో డిప్యుటేషన్ ముగించుకుని ఎపి ప్రభుత్వానికి రిపోర్ట్ చేశారు. దాంతో ఆయన్ను నిఘా విభాగాధిపతిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. లడ్హా గతంలో ప్రకాశం, నిజామాబాద్, గుంటూరు జిల్లాల్లో ఎస్పీగా పని చేశారు. హైదరాబాద్ ఈస్ట్ డిసిపిగా, జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎలో దాదాపు ఐదేళ్లపాటు ఎస్పీగా, డిఐజిగా విధులు నిర్వర్తించారు. విజయవాడ నగర జాయింట్ పోలీస్ కమిషనర్‌గా, విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా, నిఘా విభాగంలో ఐజీగానూ పని చేశారు. 2019- >>2

## 'కృష్ణ'కు గోదావరి నీరు

### పట్టిసీమ 2, 4, 6 పంపులద్వారా నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల
### రాయలసీమకోసం కృష్ణా జలాలు
### కృష్ణా డెల్టాలో ముందస్తు ఖరీఫ్ పంట


పట్టిసీమ నీరు ప్రవాహ మార్గాన్ని పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, జులై 3, ప్రభాతవార్త:** దేశంలోనే నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన మొదటి వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకంలోని 2,4,6 పంపుల ద్వారా గోదావరి జలాలను బుధవారం ఉదయం మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా యంత్రాల వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు,ముప్పిడి వెంకటేశ్వర రావు, పత్సమట్ల ధర్మరాజులతో కలిసి పూజలు చేశారు అనంతరం నీరు విడుదల ప్రదేశంలో గోదారమ్మకు పూజలు చేసి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఏటా వేలాది టీఎంసీల గోదావరి వరద నీరు వృధాగా సముద్రంలోని పోతుందని,పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యేలోగా దానిలో కొంతమేరైనా సాగుకి, త్రాగునీటికి వినియోగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014లో నదుల అనుసంధానం కార్యక్రమంలో భాగంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రణాళిక చేశారన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 2016, 2017, >>2

## మెగా డిఎస్సీ గడువు పెంపు - మంత్రి లోకేష్

2లో





## రాహుల్‌కు అదనపు భద్రత
### హిందూత్వ వ్యాఖ్యలతో విపక్ష నేతకు దాడి హెచ్చరికలు

**న్యూఢిల్లీ,జులై 3:** ఇండియా కూటమి లోక్‌సభా పక్షనేత ఎంపి రాహుల్ గాంధీకి ఢిల్లీపోలీసులు భద్రతను పెంచారు. కొన్ని హిందూత్వ గ్రూపులనుంచి ఆయనపై దాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో పోలీసులు వెంటనే ఆయనకు భద్రతను పెంచారు. స్థానిక పోలీసులతోపాటు ఒక పారామలిటరీ ప్లాటూన్‌ను రాహుల్‌గాంధీ నివాసంముందు ఏర్పాటుచేసారు. కాషాయపార్టీపైనా, హిందూత్వంపై అనుచిత వ్యాఖ్యలుచేసారని రాహుల్‌పై కొన్ని హిందూ అతివాద సంస్థలు, నేతలు హెచ్చరికలుచేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాహుల్ గాంధీకి సిఆర్‌పీఎఫ్ సెక్యూరిటీ ఉన్న సంగతి తెలిసిందే. లోక్‌సభలో ప్రతిపక్ష నేత కావడం, ఇండియా కూటమి పక్షనేతగా వ్యవహ రిస్తుండటంతో ఆయన భద్రతను సమీక్షించిన ఢిల్లీ పోలీసులు అదనపు సిబ్బందినినియమించారు. ఒక పారామిలిటరీ బృందంతోపాటు ఢిల్లీ పోలీసుల బృందం కూడా ఆయన నివాసం వద్ద అదనంగా నియమించారు. కాగా రాహుల్ గాంధీ పార్లమెంటులో చేసినప్రసంగాలపై అధికారపక్షం నుంచి హిందూ సంఘాలు, ఆర్‌ఎస్‌ఎస్ >>2

4-7pg2exHMNWJQE.qxd:4-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1





బుధవారం అమరావతి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# ఉచిత ఇసుక పాలసీ

>> పెద్దఎత్తున ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారన్నారు.గత ప్రభుత్వం అనుసరించిన ఇసుక విధానం వల్ల రాష్ట్రంలో నిర్మాణ రంగమంతా కుదేలైందని,ఆ రంగంపై ఆధారపడ్డ 40రంగాలకు చెందిన కార్మికులు రోడ్డున పడటం జరిగిందన్నారు.ప్రైవేటు ఏజన్సీలకు గత ప్రభుత్వం ఇసుకను అమ్ముకోవడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునే అంశంపైనే దృష్టి సారించడం వల్ల కోట్లాది మంది కార్మికులు ఎంతగానో నష్టపోయారన్నారు.ప్రస్తుతం వర్షాకాలం అవ్వడం వల్ల సెప్టెంబర్ లోపు రీచ్‌ల నుండి ఇసుక తవ్వకాలకు వీలుండదన్నారు.రానున్న పది పదిహేను రోజుల్లోపు రాష్ట్రంలో అధికారికంగా, అనధికారికంగా ఉన్న ఇసుక స్టాక్ పాయింట్లను గుర్తించి వాటిల్లో అందుబాటులో ఉన్న ఇసుకను ప్రజలకు ఉచితంగా పంపిణీచేస్తామన్నారు. రానున్న 3నెలలపాటు దాదాపు కోటి టన్నుల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు. స్టాక్ పాయింట్ల నుండి ఇసుక రవాణాచేసే వాహనాల చార్జీలను కూడా నియంత్రించి అతి తక్కువ చార్జీలకే ఇసుక రవాణా అయ్యే విధంగా,ఇసుక బ్లాక్ మార్కెటింగ్ కాకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మెగా డిఎస్సీ గడువు పెంపు

**అమరావతి, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మెగా డిఎస్సీకి సన్నద్ధమయ్యే అభ్యర్థులకు 'కూటమి' ప్రభుత్వం తియ్యటి 'వార్త' చెప్పింది. పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం ఇవ్వాలని వినతులు రావటంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.

'టెట్'కు 90 రోజులు, మెగా డిఎస్సీకి 90 రోజులు సమయం ఇచ్చింది. అభ్యర్థుల నుంచి అత్యధికంగా వినతులు రావటంతో మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ అధికారులతో సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. పూర్తి షెడ్యూల్‌తో ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ వెలువరించనుందని తెలిపారు.

**వయోపరిమితిపై నిర్ణయం:**

మెగా డిఎస్సీలో వయోపరిమితి సడలింపుపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు. మెగా డిఎస్సీలో కొన్ని జిల్లాలకు ఎస్జీటీ పోస్టులు తక్కువగా ఉన్నాయని పలువురు తన దృష్టికి తెచ్చినట్టు తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ ఎలా ఉండాలో తల్లి దండ్రుల నుంచి అభిప్రాయలు సేకరించాలన్నారు. ప్రైవేటు పాఠశాలల రెన్యూవల్ విషయంలో అనవసర ఆంక్షలు విధించొద్దని మంత్రి సూచించారు. టెట్ సిలబస్‌లో మార్పు చేయలేదని సిలబస్ వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచామని అధికారులు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు.

# రాజధాని అమరావతి

>> అవుతుందని ఎవరూ ఊహించలేదు. రాజధానికి అమరావతి పేరు పెట్టాలని రామోజీరావు సూచించారు. అమరావతి పేరును క్యాబినెట్‌లో వందశాతం అంగీకరించారు. ప్రతి గ్రామం నుంచి మట్టి నీరు తెచ్చి అమరావతిలో ఉంచాం.యమునా నది నీరు, పార్లమెంట్ మట్టిని ప్రధాని మోడీ తెచ్చారు. దేశంలోని ప్రముఖ దేవాలయాల పవిత్ర జలం, మట్టి తెచ్చాం. ఆ పవిత్ర జలం, మట్టి మహిమ అమరావతిలో ఉంది. అందుకే అమరావతిని ఎవరూ కదిలించలేకపోయారు. రాష్ట్రంలో ఎటుచూసినా సమదూరంలో ఉన్న ప్రాంతం ఇది. రాష్ట్ర భవిష్యత్తును ఆకాక్షించే ఎవరైనా అమరావతిని ఒప్పుకోవాలి. విజయవాడ, గుంటూరు మధ్యే రాజధాని ఉండాలని శివరామ కృష్ణ కమిటీ కూడా చెప్పింది. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన అనుభవం నాకుఉంది. తొమ్మిదేళ్లలో సైబరాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాం. కృష్ణానది నుంచి నీళ్లు తెచ్చి సైబరాబాద్‌కు ఇచ్చాం. 29 వేల మంది రైతులు 34,400 ఎకరాలు రాజధాని కోసం ఇచ్చారు. రైతులు ఇచ్చిన భూమికి ఏటా పరిహారం ఇచ్చాం. పదేళ్ల వరకు పరిహారం ఇస్తామని రైతులకు చెప్పాం. రైతు కూలీలకు కూడా పరిహారం ఇచ్చాం. రైతులు ఇచ్చింది, ప్రభుత్వ భూమి కలిపి 53,745 ఎకరాలు సమకూరింది. రాజధాని రాష్ట్రానికి నడిమధ్యనే ఉండాలని ఆనాడు ప్రతిపక్షనేతగా జగన్ చెప్పారు. కానీ, అధికారంలోకి వచ్చాక జగన్ ఏం చేశారో ప్రజలే చూశారు. దేశంలో ఏ నగరానికి లేని సౌలభ్యత అమరావతికి ఉంది. ఇన్నికిలోమీటర్ల రివర్ ఫ్రంట్ ఎక్కడా లేదు. ఒక వైపు గోదావరి, మరో వైపు కృష్ణా రెండు నదుల అనుసంధానంతో ఎప్పుడూ ఫ్రెష్ వాటర్ అందుబాటులో ఉంటుంది. విభజన సమయంలో మనకు లోటు బడ్జెట్ ఉంది. ప్రాజెక్టు ఏదైనా విన్ విన్ పరిస్థితిలోనే ముందుకు తీసుకెళ్లా అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక మంది ముందుకొచ్చారు. సింగపూర్ మనకు మాస్టర్‌ప్లాన్ ఇచ్చింది. తొమ్మిది విభాగాల్లో అమరావతి హబ్‌గా మారాలని ఆకాంక్షించాం. ఫైనాన్షియల్, నాలెడ్జ్, టూరిజం, ఎలక్ట్రానిక్, హెల్త్ సిటీ ప్రతిపాదించాం. దేశం లోని ఏ నగరానికీ అమరావతిలా సౌలభ్యం లేదు. జగన్ వచ్చాక అమరావతిలో జరుగుతున్న పను లనుఆపేశారు. అధికారంలోకి వచ్చినవెంటనే ప్రజా వేదిక కూల్చేశారు. ఏ కట్టడం కట్టాలన్నా పదిసార్లు ఆలోచిస్తాం. అమరావతి రైతులను అనేక రకాలుగా అవమానించారు.శ్రీకాకుళం యాత్రకు వెళ్తే మధ్యలోనే అడ్డుకున్నారు. అమరావతి రైతుల త్యాగం చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది.రాజధానిని మార్చిన వ్యక్తి గతంలో ఎవరూ లేరు. క్యాపిటల్ మార్పు జరిగితే ఏం జరుగుతుందో దేశానికిది కేస్ స్టడీ. ఇంతగా విధ్వంసం చేసిన వ్యక్తి రాజకీయాలకు అర్హుడేనా? కేసులు ఎదుర్కొంటున్న అమరావతికి రైతులకు న్యాయం చేస్తాం. ఏం జరిగినా వెనక్కి చూడను. ముందుకే వెళ్తా న్యాయపరమైన చిక్కులుతొలగించి పనులు శరవేగంగాపూర్తి చేస్తాం. ఒకసారి నమ్మకం కోల్పోతే పెట్టుబడిదారులు మళ్లీరారు. ఇప్పుడు పెట్టుబడి దారులను రప్పించాలంటే చాలా కష్టపడాలి. మళ్లీ ఇబ్బందులు రావని భరోసా ఏమిటని అడుగుతున్నారు?మన రాష్ట్రంలో అవకాశాలు లేవా ప్రజలకు తెలివితేటలు లేవా? మన రాష్ట్రం రైస్‌బౌల్ అని దేశవ్యాప్తంగా పేరుంది. మనకు మంచి భూములు ఉన్నాయి. పండించే రైతులు ఉన్నారు. అమరావతికి బ్రాండ్ ఇమేజ్ ఎలా తేవాలనే ఆలోచిస్తున్నాం. ఈ శిథిలాల నుంచే బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతాం. ఇక్కడ సంపద సృష్టి, ఉపాధి కల్పన, పేదరిక నిర్మూలన జరగాలి. అమరావతిలో పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. అంచెలంచెలుగా పూర్తి చేస్తాం అని చంద్రబాబు తెలిపారు.

**అన్ని సమస్యలు చర్చిండానికే ఢిల్లీ వెళ్తున్నాను**

రాష్ట్రానికి చెందిన అన్ని సమస్యలు ముఖ్యంగా పోలవరం,అమరావతి,ఆర్థికస్థితిగతలుపై కేంద్రంతో చర్చించేందుకే ఢిల్లీ వెళ్తున్నానని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఆయన ఈ సాయంత్రం ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి ఢిల్లీ వెళ్లారు. ఆయన రాత్రికి అక్కడ బసచేస్తారు.రాష్ట్రం నుంచి కేంద్రమంత్రి వర్గంలో ఉన్న టిడిపి,బిజెపికి చెందిన మంత్రులతో ఆయన మాట్లాడతారు.గురువారం ప్రధాని నరేంద్రమోడీ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్, జలశక్తి శాఖా మంత్రులతో సమావేశం అవుతారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి చెందిన కీలకంశాలను చర్చిస్తానన్నారు. ఇదే సందర్భంలో ఆయన రాష్ట్రంలో పెన్షన్లతో సహా ఏ ఒక్క లబ్దిదారును తొలిగించమన్నారు.అందరికి గతంలో అందుతున్న సంక్షేమం అందుతుందన్నారు.

# రాష్ట్రంలో గ్రూప్-2 మెయిన్స్ వాయిదా

**విజయవాడ, జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ నెల 28న జరగవలసిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను వాయిదా వేసారు.ఆ మేరకు ఎపిపిఎస్సీ కార్యాలయం నుంచిపత్రికా ప్రకటన విడుదలయింది. పాలనాపరమైన కారణాలతోనే పరీక్షలను వాయిదా వేసినట్లు ఎపిపిఎస్సీ విడుదలచేసిన ప్రకటనలోస్పష్టం చేసింది. పరీక్ష తేదిని త్వరలోనే వెల్లడిస్తామని తెలిపింది. తేది వెల్లడి సందర్భంలోనే విధి,విధానాలు, తదితర వివరాలు వెల్లడిస్తామని వివరించింది.



బుధవారం బెంగళూరులో కర్ణాటక డిప్యూటీ సిఎం డి.కె. శివకుమార్‌తో భేటీ అయిన పిసిసి చీఫ్ షర్మిల

# 'కృష్ణ'కు గోదావరి నీరు

>> 2018 సంవత్సరాలలో ఏటా పదిలక్షల ఎకరాలకు సాగునీరు అందించామని, 40వేల కోట్ల రూపాయల విలువైన పంటను రైతులు పండించి, సంపద సృష్టించారని ఇది ముఖ్యమంత్రి దూర దృష్టికి నిదర్శనమన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణడెల్టాకి సాగు నీరు అందించడం ద్వారా ముందస్తు ఖరీఫ్ పంట వేసుకునేందుకు రైతులకు అవకాశం ఉంటుందన్నారు.

కృష్ణా జలాలను అటు రాయలసీమకి వినియోగించడం జరుగుతుందన్నారు.2014లో తమ ప్రభుత్వం గెలిచిన తర్వాత పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి రైతుల కలలను నెరవేర్చేందుకు ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన తెలంగాణతోనే ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపాలని కేంద్ర ప్రభుత్వంపై చంద్రబాబు నాయుడు చొరవ కారణంగానే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమమైందని మంత్రి చెప్పారు.పట్టిసీమ ద్వారా 20 టీఎంసీల నీటిని కృష్ణా డెల్టాలోని సాగు త్రాగునీటికి వినియోగిస్తామన్నారు. పట్టిసీమ రాష్ట్రానికి బంగారుసీమ అని మంత్రి కొనియాడారు. తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ప్రాధాన్యతాక్రమంలో రాష్ట్రంలోని అన్నీ సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. ఒకే రోజు పట్టిసీమ, తాడిపూడి, పురుషోత్తపట్నం, పుష్కర ఎత్తిపోతల పథకాలద్వారా నీటిని విడుదల చేయడం ఒక రికార్డు అని మంత్రి చెప్పారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 8 వేల క్యూసెక్కులు, తాడిపూడి ద్వారా 875 క్యూసెక్కులతో కృష్ణా డెల్టాలోని రైతులకు పురుషోత్తపట్నం ద్వారా 3500 క్యూసెక్కులు, పుష్కర ఎత్తిపోతల పథకాల ద్వారా 1200 క్యూసెక్కులు నీటిని విడుదల చేసి ఏలేరు రిజర్వాయర్‌లో నీటినిల్వలను పెంచి ఉత్తరాంధ్రకు సాగునీరు ప్రజలకు త్రాగునీరు అందిస్తామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కూడా నీరు అందిస్తామన్నారు.2014 డయాఫ్రమ్‌వాల్ పూర్తి కాకుండా నిర్మాణ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులను మార్చవద్దని పోలవరం ప్రాజెక్టు అథారిటీ హైదరాబాద్‌కు చెందిన ఐఐటి నిపుణులు చెప్పినప్పటికీ గత ప్రభుత్వం నిర్మాణ ఏజెన్సీని మార్చి, ఇంజనీరింగ్ అధికారులను బదిలీ చేసి చారిత్రాత్మక తప్పిదం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సమస్యలను తొందర్లోనే అధిగమించి ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి చెప్పారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకంలో నీటి విడుదల చేసిన అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు తాడిపూడి ఎత్తిపోతల పథకం వద్దకు వెళ్లి అక్కడ కూడా నీటిని విడుదల చేశారు.జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి,ఐటిడిఏ పిఓఎం.సూర్యతేజ,శాసన సభ్యులు చిర్రి.బాలరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజే,ఆర్డీఓ కె.అద్దయ్య,ఇరిగేషన్ శాఖ ఎస్ఈ. నరసింహమూర్తి, ఈఈబి. ఏసుబాబు, డిఈ పెద్దిరాజు,రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, తహాశీల్దార్ జివి.ప్రసాద్, ఎంపిడిఓ జి.శ్రీనివాస్,సర్పంచ్ సబ్బవరపు శ్రీరామమూర్తి,ఎంపిటిసి సోమరోతు అనితా కుమారి,బొరగం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం పోలవరం ప్రాజెక్ట్ సైట్ ఆఫీస్ సమావేశపు హాలులో అంతర్జాతీయ నిపుణుల బృందం సభ్యులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమావేశమై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:03/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- ND 816776
2nd Prize Rs.1000000/- 332567
3rd Prize Rs.7000/- 65444
4th Prize Rs.3500/-
12799 37378 47877 60619 85900
88030 88956 90788 94361 98654
5th Prize Rs.200/-
0098 1872 1904 2372 2962
3207 3614 3984 4142 9295
6th Prize Rs.100/-
0455 0971 3802 6234 7088
7244 8287 8310 9550 9684
7th Prize Rs.50/-
016 133 257 328 497
555 649 731 896 981
8st Prize Rs.100000/- 816776
9st Prize Rs. 50000/- 16776
10st Prize Rs. 30000/- 6776
11st Prize Rs. 1000/- 776
12st Prize Rs. 100/- 76
13st Prize Rs. 10/- 6

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SK 181408
2nd Prize Rs.1000000/- 661484
3rd Prize Rs.7000/- 98261
4th Prize Rs.3500/-
13539 17233 29005 29367 37147
56465 58743 60972 73114 84459
5th Prize Rs.200/-
0117 0425 1017 2389 2834
4545 4746 5229 6368 8382
6th Prize Rs.100/-
2099 2922 2970 3042 3823
4385 5375 6224 6786 9525
7th Prize Rs.50/-
052 193 212 399 443
538 663 759 846 962
8st Prize Rs.100000/- 181408
9st Prize Rs. 50000/- 81408
10st Prize Rs. 30000/- 1408
11st Prize Rs. 1000/- 408
12st Prize Rs. 100/- 08
13st Prize Rs. 10/- 8

DrawDate on:03/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- LC 852474
2nd Prize Rs.1000000/- 856536
3rd Prize Rs.7000/- 42777
4th Prize Rs.3500/-
02403 14032 16200 40020 70461
73115 78072 92307 94991 98033
5th Prize Rs.200/-
0357 0786 2005 4138 5942
6314 6624 8671 8901 9265
6th Prize Rs.100/-
1908 2297 3011 3250 5025
7672 7790 8176 8698 8985
7th Prize Rs.50/-
038 167 287 320 458
530 697 719 895 916
8st Prize Rs.100000/- 852474
9st Prize Rs. 50000/- 52474
10st Prize Rs. 30000/- 2474
11st Prize Rs. 1000/- 474
12st Prize Rs. 100/- 74
13st Prize Rs. 10/- 4

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- RK 232986
2nd Prize Rs.1000000/- 789859
3rd Prize Rs.7000/- 15722
4th Prize Rs.3500/-
04069 04287 22279 32915 42796
55763 64492 68100 87396 90405
5th Prize Rs.200/-
0240 1135 3434 4455 4613
6054 6783 7131 7445 8411
6th Prize Rs.100/-
0210 2059 2683 2689 2888
4533 4911 5797 8895 9033
7th Prize Rs.50/-
082 190 255 363 447
502 606 704 838 930
8st Prize Rs.100000/- 232986
9st Prize Rs. 50000/- 32986
10st Prize Rs. 30000/- 2986
11st Prize Rs. 1000/- 986
12st Prize Rs. 100/- 86
13st Prize Rs. 10/- 6

DrawDate on:03/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- EB 049122
2nd Prize Rs.1000000/- 157303
3rd Prize Rs.7000/- 13540
4th Prize Rs.3500/-
04624 07783 13509 19790 48712
49286 62040 70768 95964 98849
5th Prize Rs.200/-
0205 0680 0898 0991 1002
2006 3060 7530 9529 9568
6th Prize Rs.100/-
0210 1013 1062 4371 4380
4681 5138 7667 7922 8391
7th Prize Rs.50/-
028 115 212 363 456
571 640 721 828 976
8st Prize Rs.100000/- 049122
9st Prize Rs. 50000/- 49122
10st Prize Rs. 30000/- 9122
11st Prize Rs. 1000/- 122
12st Prize Rs. 100/- 22
13st Prize Rs. 10/- 2

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- DB 691286
2nd Prize Rs.1000000/- 642860
3rd Prize Rs.7000/- 47861
4th Prize Rs.3500/-
01238 06448 09268 25447 29997
54767 63852 80459 81054 99607
5th Prize Rs.200/-
1831 1981 4115 5559 5606
6295 8641 8746 9096 9733
6th Prize Rs.100/-
0348 0996 1031 1586 2185
3005 3195 5290 6709 7602
7th Prize Rs.50/-
057 166 285 391 407
583 615 716 801 963
8st Prize Rs.100000/- 691286
9st Prize Rs. 50000/- 91286
10st Prize Rs. 30000/- 1286
11st Prize Rs. 1000/- 286
12st Prize Rs. 100/- 86
13st Prize Rs. 10/- 6

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/07/2024
M.R.P. ₹.2/-
DrawDate on:03/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 884478
2nd Prize Rs.7000/- 13355
3rd Prize Rs.3500/-
03089 10667 16209 36942 69613
76694 83999 84269 86602 99414
4th Prize Rs.200/-
1535 5011 5079 5713 7073
7474 7841 9129 9523 9894
5th Prize Rs.100/-
2970 3115 5204 5734 6291
6377 6551 7129 7283 9561
6th Prize Rs.50/-
022 198 279 369 409
534 625 778 837 969

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 112880
2nd Prize Rs.7000/- 53330
3rd Prize Rs.3500/-
02327 03811 15877 18672 36028
46717 52834 77775 96906 97224
4th Prize Rs.200/-
1530 2683 3201 3212 5522
6378 7713 7794 8659 9799
5th Prize Rs.100/-
0682 0769 0829 2754 3583
5707 5829 7485 8125 8202
6th Prize Rs.50/-
087 134 279 397 473
524 613 773 863 990

DrawDate on:03/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 957937
2nd Prize Rs.7000/- 48919
3rd Prize Rs.3500/-
12684 16052 21248 26811 34838
44836 72173 74244 86636 99105
4th Prize Rs.200/-
1765 2209 3055 4038 4081
4779 4966 5491 8309 8937
5th Prize Rs.100/-
0189 1374 1467 3087 3476
4060 4937 5434 7102 7894
6th Prize Rs.50/-
034 116 285 323 419
552 618 716 822 967

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 364443
2nd Prize Rs.7000/- 52462
3rd Prize Rs.3500/-
00445 03105 11127 12576 47320
52733 62084 63225 86649 99350
4th Prize Rs.200/-
0791 1558 3464 6217 6505
6517 8237 8368 8802 9774
5th Prize Rs.100/-
1532 1723 1741 2857 3018
5927 6642 7770 7833 9864
6th Prize Rs.50/-
044 158 231 395 434
534 674 740 814 970

DrawDate on:03/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 546934
2nd Prize Rs.7000/- 81944
3rd Prize Rs.3500/-
13680 24548 35133 35696 46223
57494 68758 79157 92560 92776
4th Prize Rs.200/-
0467 0539 1702 1896 2899
4248 6261 6385 7588 8787
5th Prize Rs.100/-
1119 1188 2486 2572 3057
4561 5194 7635 8512 9907
6th Prize Rs.50/-
018 143 289 361 469
569 678 792 878 914

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 256221
2nd Prize Rs.7000/- 89965
3rd Prize Rs.3500/-
12514 12879 23314 34781 45389
45710 56554 67287 78607 91981
4th Prize Rs.200/-
0445 0624 1506 1596 4849
5312 5973 6829 8630 9500
5th Prize Rs.100/-
2259 2284 2512 4192 4615
4709 5812 7308 7392 9357
6th Prize Rs.50/-
098 109 206 393 498
545 629 727 813 980

# రాహుల్‌కు అదనపు భద్రత

>> వాదులనుంచి తీవ్ర అభ్యంతరాలువ్యక్తం అయ్యాయి. ఆయనకు వ్యతిరేకంగా బ్యానర్లు, పోస్టర్లు వెలిసే అవకాశం ఉందని తేలింది. ఒక్కో ప్లాటూన్‌లో 16 నుంచి 18 మంది పోలీసులు, పారామిలిటరీ సిబ్బంది ఉంటారు. తుగ్లక్‌రోడ్ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఎనిమిదినుంచి 20 మంది అదనపు పోలీసులను ఏర్పాటుచేసారు. న్యూఢిల్లీ సరిహద్దులను మూసివేసి క్షుణ్ణంగా తనిఖీలుచేసిన తర్వాతనే అనుమతిస్తూ పెట్రోలింగ్‌ను కూడాపెంచారు. న్యూఢిల్లీ జిల్లా పోలీస్ డిప్యూటి కమిషనర్ దేవేష్ మహాలా జిల్లాలోని అందరు ఎసిపిలు, పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జిలకు భద్రతను పెంచాలని ఆదేశాలిచ్చారు. అన్ని పోలీస్ స్టేషన్లపరిదిలో నిఘా వ్యవస్థను పటిష్టంచేయాలని, హిందూసంస్థలపై నిఘా పెట్టడమే కాకుండా భవిష్యత్ కార్యక్రమాలను ఆరాతీయాలని ఆదేశించారు. రాహుల్‌నివాసం వద్ద ఇతర ప్రాంతాల్లో ఎక్కడా పోస్టులు, బ్యానర్లు రానీయకుండా చూడాలని డిసిపి ఆదేశించినట్లు కాంగ్రెస్‌నేతలు చెపుతున్నారు.

# జార్ఖండ్ సిఎం పీఠంపై మళ్లీ హేమంత్ సోరెన్!

## చంపై సోరెన్ రాజీనామాతో వడివడిగా పరిణామాలు

**రాంచి, జులై 3:** జార్ఖండ్‌లో శరవేగంగా జరుగుతున్న రాజకీయపరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం హేమంత్‌సోరెన్ మళ్లీ జార్ఖండ్ సీఎంగా పగ్గాలు చేపట్టబోతున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా ప్రస్తుత సీఎం చంపై సోరెన్ ముఖ్యమంత్రిగా రాజీనామా లేఖను రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్‌కు అందచేసారు. కేవలం ఐదునెలలు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్న చంపైసోరెన్‌కు పార్టీపరంగా కీలక బాధ్యతలు ఇస్తారని అంచనా. హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్టుచేసిన రెండురోజుల తర్వాత అంటే ఫిబ్రవరి 2వ తేదీ ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. ఇపుడు సోరెన్‌కు బెయిల్ లభించడం, పైగా గండీ ఉప ఎన్నికలో సోరెన్ భార్య కల్పానాసోరెన్ విజయం సాధించడం వంటిపరిణామాలతో ముఖ్యమంత్రి మార్పు అనివార్యం అని ఖరాఖండిగా తేలిపోయింది. అందుకు అనుగుణంగానే చంపైసోరెన్ రాజీనామా ఇందుకు బలంచేకూర్చింది. తర్వాత శాసనసభా పక్ష నేతగా సోరెన్‌ను ఎన్నుకోవడం, తమను ప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు ఆహ్వానించాలని హేమంత్‌సోరెన్ గవర్నర్‌ను కలిసి లేఖ ఇవ్వనున్నట్లుకూడా పార్టీనేతలు చెపుతున్నారు. ఇదిలా ఉంటే ఇండియా కూటమి సమావేశం రాంచిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగింది. కూటమి భాగస్వాములు కూడా ఇప్పటికే ఏకాభిప్రాయానికి వచ్చారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు అవసరం ఏర్పడిందని నాయకులు అభిప్రాయపడ్డారు. జార్ఖండ్ సీఎంగా మూడోసారి హేమంత్‌సోరెన్ పదవీబాధ్యతలు చేపడుతున్నారు. ఇప్పటి వరకూ సీఎంగా ఉన్న చంపైసోరెన్‌కు యుపిఎ కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్‌గాను, జెఎంఎం వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగిస్తారని తెలుస్తోంది. ఇండియా కూటమి ఎమ్మెల్యేలు గవర్నర్ సిపి రాధా కృష్ణన్‌ను కలిసి చర్చలుజరుపుతారని తెలు స్తోంది. చంపైసోరెన్ తన రాజీనామా అందచేస్తారని, వెనువెంటనే హేమంత్‌సోరెన్ ప్రభుత్వ ఏర్పాటుకుతమను ఆహ్వానించాలని కోరతారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇండి కూటమి, జెఎంఎం శాసనసభా పక్ష సమా వేశంలో హేమంత్‌సోరెన్‌ను మళ్లీ నాయకుడిగా ఎన్నుకుంటారు. జైలునుంచి బెయిల్‌పై వచ్చిన తర్వాత జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ అన్ని పార్టీల ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు సోరెన్ కూడా ఇదే తరహా సమావేశం ఆయన అరెస్టుకు ముందు నిర్వహించారు. ఆనాటి సమావేశంలో ఆయన సతీమణి కల్పనాసోరెన్‌ను జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఎంపికచేసేందుకు అవసరమైన సంతకాలన్నింటినీ కూడా తీసుకున్నారు. జైలునుంచి వచ్చినతర్వాతకూడా కల్పానాసోరెన్ సీఎం అవుతారని కొట్టిపారవేయలేని పరిస్థితులు కూడా ఇపుడున్నాయి.

ఈనెల 2,3 తేదీల్లోసీఎం చంపైసోరెన్ కార్యక్రమాలు దుంకా, రాంచీల్లో ఉన్నాయి. వాటిని రద్దుచేసుకున్నారు. వాతా వరణం మారడంతో దుంకా కార్యక్రమంరద్దు చేసారని, హేమంత్‌సోరెన్ సోదరుడు మంత్రి బసంత్‌సోరెన్ సమక్షంలోనే కార్యక్రమాన్ని క్లుప్తంగా ముగించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాజ కీయ వాతావరణంలో జెఎంఎం మిత్రపక్షాలతో కలిసి సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఐదునెలల తర్వాత హేమంత్‌సోరెన్ విడుదలయినందున ఈసమావేశం నిర్వహించాల్సి వచ్చిందని చెపుతున్నారు.

# 8 నుంచి ఉచిత ఇసుక పంపిణీ

## -సిఎం చంద్రబాబు కీలక నిర్ణయం

**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉచిత ఇసుక పంపిణీ విధానం మళ్లీ పునరావృతం కాబోతోంది. ఈమేరకు సిఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐదేళ్ల క్రితం టిడిపి ప్రభుత్వ హయాంలో అమలైన ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని ఇపుడు కొనసాగించాలని నిర్ణయించారు. ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని ఈనెల 8వ తేదీ నుంచే అమల్లోకి తీసుకురావాలని సంకల్పించారు. ఈమేరకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు సిఎం ఆదేశాలు జారీచేశారు.ఇదిలా ఉండగా ఈ పథకానికి సంబంధించి జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఆధ్వర్యలో ఇసుక లోడింగ్, రవాణా చార్జీలను నిర్ణయించనున్నారు.

# లడ్డా బాధ్యతలు

>> 20 మధ్య ఎపి పోలీస్ పర్సనల్ విభాగం ఐజీగా పని చేసి కేంద్ర సర్వీసులకు డిప్యుటేషన్ పై వెళ్లారు. అక్కడ సీఆర్‌పీఎఫ్‌లో ఐజీగా నాలుగేళ్ల పాటు పని చేసి, ఇప్పుడు ఎపికి తిరిగొచ్చారు. మహేశ్ చంద్ర లడ్డా ప్రకాశం జిల్లా ఎస్పీగా పని చేసిన సమయంలో ఆయన ప్రయాణిస్తున్న వాహనాన్ని మావోయిస్టులు క్లెమోర్‌మైన్స్‌తో పేల్చేశారు. అది బుల్లెట్‌ప్రూఫ్ వాహనం కావడంతో లడ్డా, ఆయన ఇద్దరు గన్‌మన్లు, డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డారు. ఆయనను ఇంటిజెన్స్‌గా నియమించే అంశంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర సర్వీసుల్లోకి తీసుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-06-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి తె.5.54, చతుర్దశి తె.4.58
మృగశిర రా.3.54
వర్జ్యం 9.40-11.15
దు.మ.ఉ.10.08-11.01
2) మ.3.24-4.17
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** పనులు నత్తనడకన సాగుతాయి, ఇంటా బయటా చికాకులు ఎదురైనా అధిగమిస్తారు.

**వృషభం :** పనులు సాఫీగా సాగుతాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మిథునం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** శ్రమకు తగిన ఫలితం కష్టమే. పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**సింహం :** పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఇంటాబయట ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల:**కుటుంబంలో ఏర్పడిన చికాకులు తొలుగుతాయి. క్రయ విక్రయాల్లో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. కొత్త వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** ఇంటాబయటా ఏర్పడిన చికాకులు తొలగుతాయి. పనులు నిదానంగా సాగుతాయి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**కుంభం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహనాలు, గృహాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** అనుకోని ప్రయాణాలు చేస్తారు. బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారించుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

4-7Pg3exHMNWJQER-f.qxd:4-7Pg3exHMNWJQER-f.qxd 1/1/02 5:41 AM Page 1





## యండపల్లి ఎస్సీ కాలనీని సందర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 3, ప్రభాతవార్త :** ఉప్పాడలో సముద్ర తీర ప్రాంతం కోతకు గురవుతోంది. దీనిని పరిశీలించేందుకు బుధవారం ఉదయం చేబ్రోలు క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ బయలుదేరి వెళ్లారు. యూ.కొత్తపల్లి మండలం యండపల్లి జంక్షన్ వద్ద ఉన్న ఎస్సీ కాలనీని పవన్ కళ్యాణ్ సందర్శించారు. కాలనీ వాసులతో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. వారి అవసరాలను అడిగి తెల్సుకున్నారు. దూర ప్రాంతం నుంచి మంచినీరు తెచ్చుకునేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నామని, తమ కాలనీకి మంచినీటి సదుపాయం కల్పించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కాలనీ వాసులు కోరారు.

## నేడు టీచర్స్ ఫెలిసిటేషన్ వేడుక యుఎస్ఎ స్కూల్-2024

**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** టీచర్ ఫెసిలిటేషన్ వేడుక-యుఎస్ఎ స్కూల్-2024 వేడుకలను ఈనెల 4న టిడిపి కేంద్ర కార్యాలయంలో జరుగుందని నిర్వాహకులు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ, ఎన్నారై ఎంపవర్ మెంట్, రిలేషన్స్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఎన్నారై టిడిపి అధ్యక్షుడు డాక్టర్ రవి కుమార్ వేమూరి, అక్లైమ్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సిఇఒ రవి శాఖమూర్తి అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. విద్యావేత్తలు అందరూ పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## స్క్రూడ్రైవర్‌తో మెడపై పొడిచి.. భర్తను చంపేసిన భార్య

**విజయవాడ,జూలై3,ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణాజిల్లాలో ఓ దారుణం చోటు చేసుకుంది. భర్తను భార్య హత్యచేసింది. క్షణికావేశంలోనే ఆమె భర్తను చంపేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. ఈ ఘటన కృష్ణా జిల్లాలో చోటుచేసుకుంది. బంటుమిల్లి మండలం చిన్న తుమ్మడికి చెందిన జి.అప్పారావు(30) మద్యం మత్తులో భార్య కీర్తనతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన కీర్తన స్క్రూడ్రైవర్‌తో అప్పారావు మెడపై పొడిచింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. మంగళవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. వీరికి తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే పోలీసులకు సమాచారం అందడంలో కొంత జాప్యం జరిగింది. ఈ ఘటనను గోప్యంగా ఉంచాలని హంతకురాలి బంధువులు ప్రయత్నించినప్పటికి, సమాచారం పోలీసులకు తెలిసి రంగంలో దిగారు. బంటుమిల్లి ఎస్సై జి.వాసు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితురాలు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉంది.

## కళలు సంస్కృతికి దర్పణాలు

### - సీమ రైల్వే డివిజన్ సాంస్కృతిక పోటీలు ప్రారంభం



ఇంట్రా రైల్వే డివిజనల్ సాంస్కృతిక పోటీల సందర్భంగా మాట్లాడుతున్న ఎడిఆర్ఎం సుధాకర్

**గుంతకల్లు రైల్వే, జులై 3 ప్రభాతవార్త** రసజ్ఞత రాహిత్యంతో అంతరించిపోతున్న కళలను రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు ఎడిఆర్ఎం సుధాకర్ అన్నారు. స్థానిక రైల్వే ఇన్స్‌ట్యూట్‌లో బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులపాటు నిర్వహించే రైల్వే డివిజన్ పరిధిలోని సాంస్కృతిక పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలనను చేసి ప్రారంచారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రైల్వే కార్మికులలోని కళానైపుణ్యాన్ని వెలికితీసి కళాకారులను ప్రోత్సహించాలనే అభిప్రాయంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. మూడు రోజులపాటు జరిగే పోటీలలో ఏకపాత్రాభినయం, శాస్త్రీయ సంగీతం, నృత్య ప్రదర్శనల వంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో పని ఒత్తిడి కారణంగా అలిసిపోయిన కార్మికులకు లలిత కళల పోటీలు మానవ హృదయానందానికి తోడ్పడుతాయన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల రైల్వే ఉన్నతాధజకారులు జయశంకర్‌చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు, మనోజ్, శ్రావణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, యల్లయ్య, మధుసూధనరావు, రైల్వే ఇన్స్‌ట్యూట్ కార్యదర్శి మల్లికార్జున, రైల్వేలోని ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధజకారులు, సిబ్బంది, రైల్వే కార్మిక సంఘాల ప్రతినిధులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దర్శన దళారులకు గడ్డుకాలమే!

> - బోర్డు ఏర్పాటుకు ముందే కొండపై ప్రక్షాళన
> - పిఆర్‌ఒల పేరుతో పెత్తనరాయుళ్లపై ఏవీ చర్యలు?

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండపై పెత్తనం చేస్తున్న పలువురు దర్శన దళారులపై టిటిడి నూతన ఇఒ శ్యామలరావు దృష్టి సారించారా!...టిటిడి బోర్డు ఏర్పాటుకు ముందే కొండపై దళారీ వ్యవస్థను నిర్మూలించి అక్రమాలకు తావులేకుండా ప్రక్షాళన చేస్తారా? అసలు దళారులు అనే వ్యక్తులు చలామణి అవుతున్నారా??అనే ప్రశ్నలు ఇప్పుడు టిటిడి వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. వీరందరినీ పెంచి పోషిస్తున్న ప్రజాప్రతినిధులకు తగిన విధంగా సూచనలు, సలహాలు చేసే దిశగా అడుగులు వేయనున్నారా!?అనేది కూడా రసవత్తరంగా ఉంది. అసలు టిటిడి బోర్డు ఏర్పాటైతే ప్రైవేట్ పిఆర్‌ఒల పేరుతో చలామణి కానున్న వారి ఆగడాలకు బ్రేక్ పడుతుందా!అనేది అందరి నోటా బహిరంగంగానే వ్యక్తమవుతోంది. ఇప్పటికే తిరుమలకొండపై పలువురు ప్రజాప్రతినిధులు ఎంపిలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంఎల్‌సిల పేరుతో తాము పిఆర్ ఒలమంటూ టిటిడినే శాసించే రీతిలో దర్శనాలు, వసతి సదుపాయాలు, లడ్డూప్రసాదాలకోసం అధికారులపై పెత్తనం చేస్తున్న వారిని నేరుగా కట్టడిచేయలేక పోతున్నా... తాజాగా దళారీవ్యవస్థపై టిటిడి ఇఒ శ్యామలరావు దృష్టి సారించడం ఒకింత సంచలనం రేకెత్తిస్తోంది. అయితే ఇవన్నీ సక్రమంగా చక్కదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్దేశం చేశారనే వ్యాఖ్యలు మరీ పిఆర్‌ఒల సంగతి ఏంచేస్తారనేది ఇప్పుడు అందరిలోనూ హాల్‌చల్‌గా మారింది. సామాన్యభక్తులకు వసతి, దర్శనం మరింత సంతోషకరంగా ఏర్పాటు చేసేదిశగా అడుగులేస్తున్న టిటిడి ఉన్నతాధి కారులు ఇప్పుడు దళారులపై కొరఢా ఝుళిపించేందుకు సిద్ధమవ్వడం అభినందనీయ పరిణామంగా మారింది. తిరుమలలో పలు రకాల పిఆర్‌ఒల పేరుతో దాదాపు వంద మందికిపైగానే రోజువారీగా తమ పెత్తనం పద్మా వతి విచారణ కార్యాలయం, ఎంబిసి, జెఇఒ కార్యాలయంలో పనిచేసే అధికారులపై చలా యిస్తున్నారు. వీరికి అడ్డుచెబితే తమ పరిస్థితి ఏంటనే అంతర్మథనం కొందరు డిప్యూటీ ఇఒ స్థాయి అధికారులు వ్యక్తం చేస్తున్నారంటే పిఆర్‌ఒల పేరుతో ఉన్న బయటి వ్యక్తుల అజమాయిషీ ఏంటో అర్థమవుతుంది. ఇప్పుడు దళారుల ఏరివేతపై చర్యలు తీసుకోవడం మరింతగా సంచలనంగా మారింది. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి క్షణకాలం దర్శనం కోసం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ...కూడబెట్టుకున్న ముడుపులతో తిరుమలకు వస్తున్న వేలాదిమంది సామాన్యభక్తులు తమకు వసతి సౌకర్యంతో బాటు వీలైనంత వరకు త్వరగా దేవుని దర్శనం జరిగితే చాలని అభిప్రాయపడుతుంటారు. అలాంటి వాళ్ళు నేరుగా తిరుమలకు వస్తే 50,100 రూపాయలు గదులు కూడా దొరకని పరిస్థితి ఉంది. సాధారణ రోజుల్లోనే ప్రత్యేక పర్వదినాలు, రద్దీరోజుల్లో మరెంత గగనమో వేరే చెప్పవలసిన అవసరం లేదు. తిరుమలలో 7వేలవరకు కాటేజీల నుండి అతిదిగృహాల వరకు ఉన్నాయి. వీటిల్లో సామాన్యభక్తులకు కేటా యించే సిఆర్‌ఒ జనరల్ పరిధిలో50 రూపాయలు అద్దె గదినుండి 2వేల రూపాయల వరకు కాటేజీలు ఉన్నాయి. సరాసరి 2వేల గదులు ఆఫ్‌లైన్‌లో, కరెంట్‌బుకింగ్‌లో, సిఫార్సు లేఖలపై మంజూరుచేస్తున్నారు. ఎంబిసి విచారణ కార్యాలయం పరిధిలో 100 నుండి 3,100 రూపాయలు అద్దె గదుల వరకు 600 గదులు ప్రముఖులు, సిఫార్సులేఖలపై గదులు మంజూరవుతున్నాయి. పద్మావతి విచారణ కార్యాలయం 100 రూపాయల నుండి 8,100 రూపాయల వరకు అద్దె గదులు కేటాయిస్తుంటారు.

## ఉప్పుటేరు మొగ తవ్వడానికి కలెక్టర్ చర్యలు

**ప్రభాతవార్త: నరసాపురం :** ఉప్పుటేరు మొగ పూడికతీత పనులకు సంబంధించి తక్షణమే ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం మొగల్తూరు మండలం మోళ్ళపర్రు వద్ద ఉప్పుటేరు ఏటి మొగ సముద్రంలో కలిసే ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి సి.నాగరాణి పరిశీలించారు ఆకివీడు మండలం దుంపగడప నుండి 64 కిలోమీటర్లు ప్రవహించి మొగల్తూరు మండలం మోళ్ళపర్రు వద్ద సముద్రంలో కలిసే ఈ ఉప్పుటేరు పరివాహక ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు ఎనిమిది లక్షల ఎకరాల పరివాహక ప్రాంతం నుండి వచ్చిన మురుగు,వర్షపు నీటిని ఉప్పుటేరు ద్వారా ప్రవహించి కొల్లేరు సరస్సు అవుట్‌లెట్ బయలకు ప్రవహించే ఏకైక ద్వారం ఉప్పుటేరని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.ఉప్పుటేరు మొగ పూర్తిగా ఇసుక మేటలతో పూడుకపోవటం వలన వర్షాకాలంలో దీని పరివాహక ప్రాంత ఆయకట్టు ముంపుకు గురి అవుతుందని డ్రెయినేజీ శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఏటి మొగ దగ్గర పూడికతీత పను లకు సంబంధించి తక్షణం ప్రతిపాద నలను తయారుచేసి సమర్పించాలని సంబంధిత శాఖల అధికాలను జిల్లా కలెక్టర్ శ్రీమతి సి.నాగరాణి ఆదేశించారు.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ అచ్యుత అంబారీష్, డ్రెయినేజీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంవివి. కిషోర్, డిఈఎ. సుబ్రహ్మణేశ్వరరావు, ఏఈలు ఎం దుర్గారావు, రమ్య రాధిక,నరసాపురం తహశీల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్, మొగల్తూరు తహశీల్దార్ బిఆర్ఎస్. భాస్కర్ తదితరులు ఆమె వెంట ఉన్నారు.

## శనివారం 'ప్రజావేదిక' వాయిదా

**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించతలపెట్టిన ప్రజావేదిక కార్యక్రమాన్ని వాయిదా వేయటం జరిగిందని పార్టీ తెలిపింది. పార్టీ శ్రేణులు, అభిమానులు గమనించగలరని టిడిపి కార్యాలయం కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు తెలిపారు.

## వివేకా వాచ్‌మెన్ రంగయ్యకు అస్వస్థత

### - కడప రిమ్స్‌కు తరలింపు



**పులివెందుల, జూలై 3, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి వాచ్‌మెన్ రంగయ్య అస్వస్థతకు గురయ్యాడు. వివేకా హత్యకేసులో సాక్షిగా రంగయ్య ఉన్నారు. రంగయ్య కు శ్వాసకోశ ఇబ్బందులతో పులివెందులలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరారు. అయితే రంగయ్య ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఏరియా ఆసుపత్రి వైద్యులు చేతులెత్తేశారు. దీంతో వైద్యుల సలహా మేరకు రంగయ్యను కడప రిమ్స్‌కు తరలించారు. కడప రిమ్స్ హాస్పిటల్‌లో రంగయ్య చికిత్స పొందుతున్నాడు. రంగయ్య ఆరోగ్య పరిస్థితి కొద్దిమేరకు మెరుగైనట్లు రిమ్స్ వైద్యులు తెలిపినట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా రంగయ్య అనారోగ్యంతో బాధపడు తున్నాడు. రెండు క్రితం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చేరాడు. రెండు రోజుల నుండి చికిత్స పొందుతున్న రంగయ్యకు బుధవారం మధ్యాహ్నం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండడంతో చేసేది లేక వైద్యులు రిమ్స్‌కు తరలించారు. వివేకా హత్యకేసులో ప్రధాన సాక్షిగా రంగయ్య ఉండడంతో రంగయ్య ఆరోగ్య పరిస్థితిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది.

# తిరుమల సమాచారం

## భక్తులను మోసగించే దళారులను ఉపేక్షించొద్దు

### - విజిలెన్స్, పోలీసు అధికారులకు టిటిడి ఇఒ ఆదేశం



**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తులకు అవసరమైన వసతి, దర్శనం, ఆర్జిత సేవల టిక్కెట్లకు సంబంధించి భక్తులను మోసగిస్తున్న దళారులను ఉపేక్షించొద్దని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. కొండపై దళారులు భక్తులను మోసగిస్తున్న వ్యవహారంపై అందిన ఫిర్యాదులతో బుధవారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టిటిడి సివిఎస్ఒ నరసింహాకిశోర్, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, విఎస్ఒ గిరిధర్, నందకిశోర్‌తో సమావేశం నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి భక్తులను మోసగిస్తున్న దళారులను కనిపెట్టి ఎప్పటికప్పుడువారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇఒ శ్యామలరావు ఆదేశించారు. దళారులపై వెంటవెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సివిఎస్ఒ వివరించిన అవసరం మేరకు ఐటి అనుబంధంగా ఉన్న కేసులను సత్వరం పరిష్కరించేందుకు సైబర్‌క్రైమ్ టీమ్ ఏర్పాటు పరిశీలించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. తిరుమలో దర్శన దళారులకు సంబంధించి ఆన్‌లైన్‌ద్వారా, డిప్ సిస్టంద్వారా, రిజిస్ట్రేషన్ చేసుకున్న కేసులు, దొంగతనం కేసులు, మద్యపానం, నకిలీ వెబ్‌సైట్లు తదితర అంశాలకు సంబంధించి కేసులు ఏఏ దశల్లో ఉన్నాయని తెలుసుకున్నారు. వారంరోజుల్లో ఈ కేసుల్లో దళారులకు చట్టపరంగా తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని పోలీసుఅధికారులకు సూచించారు.

## శ్రీవారి సేవలో భారత్ మహిళా క్రికెటర్లు

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని భారత మహిళ క్రికెటర్లు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మహిళ క్రికెటర్లు హార్మన్‌ప్రీత్‌కౌర్, షఫలి వర్మ, రేణుకసింగ్, పూజవస్త్రకర్, దీపిశర్మ తదితరులు ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధి కారులు స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## గోవిందుని ప్రసాదాల తయారీ దిట్టంపై అపోహలు నమ్మొద్దు :టిటిడి విజ్ఞప్తి



**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్‌తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నివేదించే అన్నప్రసాదాల తయారీలో బియ్యం వాడకం, ప్రసాదాల తయారీలో దిట్టం పెంచినట్లు వస్తున్న పుకార్లను నమ్మొద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. అన్నప్రసాదాల తయారీలో సేంద్రీయ బియ్యం వాడకాన్ని నిలిపివేసి గతంలో వినియోగించే బియ్యాన్ని వాడాలని టిటిడి నిర్ణయించిందని, అన్నప్రసాాల దిట్టం కూడా పెంచాలని టిటిడి నిర్ణయం తీసుకుందని వస్తున్న సోషల్ మీడియా వార్తలను నమ్మవద్దని తెలిపింది. టిటిడి ఇఒ జె.శ్యామలరావు అర్చకులతో, ఆలయ అధికారులతో స్వామివారికి నివేదించే అన్న ప్రసాదాల గురించి, వాటి దిట్టం గురించి సుదీర్ఘంగా చర్చించారని పేర్కొంది. వీటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపింది.

## విఆర్‌ఒల సమస్యలు పరిష్కరించండి

### మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతి



మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

**విజయవాడ, జూలై 3, ప్రభాత'వార్త' :** రోజుకు వంద టార్గెట్ పెట్టి క్యాస్ట్ సర్టిఫికెట్లను జారీ చేయాలని గత ప్రభుత్వం విధించిన నిబంధనలను తొలగించి విఆర్‌ఓలు ఎదుర్కొంటున్న పనివత్తిడి తగ్గించాలని ఐక్యవేదిక చైర్మన్ కెఆర్ సూర్యనారాయణ, రెవెన్యూ సంఘ నేత, తహసీల్దార్ చొప్ప రవీంద్రబాబు, తహసీల్దార్ సుగుణమ్మ, రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణలు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం మంత్రి చాంబర్‌లో వారు కలిసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విఆర్‌వోలు పడుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే విఆర్‌ఓలకు వన్‌టైం సెటిల్‌మెంటు, రేషియో విషయం, గ్రేడ్1, గ్రేడ్2 విఆర్‌వోలకు కామన్ డిడివోగా తహసీల్దార్ వుండే ఫైల్ పరిష్కరించాలని, గ్రేడ్2 నుండి గ్రేడ్1 గా ప్రమోషన్ జిఒ 166 ఇచ్చి సంవత్సరమవుతున్నా అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని, గ్రేడ్2 విఆర్‌ఓలకు ప్రొబేషన్ డిక్లేర్ చేసేలా వెంటనే చర్యలు తీసుకోవాలని, 111 జివో ప్రకారం 417 జివో ప్రకారం కారుణ్య నియామకం ద్వారా నియామకమైన వారికి ప్రొబేషన్ డిక్లేర్ చేయాని కోరారు. తదుపరి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని నకలిసి బిఎల్‌వోలకు ఇవ్వాల్సిన గౌరవవేతనం బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు.

## పిఠాపురం నియోజకవర్గంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించిన డిప్యూటీ సిఎం పవన్

### ప్రజా సమస్యలపై ఆరా - పలు గ్రామాల్లో వినతులు స్వీకరణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 3, ప్రభాతవార్త :** పిఠాపురం నియోజకవర్గంలో నాగులాపల్లి వద్ద సూరప్ప చెరువు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నాబార్డు నిధులతో 22 ఎకరాల్లో నిర్మించిన ఈ ట్యాంకు ద్వారా యు.కొత్తపల్లి మండల పరిధిలోని 54 గ్రామాలకు నీటిని అందిస్తున్నారు. బుధవారం ఉప్పాడ తీర ప్రాంత సందర్శనకు వెళ్తూ మార్గమధ్యలో సూరప్ప చెరువును డిప్యూటీ సీఎం పవన్ పరిశీలించారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు, తాగునీటిని శుభ్రపరిచే విధానం, ల్యాబ్‌లు పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎంపి ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అలాగే ఉప్పాడ తీర ప్రాంతంలో సముద్రపు కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించేందుకు వెళ్తూ గ్రామ గ్రామాన ప్రజలను పవన్ కళ్యాణ్ కలిశారు. వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు. పిఠాపురం, నవకండ్రవాడ, వాకతిప్ప, యు.కొత్తపల్లి తదితర గ్రామాల్లో ప్రజల నుంచి పలు వినతులను స్వీకరించారు. దారి పొడవునా ప్రజలు పవన్ కళ్యాణ్‌కి స్వాగతం పలికారు. అందరిని అభివాదం చేసుకుంటూ పవన్ ముందుకు కదిలారు. ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి వెంట జడ్పి సీఈఓ శ్రీరామచంద్రమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎంవి సత్యనారాయణ, డిపిఓ కె.భారతి సౌజన్య, ఆర్డీఓ ఇట్ల కిషోర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ ను పరిశీలించిన పవన్

# అమరావతి అనుసంధాన రహదారుల అభివృద్ధి

**విజయవాడ,జూలై3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతికి అనుసంధాన రహదారి అభివృద్ధి, కరకట్ట రోడ్డు విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ రోడ్డు ఒక నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది.ఇందుకు అనువుగా నిధులు కేటాయింపు,కొత్తగా టెండర్లు ఆహ్వానం చేయాలనే దిశలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం .2016 నాటికే రాజధాని అభివృద్ధిలో రహదారులు అత్యంత కీలకమని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విశాలమైన సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి రూపకల్పన చేశారు. ఆయన హయాంలో పనులు శరవేగంగా సాగినా, 2019లో వైకాపా అధికారంలోకొచ్చాక ఆగిపోయాయి. ఐదేళ్ల తర్వాత ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడగానే సీఎం చంద్రబాబు రాజధాని పునర్నిర్మాణంపై దృష్టి పెట్టారు. అమరావతిలో సువిశాలమైన రహదారులు నిర్మించి, చెన్నై-కోల్‌కతా హైవేతో అనుసంధానించాలన్న ఆలోచనతో గతంలో సీఎం చంద్రబాబు సీడ్ యాక్సెస్ రోడ్డు (ఈ3) నిర్మాణాన్ని రూ.242.30 కోట్లతో చేపట్టారు. దీని పొడవు 21.37 కొలోమీటర్లు. ఈ ప్రాజెక్టును ఎన్‌సీసీ సంస్థ దక్కించుకుంది. మొదటి దశలో 14.47 కి.మీ. పొడవున నిర్మించాల్సి ఉంది. దొండపాడు నుంచి మంతెన సత్యనారాయణ ఆశ్రమం వరకు పనులు చేశారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చేనాటికి 86శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. మూడు చోట్ల భూమి సేకరించాల్సి ఉంది. రాయపూడి పెట్రోల్ బంకు పక్కన చర్చి అడ్డుగా ఉంది. దొండపాడు ప్రాంతంలో హెచ్‌టీ లైన్లను మార్చాల్సి ఉంది. ఈ రోడ్డు నిర్మాణానికి రైతులు భూమిలివ్వకుండా అప్పటి మంగళగిరి వైకాపా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెర వెనుక మంత్రాంగం నడిపారు. కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారు. అమరావతిపై వైకాపా ప్రభుత్వ అక్కసు కారణంగా భూసేకరణలో అడ్డంకులు తొలగకపోగా, ఏ ఒక్క పనీ అంగుళమైనా ముందుకు కదల్లేదు.భూసేకరణకు సిద్ధం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రాధాన్యక్రమంలో చేపట్టాలని నిర్ణయించింది. ఆశ్రమం నుంచి ఉండవల్లి వరకు 3.80కి.మీ. రోడ్డును ఆరు వరుసలుగా, మధ్యలో ప్రజా రవాణా కోసం బీఆర్టీఎస్ (బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టం) ఉండేలా ప్రణాళిక రూపొందించింది. ఈ రోడ్డు కోసం 36 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. మూడో దశలో ఉండవల్లి నుంచి మణిపాల్ ఆసుపత్రి వరకు 3.10 కి.మీ. పొడవున 6 వరుసల పైవంతెన నిర్మించనున్నారు.

దీని నమూనాలు రూపొందించినా, అంచనాలు సిద్ధం కాలేదు.4 వరుసలుగా కరకట్ట విస్తరణ.కృష్ణానది కుడి కట్ట విస్తరణ పనులకు 2021 జూన్‌లో నాటి ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేశారు. రూ.150 కోట్లతో 15.525 కి.మీ. పొడవున రెండు వరుసలుగా విస్తరించాలన్నది ప్రణాళిక.

ఈ పనులు సాగాలంటే 31 మంది రైతుల నుంచి 1.18 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. అయితే ఆ పనులు సరిగ్గా జరిగిన దాఖలాలు లేవు. ప్రస్తుత ప్రభుత్వం భవిష్యత్ అవసరాల దృష్టా కరకట్ట రోడ్డును 2 వరుసలకు బదులు 4 లేన్లుగా వెడల్పు చేసే యోచనలో ఉంది. దీని వెంబడి వాణిజ్య ప్రాంతం అభివృద్ధి చెందొచ్చని అంచనా వేస్తోంది.

# సకలలోకాలను రక్షించేది జగజ్జనని దుర్గమ్మ

### అవధాన సామ్రాట్ డా మేడసాని మోహన్

**ఇంద్రకీలాద్రి, జూలై 3, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ జగజ్జనని అయి సకల లోకాలను సంరక్షిస్తుందని అవధాన సామ్రాట్ డా మేడసాని మోహన్ ప్రవచించారు. బుధవారం సాయంత్రం దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై ఆయన దుర్గమ్మ వైభవాన్ని ప్రస్తుతిస్తూ ప్రవచనామృతాన్ని భక్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన దుర్గమ్మ లోకరక్షణ ఎలా చేస్తుందో వివరించారు. దేవస్థానం కళావేదికపై ధార్మిక ప్రవచన కార్యక్రమం అనంతరం డా మేడసాని మోహన్‌కు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ జ్ఞాపిక, శ్రీ అమ్మవారి ప్రసాదాలను అందించారు. ముందుగా డా మేడసాని మోహన్ దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందజేసి తదుపరి వేదాశీర్వచనాలందించారు. దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథాకినికి ఇచ్చే విరాళాన్ని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు బుధవారం దాత ఇంటికెళ్ళి స్వీకరించారు. విజయవాడకు చెందిన వృద్ధురాలు వి అనసూయమ్మ తాను చాలా రోజుల నుండి దాచుకున్న రు.1,50,00లను నిత్యాన్నదాన పథకానికి, అలాగే దుర్గమ్మ ఆలయ స్వర్ణతాపడం పనులకు రు.1,50,000లు సమర్పించదలచి తాను స్వయంగా రాలేని పరిస్థితిని ఫోను ద్వారా వివరించగా ఇఓ కెఎస్ రామారావు దాత ఇంటి కెళ్ళి ఆవిరాళాన్ని స్వీకరించి దాతకు దుర్గమ్మ ప్రసాదం, చీర, మెమొంటో అందించారు. దుర్గమ్మ ఆలయానికి జరిగే స్వర్ణతాపడం పనులకు గాను విజయవాడకు చెందిన వై శ్రీనివాసరావు, ఆయన కుటుంబసభ్యులు యంత్రాతి దర్శన్ పేరిట రు.5లక్షలకు విరాళంగా ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. ఈ మొత్తంలో అన్నదానంకు రు.1, 01,116లు, మరియు రోజుకు 500 మందికి అన్నదానం జరపడానికి రు.21, 000, స్వర్ణ తాపడం రు.5లక్షల విరాళాన్ని అందించారు.





డా మేడసాని మోహన్‌కు దుర్గమ్మ జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

వార్త

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.

-దావిన్సి

# ప్రాణాంతక వైఫల్యం!


ఉత్తరప్రదేశ్ హత్రాస్ జిల్లా పుల్‌రయిగ్రామంలో మంగళవారం చోటుచేసుకున్న మహావిషాదం గుండెలను పిండి చేస్తోంది. ఆప్రాంతంలో ప్రసిద్ధుడైన బోలే బాబా ప్రవచనాలు, వినేందుకు వచ్చిన అమాయక భక్తులు ఆయన పాదధూళి కొరకు ఒక్కసారిగా ఎగబడడంతో జరిగిన తొక్కిసలాటలో 120మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో వంద మందికిపైగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలోకొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ దురదృష్టకర సంఘటనపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశాలు ఇచ్చింది. బోలేబాబా కొన్నేళ్లుగా అక్కడ సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సారికూడా అలాంటి కార్యక్రమాలు మొదలుపెట్టి మంగళవారం ముగింపు చేయనుండడంతో ఆయనను దర్శించుకుని పాదాలచెంత ఉన్న మట్టిని తీసుకువెళ్లేందుకుభారీగా భక్తులు తరలివచ్చారు. అప్పటివరకు బోలేబాబా ప్రవచనాలు, భక్తుల కీర్తనలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన ఆ ప్రాంతం కొన్ని నిమిషాల వ్యవధిలో ఈవిషాద సంఘటన చోటు చేసుకున్నది. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు స్థానిక సబ్‌డివిజన్ మేజిస్ట్రేట్ నుంచి అనుమతులు పొందారు. మంగళవారం మధ్యాహ్నం భక్తులకు గంటన్నరకు పైగా ఆధ్యాత్మిక బోధచేశారు. కార్యక్రమాలు జరిగే ప్రాంగణం బయట పోలీసులు భద్రత కల్పించగా లోపల నిర్వాహకులు ఏర్పాట్లు చూసుకున్నారు. కార్యక్రమాలు పూర్తయిన తర్వాత తన వాహనం వద్దకు తిరిగి వెళ్తున్న బాబా ఆశీస్సులు తీసుకునేందుకు ఆయన అడుగులు వేసిన చోట పవిత్రమైన మట్టి ఉంటుందని దాన్ని సేకరించేందుకు భక్తులు ఎగబడడంతో తొక్కిసలాట జరిగిందని అధికారవర్గాలు వివరిస్తున్నాయి. ప్రధానంగా ఆ ప్రాంతమంతా బురద ఉండడంతో తోపులాటలో కాళ్లుజారి కింద పడటంతో జరిగిన తొక్కిసలాటలో ఊపిరాడక కొందరు, బురదలోకూరుకుపోయి ఇంకొందరు మృత్యువాతపడినట్లు చెప్తున్నారు. దీనికితోడు పక్కనేఉన్నా కాలువ ఒడ్డున నిలబడి ఉన్నవారు తోపులాటలో కాలువలో పడి మరణించినట్లు మరికొందరు చెప్తున్నారు. అయితే ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో భక్తులురావడంతో కిక్కిరిసిపోయి ఈ తొక్కులాటకు కారణమైందని కూడా మరొక వాదన వినిపిస్తున్నది. భద్రతా ఏర్పాట్లలో పోలీసు యంత్రాంగం విఫలమైందనే విమర్శలు కూడా వెల్లుబుకుతున్నాయి. ఆ ప్రాంతంలో అనుమతి ఇచ్చినప్పుడు నిర్వాహకులు చేసిన ఏర్పాట్లు ఏమిటి? ఎంతమంది వస్తున్నారు? తదితర వివరాలు పోలీసు అధికారులు ముఖ్యంగా నిఘావిభాగంఅధికారులు అంచనా వేయాల్సి ఉంటుంది. అంతేకాదు వచ్చే జనాన్ని గురించి కూడా వారికిముందే సమాచారం ఉంటుంది. ఆ ప్రాంతానికి ఎన్ని వాహనాలు వస్తున్నాయి? కాలినడకన ఎంతమంది వస్తున్నారు. కార్లు, ఇతర వాహనాల్లో ఎంత మంది చేరుకుంటున్నారు? తదితర అంశాలపై నిఘా విభాగానికి స్పష్టమైన అంచనా ఉంటుంది. అంచనాలకు మించి జనం చేరుకుంటుంటే ఆ ప్రాంతానికి దూరంగానే ఆపివేస్తారు. కానీ ఇక్కడ ఆ చర్యలు తీసుకున్నట్లు కన్పించడం లేదు. ఇలాంటి సంఘటనలు జరగడం దేశంలో ఇది మొదటిదికాదు, చివరిది కూడా కాకపోవచ్చు. దేశంలో ఎందరో అమాయకభక్తులు ఇలాంటి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు. సంఘటన జరిగి అసువులు బాసిన తర్వాత ఎన్నిలక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినా, మరెన్ని ఓదార్పు మాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. ఆప్తులను పోగొట్టుకున్నవారి దుఃఖాన్ని తీర్చలేవు. 1954 ఫిబ్రవరి మూడునఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్‌లో నిర్వహించిన కుంభమేళలో జరిగిన తొక్కిసలాటలో దాదాపు ఎనిమిదివందల మంది మృత్యువాతపడ్డారు. అలాగే 2003లో నాసిక్ దగ్గర గోదావరి తీరంలో జరిగిన తొక్కిసలాటలో నలభైమంది, 2005 జనవరి 25న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో మందారదేవి ఆలయఉత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మూడువందల నలభైమందికిపైగా భక్తులు ప్రాణాలు కోల్పోయారు. అలాగే2008 సెప్టెంబరు 30న రాజస్థాన్ జోత్‌పూర్‌నగరంలో చాముండేశ్వరిదేవి ఆలయంలోజరిగిన తొక్కిసలాటలో250మందికిపైగా అసువులు బాసారు. అదే సంవత్సరం ఆగస్టు మూడున హిమాచల్‌ప్రదేశ్‌లో బిలాస్‌పూర్ జిల్లాలో మైనాదేవి ఆలయంలోజరిగిన తొక్కిసలాటలో 162 మంది ప్రాణాలు పోయాయి. 2013 అక్టోబరు 13న మధ్యప్రదేశ్‌లో రతన్ గడ్ ఆలయంలో నవరాత్రి వేడుకల సందర్భంగా జరిగిన తొక్కులాటలో 115మంది మృతిచెందారు. ఆంధ్రప్రదేశ్‌లో 2015లో జరిగిన గోదావరి పుష్కరాల్లో రాజమండ్రిఘాట్ వద్ద స్నానం ఆచరించి పునీతులు కావాలని గంపెడు ఆశతో వచ్చిన భక్తుల్లో ముప్పై మందికిపైగా కోరిక తీరకుండానే తొక్కిసలాటలో మృత్యు వాతపడ్డారు. దేశంలో తరుచుగా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. పాలకపెద్దలు విచారణకు ఆదేశించడం, ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, ఓదార్పు మాటలతో చేతులు దులుపుకుంటున్నారు. భక్తులు ఎవరూ ఒక్కసారిగా ఆకాశం నుంచి ఊడిపడరు. బోలేబాబాకు ఉత్తరప్రదేశ్‌లోనేకాక పరిసర రాష్ట్రాల్లో కూడా లక్షల సంఖ్యలో భక్తులున్న విషయం తెలియందికాదు. ఏయే ప్రాంతాల నుండి, జిల్లాల నుండి, ఎన్నెన్ని వాహనాల్లో, రైళ్లల్లో, బస్సుల్లో వస్తున్నారని తెలుసుకోవడం పోలీసుల విధుల్లో ఒకభాగం. కెపాసిటీకి మించి జనం వస్తున్న ప్పుడు ఎక్కడికక్కడ నిలిపివేసి క్రమబద్ధీకరణ చేయకపో వడం లాంటి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇకనైనా భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ప్రణాళికబద్ధమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.

యేదాదికి ఓ చెడు అలవాటు మానితే, కొంతకాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు.



ఫ్రాంక్లిన్

క్రమ శిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరుకురళ్

## ప్రజావాక్కు



### సైకిళ్లను పంపిణీ చేయాలి

విద్యాహక్కు చట్టం ప్రకారం పక్క గ్రామాల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం రవాణాసదుపాయం కల్పించాలి. లేదంటే రవాణా రుసుము చెల్లించాలి. కానీ ఈ నిబంధన పెద్దగా ఎక్కడాఅమలు అయినట్లు దాఖలాలులేవు. ఇందుకు ప్రత్యామ్నాయంగా 2017-2018 మధ్య ప్రాంతంలో అప్పటి ప్రభుత్వం బడికొస్తా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసింది. ఫలితంగా అమ్మాయిలు బడికి సక్రమంగా వెళ్లారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో తిరిగి సైకిళ్లనీ వీలైనంత త్వరగా పునఃపంపిణీ చేయాలి. మారుమూల గ్రామాల్లో రవాణా సదుపాయాలు లేవు. ఆటోల్లో ప్రయాణించే ఆర్థిక స్తోమత విద్యార్థులకు లేదు. ఇందువల్ల అమ్మాయిలు మధ్యలోనే బడి మానేసే అవకాశంఎక్కువగా ఉంటుంది. సైకిళ్లను పంపిణీచేస్తే, పిల్లల సంఖ్య పెరిగి ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంటుంది.

-యం.రాం ప్రదీప్, తిరువూరు

### ఫీజుల మోతను నియంత్రించాలి

రాష్ట్రంలోని పలు ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యాలు విద్యను వ్యాపారం చేస్తూ, విద్యార్థులను వారి తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నాయి. విద్యనభ్యసించే విద్యార్థులకు, తల్లిదండ్రులకు అధిక ఫీజుల మోతతో పాటు అదే పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులు, టై, బెల్ట్‌లను అధిక ధరలకు విక్రయిస్తూ, పేరుకే పాఠశాలలుగా దుకాణాల వలెదర్శనమిస్తూ, తమ పాఠశాలల్లోనే అన్ని వస్తువులను నిర్ణయించిన ధరలకే విక్రయించాలనే నిబంధనతో తల్లిదండ్రులకు అధిక భారం తలెత్తుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్

### ఆ వృద్ధుల మరణాలకు బాధ్యులెవరు?

ఎన్నికల కోడ్ అమలులోఉండగా, వృద్ధులకుపింఛన్ ప్రభుత్వ సిబ్బందే చెల్లించాలని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి వృద్ధులకు ఇళ్లవద్ద ఇవ్వడం సాధ్యపడదని ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. వైకాపా నేతలయితే 31 మంది వృద్ధులు ప్రాణాలు కోల్పోయారని, అందుకు చంద్రబాబే బాధ్యులని తప్పుడు ప్రచారం చేశారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కొత్త చట్టాలు న్యాయం చేయాలి

నిన్నటి నుండి దేశంలో మూడు నూతన న్యాయ చట్టాల స్మృతిఅమల్లోకివచ్చింది. బ్రిటిష్‌కాలం నుండివస్తున్న ఇండియన్ పీనల్ కోడ్, ఎవిడెన్స్ చట్టం, నేర విచారణా ప్రక్రియల స్థానంలో తీసుకువచ్చిన భారతీయ చట్టాలు ఇక ముందు సమాజాన్ని నడిపిస్తాయి. నేరానికి శిక్ష అన్న దృష్టి పాత చట్టాలదైతే, ఈ భారతీయ చట్టాలునేరమూ, న్యాయమూ కేంద్రకంగా ఉంటాయని ప్రభుత్వం చెప్తోంది. అంటే బాధితుడికి న్యాయం అందించడమే ప్రధాన భావనగా ఉంటుందని, కొన్ని చిన్నచిన్న నేరాలకు సామాజిక సేవని శిక్షగా నిర్ణయించడం కొత్త ఆలోచనా ధోరణికి సంకేతం. అయితే ఈ చట్టాలపై సమాజంలో అవగాహన బాగా పెరగాలి. చట్టాలు రూపొందించే ముందు ఎన్నిచర్చలు జరిగినా అవి ప్రజా బాహుళ్యంలోకి పోలేదు. పార్లమెంటులో తగినంత సమయం దొరకలేదు. కాబట్టి వీటిపై చైతన్యం కలిగించాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### కేంద్రం జోక్యం తప్పనిసరి

పాక్ జలసంధి, తమిళనాడు సముద్ర తీరాల్లో చేపల వేట సాగిస్తున్న మత్స్యకారులను గత కొద్దిరోజులుగా శ్రీలంక నేవీ అధికారులు అరెస్టు చేయడం రాజకీయ వేడి పుట్టిస్తోంది. ఇప్పటికీ భారత్, శ్రీలంక,మధ్య సముద్ర జలాల్లో వేటవిషయమైన ఏకాభిప్రాయం లేదు. గతంలో రెండు దేశాల విదేశీ వ్యవహారాల మంత్రులుఒప్పందంకుదుర్చుకున్నా ఉల్లంఘనలుఆగడం లేదు. తాజాగా శ్రీలంక నేవీ నాయకుడు మరణానికి, నేవీ ఆస్తుల విధ్వంసానికి భారతీయ మత్స్యకారులే కారణమనిశ్రీలంక ప్రభుత్వం భారత ప్రభుత్వానికి లేఖ పంపింది. గత ఆరు నెలల్లో 190 మంది మత్స్యకారులను అరెస్టు చేసి, వారి పడవలను శ్రీలంక నావికాదళం స్వాధీనం చేసుకోవడంతో సముద్రంలో వేటకు వెళ్లాలంటేనే మత్స్యకారులు భయపడుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

ఖరీఫ్‌సీజన్ ప్రారంభం కానున్న సందర్భంలో రైతులకు విత్తనాలు ఎరువులు ప్రతి రైతుకు అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ రైతులు బయట వ్యాపారుల దగ్గర అధిక ధరలు కొనుగోలు చేస్తున్నారు. పైగా వారు కల్తీవిత్తనాలు ఎరువులు అమ్ముతున్నారు. రైతులు ఫర్టిలైజర్‌లతో మోసపోకుండా ప్రభుత్వమే రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పేదరికంపై చట్టసభల్లో చర్చలేవి?

**వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వాలు ఇచ్చే నగదు వలన పేద ప్రజలకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే లభిస్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. పేదలకు పాలకులు చిత్తశుద్ధితో శాశ్వత ప్రయోజనాలు కల్పించినప్పుడు మాత్రమే వారి జీవన ప్రమాణాలు పెరిగి దేశంలో ఉన్న పేదరికం క్షేత్రస్థాయిలో వాస్తవికంగా తగ్గుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది జరగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద పేదరిక నిర్మూలనకు అవసర మైన నిర్దిష్ట ప్రణాళికలు ఉండాలి. దీనికి ఉభయ పార్లమెంటు సభల్లో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలోని శాసనసభల్లో విస్తృతంగా చర్చ జరగాలి. అది జరిగినప్పుడే దేశవ్యాప్తంగా రాష్ట్రాల వారీగా నిజంగా పేదరికం ఎంతఉందో బయటపడుతుంది. అదే విధంగా ఏమి చేస్తే దేశంలో ఉన్న నిజమైన పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చో పాలకులకు స్పష్టంగా అర్థమవుతుంది.**

కైలాసాని శివప్రసాద్

భారతదేశానికి నాలుగు పర్యాయాలు సుదీర్ఘకాలం ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన ఇందిరా గాంధీని 1971 సాధారణ ఎన్నికల్లో ఓడించేందుకు ఆమె ప్రత్యర్థులందరూ ఒక్కటై సర్వశక్తులూ ఒడ్డారు. అనూహ్యంగా ఆ ఎన్నికల్లో ఇందిరాగాంధీ గరీబీ హటావో నినాదం ఎత్తుకోవడంతో ఆమె ప్రత్యర్థుల ఆశలు అడియాశలు అయ్యాయి. పేదరికం నిర్మూలించాలి, దేశాన్ని రక్షించాలి అనే నినాదాన్ని 1917 ఎన్నికల్లో ఇందిరాగాంధీ స్వయంగా దేశమంతా ప్రచారం చేసి తిరిగి ఆ ఎన్నికల్లో విజయం సాధించి అధికారాన్ని చేపట్టారు. అందుకు అనుగుణంగానే ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలనకు అయిదవ పంచవర్ష ప్రణాళికలో పెద్ద పీట వేశారు. 1978లో మురార్జీ దేశాయ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అప్పటి వరకు పేదరిక నిర్మూలన కొరకు ఇందిరాగాంధీ అమలు చేసిన ప్రణాళికలన్నీ రద్దు చేశారు. అప్పటి నుంచి దేశంలో పేదరిక నిర్మూలన అనే పదం చాలా అరుదుగా వినిపించేది. అదీ ఎన్నికల సమయంలో మాత్రమే. 2014లో నరేంద్రమోడీ ప్రధాని పగ్గాలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా పేదరిక నిర్మూలన అనే పదం ప్రతి నిత్యం వినిపిస్తూ ఉంది. భారతదేశంలో 2014 నుంచి నీతి ఆయోగ్ అధికారిక గణాంకాల ప్రకారం పేపర్లలో పేదరికం గణనీయంగా తగ్గడం గమనార్హం. ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలో పేదరికం కేవలం అయిదు శాతంలోపు ఉన్నట్లు నీతి ఆయోగ్ అధికారిక గణాంకాలు తెలియచేస్తున్నాయి. అదే సమయంలో భారతదేశంలోని 67శాతం మంది ప్రభుత్వాలు ఇచ్చే రేషన్ బియ్యం, ఇతర ఆహార ధాన్యాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖా మంత్రి 2023 సంవత్సరం జులై 25వ తేదీ దేశ అత్యున్నత చట్ట సభ అయిన పార్లమెంటుకు తెలియచేశారు. దేశంలో ప్రభుత్వ రేషన్ ద్వారా ఆహార ధాన్యాలు ఇచ్చేది పేద ప్రజలకే. కనుక కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖామంత్రి ప్రకటన ప్రకారం 67 శాతం ప్రజలకు ప్రభుత్వం రేషన్ బియ్యం, ఇతర ఆహార ధాన్యాలు ఇస్తున్నారంటే దేశంలో 67శాతం పేదలున్నట్లే కదా! దీని ప్రకారం దేశంలో పేదరికం సింగిల్ డిజిట్‌కే పరిమితమైందని నీతి ఆయోగ్ ఛైర్మన్ చేసిన ప్రకటనను ఎలా చూడాలి? ఒకే సమయంలో ఒకే ప్రభుత్వానికి చెందిన ఇద్దరు బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు దేశంలో పేదరిక కొలమానానికి సంబంధించిన విషయంపై చేసిన భిన్నమైన ప్రకటనలపై అప్పట్లో పార్లమెంటులో చర్చ జరిగి ఉండాలి. కానీ జరగలేదు. పేద ప్రజలకు సంబంధించిన పేదరికం అనే ఈ విషయందేశాన్ని పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్యగా గౌరవ పార్లమెంటు సభ్యులకు కనిపించకపోవడం బాధాకరం. గత పది సంవత్సరాల్లో 25 కోట్లమంది దేశంలో పేదరికం నుంచి బయట పడినట్లు స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ పార్లమెంటులో



వెల్లడించారు. అదేవిధంగా కేవలం నలభై రోజుల వ్యవధిలో సుమారు 28కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందినట్లు కొద్ది రోజుల క్రితం నీతి ఆయోగ్ తెలియచేసింది. ప్రభుత్వ పెద్దలు చేస్తున్న విభిన్న ప్రకటనలను క్షుణ్ణంగా పరిశీలిస్తే పేదరికంపై వెలువడుతున్న అధికారిక గణాంకాలన్నీ తప్పులతడకగా తేటతెల్లం అవుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కొరకు ప్రత్యేకంగా ఏమి చేశాయని పేదరికం తగ్గుతుంది? దశాబ్దాకాలం క్రితంతో పోలిస్తే ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలు రెట్టింపు అయ్యాయి. ఫలితంగా రవాణా సౌకర్యాల ఛార్జీలు అమాంతం పెరిగాయి. గ్యాస్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు మూడింతలు పెరగడం గమనార్హం. పేద ప్రజలకు అత్యంత అవశ్యకాలైన ప్రభుత్వ విద్య, వైద్యవ్యవస్థలు రెండూ కార్పొరేట్ శక్తుల కబంధహస్తాలలో చిక్కుకొని పేదలకు అందని ద్రాక్షపండుగా మారాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత దిగజారాయి. దీంతో నిరుద్యోగ సమస్య రూపుమాపలేని స్థాయికి పెరిగిపోయింది. ఈ విధమైన అనేక కారణాల దృష్ట్యా పేదప్రజల జీవన ప్రమాణాలు దేశవ్యాప్తంగా మరింత దిగజారాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటువంటి పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే దేశంలో పేదరికం సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యిందని చెపుతున్న ప్రభుత్వ పెద్దల మాటలలో ఎంతవరకు విశ్వసనీయత ఉందో సులభంగా అర్థం చేసుకోవచ్చు. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 77వసంతాలు పూర్తికావస్తున్నా ఇంకా దేశంలో పేదరిక నిర్మూలన గురించి చర్చ జరుగుతూ ఉండడం పాలకులు తలదించుకోవాల్సిన అంశం. దీనిని విస్మరించి ప్రస్తుత పాలకులు పేదరికం గురించి అవాస్తవ గణాంకాలు తెలియచేస్తూ ఉండడం శోచనీయం. దేశవ్యాప్తంగా పేదరిక నిర్మూలన గణనీయంగా తగ్గిందని గొప్పగా చెప్పుకుంటున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనుసరిస్తున్న వ్యూహం ఏమిటి? ప్రభుత్వాల వద్ద ఉన్న ప్రణాళిక ఏమిటి? అనేది ఎవరికీ తెలియదు. కేవలం వివిధ రకాల సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు నగదు ఇచ్చినంత మాత్రాన పేదల జీవితాలలో ఎటువంటి మార్పు రాదు. అదే విధంగా పేదల జీవన ప్రమాణాలు పెరిగే అవకాశం ఏమాత్రం ఉండదు. వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వాలు ఇచ్చే నగదు వలన పేద ప్రజలకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే లభిస్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. పేదలకు పాలకులు చిత్తశుద్ధితో శాశ్వత ప్రయోజనాలు కల్పించినప్పుడు మాత్రమే వారి జీవన ప్రమాణాలు పెరిగి దేశంలో ఉన్న పేదరికం క్షేత్రస్థాయిలో వాస్తవికంగా తగ్గుతుందనడంలో ఎటువంటి సందేహంలేదు. ఇది జరగాలంటే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వద్ద పేదరిక నిర్మూలనకు అవసరమైన నిర్దిష్ట ప్రణాళికలు ఉండాలి. దీనికి ఉభయ పార్లమెంటు సభల్లో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలోని శాసనసభల్లో విస్తృతంగా చర్చ జరగాలి. అది జరిగినప్పుడే దేశవ్యాప్తంగా రాష్ట్రాల వారీగా నిజంగా పేదరికం ఎంత ఉందో బయటపడుతుంది. అదే విధంగా ఏమి చేస్తే దేశంలో ఉన్న నిజమైన పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చో పాలకులకు స్పష్టంగా అర్థమవుతుంది. దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకునే అవకాశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పాలకులకు ఏర్పడుతుంది.

# గణతంత్ర రాజ్యంలో కులగణనకు ఇంకెన్నాళ్లు!



సాదం వెంకట్
సీనియర్ జర్నలిస్టు

రెండురెళ్ల నాలుగు అనేదిఎంత నిజమో ఈ దేశంలో బిసిలు 60 శాతం దాకా ఉన్నారనేది అంతే నిజం. నోరులేని మూగజీవులు బిసిలు. సకల రంగాలలో వారికి జరుగుతున్న అన్యాయం ఏమిటో సరిగా చెప్పుకోలేని సాంఘిక వెనుకబాటుతనంలో ఉన్న రాజకీయ అనాధలు బిసిలు. వారి సామాజిక, ఆర్థిక వెనుకబాటు తనాన్ని ఆసరాగా చేసుకొని ఏడున్నర దశాబ్దాలుగా వంచనకు సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురిచేస్తున్నారు. ఈ అవమానాలకు అసమానతలకు గురవుతున్న బిసిలు ఎందుకు ఐక్యం కాలేపోతున్నారు. సంఖ్య ఎక్కువగా ఉండి సంపద తక్కువగా ఉండడం ప్రధాన కారణం. పాలక కులాల సంఖ్య అతి తక్కువగా ఉండి, సంపద ఎక్కువ కలిగి ఐక్యంగా ఉండటం. పాలక కులాలకు సంపద ఎక్కడినుంచి వచ్చింది అంటే? నిజాం నవాబు వంటి అతి సంపన్నులుగా ఉన్న వారిదగ్గర, తాపెదార్లుగా, జాగీర్దారులుగా, పెత్తందార్లుగా ఉన్నారు. నిజాం నవాబు లాంటి రాజుల శకం అంతం కావడంతో భూమి అస్సలుదారుల కాలంలో జాగీర్దారులు జమిందారులు తమ పేర్లు రాసుకుని కోట్లకు అధిపతులయ్యారు. అప్పటికే స్వాతంత్ర్యం వచ్చింది. రూమి టోపీ తీసి ఖద్దరు ధరించి కాంగ్రెస్‌లో చేరి గెలుపు గుర్రాలుగా మారి దశాబ్దాలుగా రాజకీయంగా శాసిస్తున్నారు. పాలక కులాలకు, బిసిలకు రాజకీయపోటీ వికలాంగులకు సకలాంగులకు పోటీగా మారింది. వీటికి అతీతంగా మార్పు రావాలంటే కుల ఆధారిత లెక్కపత్రం తేల్చాల్సిందే. ఎన్నికల్లో వందలాది కోట్లు పాలకకులాలు విచ్చలవిడిగా ఖర్చుపెట్టడం, బిసిలలో ఉన్నసామాజిక, రాజకీయ వెనుకబాటుతనం, నీటి మీద రాత లాంటి బిసిఉద్యమాలు, చిత్తశుద్ధిలేని పాలకులు కూడా కారణాలు. ఇటీవల కాలంలో చదువుకోవటం వల్ల గుణాత్మక మార్పు, కాలానుగుణంగా పరిణాత్మక మార్పులు వస్తున్నాయి. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో బిసి జనాభా లెక్కలు చేయమన్న బిజెపికి బిసిలు చుక్కలు చూపించారు. అందుకని ఈ పరిణాత్మక గుణాత్మక మార్పులు గుర్తించి తెలంగాణ, ఎపి, సహా భారతదేశవ్యాప్తంగా పక్కగా కుల ఆధారిత లెక్కలు తీయాలి. సమాజంలో సగానికిపైగా ఉండి అవమానాల్లో అవకాశాలో మగ్గిపోతున్న బిసిలకు లెక్కలు కావాలి. సకల రంగాలలో అసమాన పంపిణీని సమానం చేసేందుకు బిసిలు ముక్తకంఠంతో లెక్కలు అడుగుతున్నారు. ఈదేశంలో చెట్లకు పుట్టలకు లెక్కలున్నాయి. సమాజంలో ప్రాణం ఉన్న మనుషులకు ఎందుకు లెక్కలు తీయరు. ఆకాశం నివాసయోగ్యంగా మారుతున్న నేడుభూమి మీద మనుషుల లెక్కల కోసం మల్లగుల్లాలెందుకు? ఈ లెక్కలతోనే అభివృద్ధిని, శాస్త్రీయంగా సామాజిక గ్రూప్స్‌వారీగా పాలకులు బడ్జెట్ కేటాయింపులకు వీలుంటుంది. తద్వారా దేశప్రజలు అభివృద్ధి చెందుతారు. గత ప్రభుత్వం రకరకాల కారణాలతో కేవలం పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 17-18 శాతానికే పరిమితం చేసిబిసిలకు అన్యాయం చేసింది. రాహుల్ గాంధీ కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో బిసిలకు 42శాతం రిజర్వేషన్స్ ఇస్తామని ప్రకటించడంతో దేశవ్యాప్తంగా చర్చ అయింది. ఇండియా కూటమిలో కూడా ఎలక్షన్ ఎజెండగా మారింది. రేవంత్‌రెడ్డి కూడా జనగణ చేస్తామని హామీఇచ్చి సందిగ్ధంలో ఉన్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గమనించాల్సింది ఏమిటంటే సోషల్ మీడియా తదితర సాంకేతిక మార్పులతో కాలనుగుణంగా బిసిలు ఇటీవల చైతన్యమయ్యారు. చదువుతో గుణాత్మక మార్పులువచ్చాయి. ఈ రెండు రకాల చైతన్యంతో బిసిలున్నారు. దీన్ని గమనించి అయినా ముఖ్యమంత్రి బిసి లెక్కలకు శ్రీకారంచుట్టి ఈ మార్పులకు అనుగుణంగానైనా పాలించాల్సిన అవసరం ఉంది. బిసి కమిషన్ మధ్యంతర ఉత్తర్వులతో మమ అనిపించొద్దు. ఇంటింటి సర్వేతో అన్నికులాల లెక్కలు తీయాలి. కులసంఘాలన్నీ బిసి కుల మేధావులతో సమగ్రంగా చర్చించాలి. కొన్నిరకాల మీటింగులకు విద్యార్థులను వాడుతున్నారు. వారిని అలా కాకుండా కులగణనకు ఉపయోగించుకోవచ్చు. టిక్‌లు కొట్టే కాలమ్స్‌ఉంటాయి తేలికగా చేయవచ్చు. అన్నిరకాల ఉద్యోగులతో తప్పులకు తావులేకుండా కుల ఆధారిత లెక్కలు తీయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బిసి లెక్కలను ఎన్నికలు సమిపించగానే తప్పుల తడక అని ప్రచారం చేసి కేంద్రం తప్పించుకుంది. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం చేయాలనుకుంటున్నా విమర్శలకు, తప్పులకు తావులేకుండాచేయాలి.

# ఎమర్జెన్సీ లాంటిదే మావోల నియంతృత్వం!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి యాభై యేళ్లయింది. ప్రజాస్వామ్యాన్ని కాలరాసి అత్యయిక పరిస్థితిని విధించడంతో అదొక చీకటి అధ్యాయంగా భారత చరిత్రలో నిలిచిపోయింది. పౌరుల ప్రాథమిక హక్కులు కాలరాయడంతో నాటి ప్రధాని ఇందిరాగాంధీని ఓ నియంతగా అభివర్ణించారు. దాదాపు 21 నెలలపాటు (25 జూన్, 1975 నుంచి 21 మార్చి 1977) వరకు కొనసాగిన ఈ చీకటి అధ్యాయం అనేకానేక కొత్త రాజకీయ దుష్టశక్తులు పోరాడేందుకు ఇంధనమయింది. అత్యవసర పరిస్థితి ప్రభావాన్ని తులనాత్మకంగా పరిశీలిస్తే దక్షిణాదికన్నా ఉత్తరాదిలో ఎక్కువ కనిపించింది. దానికి కారణం లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆరోజుల్లో ప్రారంభించిన సంపూర్ణ విప్లవం (టోటల్ రెవల్యూషన్) నిజంగా దేశాన్ని కుదిపేసింది. గుజరాత్ విద్యార్థులు, బీహార్ యువకులు అగ్నికణికల్లా మండుతూ సరికొత్త దిశగా దేశాన్ని తీసుకెళ్లేందుకు చేసిన ప్రయత్నాన్ని అధికారంలో ఉన్న ఇందిరాగాంధీ ఉక్కుపాదంతో అణచివేసేందుకు నిశ్చయించి ఎమర్జెన్సీని ప్రకటించడంతో అరెస్టులు, వేధింపులు, కర్కశత్వం, జైళ్ల పెద్దఎత్తున నోళ్లు తెరుచుకోవడం, పోలీసుల దాష్టీకం కనివినీ ఎరుగని రీతిలోకొనసాగింది. దేశ రాజధాని ఢిల్లీలో ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీ అరాచకత్వం, నియంతృత్వ వైఖరి శృతిమించింది. హేమాహేమీలైన ప్రతిపక్ష నాయకులు జయప్రకాశ్ నారాయణ్, జార్జి ఫెర్నాండెజ్, మురార్జీ దేశాయ్, వాజ్‌పేయి, చరణ్‌సింగ్, రాజ్‌నారాయణ్ లాంటి ఎందరో నిర్బంధానికి గురయ్యారు. ప్రధాన రాజకీయ స్రవంతిలోని పార్టీలన్నింటిపై ఎమర్జెన్సీ ప్రభావం తీవ్రంగా పడింది. ఢిల్లీ కేంద్రంగా అణచివేత కొనసాగడంతో ఉత్తరాదిలోనే దాని దుష్ప్రభావాలు ఎక్కువగా కనిపించాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి దుష్ప్రభావాలు చాలా తక్కువనే చెప్పాలి. కానీ కాంగ్రెస్ వ్యతిరేక శక్తులు ముఖ్యంగా వామపక్ష తీవ్రవాద భావాలు గల సంఘాలు, పార్టీలు బాహాటంగా నిరసనలు, ప్రదర్శనలు, ధర్నాలు, సభలు, సమావేశాలు నిర్వహించి ఖండించేందుకు, తూర్పారపట్టేందుకు అవకాశం లేదు. గనుక అజ్ఞాతంగా ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పనిచేశాయి. అందులో భాగంగా తమ ఉనికిని స్థిరపరచుకోవడానికి ప్రణాళికలు రచించాయి. అప్పటికీ దేశవ్యాప్తంగా సంపూర్ణ విప్లవ ఉద్యమ ప్రభావం బలంగా ఉండటం, విద్యార్థులు, యువత, మేధావులు తెలుగునేలపై కెరటంలా లేచిన సందర్భం ఉండటంతోపాటు దశాబ్దాలుగా వారు పక్షభావజాల వ్యాప్తి కూడా సజీవంగా ఉండటంతో కొత్తతరం పిడికిలి బిగించి గళం విప్పి తిరుగుబాటు తత్వానికి జై కొట్టడానికి సంసిద్ధంగా ఉంది. దీన్ని నక్సల్స్ గ్రూపులు పసిగట్టి అలాంటి శక్తులను ఆర్గనైజ్ చేయడానికి సర్వశక్తులను కేంద్రీకరించాయి. అప్పటికి నక్సల్ బరిలో సాయుధ తిరుగుబాటు అణచివేతకు గురైంది. ఆ వెనువెంటనే శ్రీకాకుళంలో బయల్దేరిన గిరిజన తిరుగుబాటును కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదంతో తొక్కివేసింది. ఆ రెండు చోట్ల పోరాటం ఉద్యమం పూర్తిగా మసకబారడంతో కొత్త ప్రాంతాలకు ఆ దివిటీని తీసుకెళ్లాలన్న ఆలోచనతో, లక్ష్యంతో ఉన్న వామ



పక్ష తీవ్రవాద భావాలు గల గ్రూపులు ఎమర్జెన్సీ సమయంలో అజ్ఞాతంగా ఉంటూ విశేషంగా కృషి చేశాయి. ముఖ్యంగా మార్క్సిస్టు పార్టీ నుంచి వెలుపలికొచ్చిన తరిమెల నాగిరెడ్డిగ్రూపు, నక్సల్‌బరి ఉద్యమానికి నాయకత్వం వహించిన చారు మజుందార్ మార్గాన్ని విశ్వసించిన మరికొంత మంది, అలాగే శ్రీకాకుళం ఉద్యమ వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకుని కొత్త పద్ధతిలో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని భావించిన వారిలో చంద్రపుల్లారెడ్డి, కొండపల్లి సీతారామయ్య గ్రూపులు ముఖ్యమైనవి. అలా నాగిరెడ్డి, పుల్లారెడ్డి, కెఎస్ గ్రూపులు క్రియాశీలకంగా విద్యార్థి, యువజన, కార్మిక మేధావి వర్గాల్లో చైతన్యాన్ని రాజేశాయి. అప్పటికే విశాఖలో విరసం ఏర్పడింది. అనంతరం హైదరాబాద్‌లో జననాట్య మండలి సాంస్కృతిక సంస్థ ఆవిర్భవించింది. ఈ రెండింటితోపాటు పౌరహక్కుల సంఘం అత్యంత క్రియాశీలక పాత్రను పోషించింది. పౌరహక్కులను కాపాడేందుకుగాను న్యాయవాదులు ముందుకొచ్చారు. వారికి నైతిక మద్దతుగా కొందరు జర్నలిస్టులు, ప్రొఫెసర్లు, సామాజిక న్యాయం జరగాలని అభిలషించే మేధావులు నిలిచారు. వివిధ విశ్వవిద్యాలయాల్లోని అధ్యాపకులు, విద్యార్థులు చాలా మంది పై సంస్థల్లో ఏదో ఒక దానితో మమేకం కావడం వల్ల ఆయా గ్రూపు విప్లవ భావజాలం క్రమంగా విస్తృతమవసాగింది. అయితే కాలక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా చైనాలో మావోమరణం పలచబడింది. తరువాత కమ్యూనిజం కాన్సెప్ట్ మారింది. 1980లో అప్పటి చైనా నాయకుడు డెంగ్ జియావోపింగ్ ప్రవేశపెట్టిన సంస్కరణలను, ఆర్థిక ఎదుగుదలకు ఇచ్చిన ప్రాధాన్యతను ఉమ్మడి ఎపిలోని విప్లవ గ్రూపులు పసిగట్టలేకపోయాయి. మావోబోధనలు ఇంకా ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయన్న భ్రమలో ఉండటం వల్ల వాస్తవ స్థితిని, ప్రపంచగతిని పసిగట్టడంలో విఫలమయ్యాయి. వాస్తవానికి అత్యయిక పరిస్థితిలోని నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా గళమెత్తి, పిడికిలి బిగించినవారు చివరకు కమ్యూనిస్టు నియంతృత్వానికి జై కొట్టడం, అది మినహా మానవాళికి సంక్షేమం లేదు. సమసమాజం కేవలం కమ్యూనిజం నియంతృత్వ మూల సూత్రాల ద్వారానే సాధ్యమని దండకారణ్యంలోకి మకాం మార్చి తరువాత మావోయిస్టులుగా మారి దశాబ్దాలుగా నియంతృత్వ విధానాల అమలుకై అమాయకులను బలితీసుకుంటున్న వైనం నిత్యం కనిపిస్తోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్ టేకల్ గూడెం సమీప అడవుల్లో సిఆర్‌పిఎఫ్ క్యాంప్ సమీపాన ఆధునిక మందుపాతర పేల్చి ఇద్దరు కోబ్రాజవాన్లను పొట్టనపెట్టుకున్నారు. ఈ క్రమంలో ఎందరో ఆదివాసీలను ఇన్‌ఫార్మర్లపేర హతమార్చారు. ఒకదశలో ఆదివాసీ గూడాలలోని పాఠశాల భవనాలను, వంతెనలను పేల్చేశారు. దండకారణ్యంలో తమ జనతన సర్కారే కొనసాగుతోందంటూ భద్రతా బలగాలను రానీయకుండా మెరుపుదాడులు చేసి, మందుపాతరలు పేల్చి పెద్ద సంఖ్యలో భద్రతా బలగాలను హతమార్చిన సంగతి విదితమే. భూస్వామ్య, సామ్రాజ్యవాద నియంతృత్వాన్ని తుదముట్టించాలని బయల్దేరిన నక్సల్స్ ఎమర్జెన్సీని తూర్పారపట్టి, అందుకు వ్యతిరేకంగా అజ్ఞాతంగానైనా ఉద్యమించి చివరకు కమ్యూనిస్టు నియంతృత్వం నెలకొల్పుతామని, అందుకు ఎత్తిన తుపాకి దించబోమని, తుపాకి బరువైతే భుజం మార్చుకుంటాం తప్ప కిందపెట్టమని ప్రతిజ్ఞ చేస్తే ప్రజాస్వామ్య యుగంలో అదెంత అప్రాసంగికమో, తెలియకపోతే ఎలా మిత్రమా? ఇటీవల దొంగనోట్ల ముద్రణ, చలామణిలో మావోయిస్టులు ఆరితేరారని వార్తలు వెలువడిన నేపథ్యంలో మావోయిస్టుల నియంతృత్వపోకడలు ఎంత దిగజారుడు తనానికి నిదర్శనమో తేటతెల్లమవుతోంది. వారిదెంత డొల్లవాదనో బట్టబయలయింది. ఎమర్జెన్సీని వ్యతిరేకించినట్టుగానే మావోల నియంతృత్వాన్ని అందరూ ఎండగట్టాల్సిన సమయమిది.

# రాజ్యాంగంపై ఇదేనా మీ గౌరవం?





## విపక్షాలు తమ ప్రవర్తనతో రాజ్యసభను అవమానపరిచాయి: ప్రధాని మోడీ

### రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని అడ్డుకున్న విపక్షాలు, వాకౌట్

**న్యూఢిల్లీ, జులై 3:** రాజ్యసభలో మోడీ ప్రసంగిస్తుండగా ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. దీంతో ఛైర్మన్ ధన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు తమ ప్రవర్తనతో రాజ్యసభను అవమానపర్చాయని ప్రధాని మోడీ దుయ్యబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోడీ నేడు రాజ్యసభలో సమాధానమిచ్చారు. అయితే, ఆయన మాట్లాడుతుండగా.. విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశాయి. దీనిపై ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారు రాజ్యాంగస్ఫూర్తిని కాలరాస్తున్నారంటూ ఛైర్మన్ దుయ్యబట్టారు. ప్రధాని మోడీ ప్రసంగంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విపక్ష ఎంపీలు గట్టిగట్టిగా నినాదాలు చేశారు. వారి ఆందోళన నడుమే మోడీ ప్రసంగం కొనసాగించగా.. ప్రతిపక్ష ఎంపీలు సభ నుంచి వెళ్లిపోయారు. దీంతో మోడీ ప్రసంగాన్ని నిలిపివేశారు. ఈ పరిణామలపై రాజ్యసభ ఛైర్మన్ మాట్లాడుతూ.. 'విపక్ష నేతలు సభను కాదు. మర్యాదను విడిచివెళ్లారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించారు. సభలో ప్రతి సభ్యుడికి అకాశం ఇస్తున్నాం. కానీ, వారు రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్నారు. రాజ్యాంగంపై హేళనగా ప్రవర్తించడం సమంజసం కాదు. రాజ్యాంగం అనేది చేతిలో పుస్తకం కాదు. జీవితానికి మార్గదర్శకం' అని విపక్షాలపై మండి పడ్డారు. అనంతరం మోడీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న పార్టీ వరుసగా మూడోసారి విజయం సాధించింది. ఇది సాధారణ విషయం కాదు. పదేళ్లుగా సేవ భావంతో ఏన్డీయే ముందుకెళ్తోంది.

మాపాలనను ప్రజలు మరోసారి సమర్థిం చారు. దేశానికి సేవచేసే వారినే ప్రజలు ఆశీర్వదించారు. మాపై వారు చూపిన విశ్వాసానికి గర్వంగా సేవచేసే ఓటర్లు సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చి.. విభజన ఎజెండాను ఓడించారు. ఈ పరిణామాలతో కొందరు అసంతృప్తిగా ఉన్నారు. దేశ ప్రజలు నిర్ణయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఫలితాలు వచ్చినప్పటి నుంచి ఓ కాంగ్రెస్ నేత పదే పదే మమ్మల్ని 'మూడో వంతు ప్రభుత్వం' అని మొడీ కాంగ్రెస్‌ను దుయ్యబట్టారు. విపక్షాల హయాంలో రిమోట్ కంట్రోల్ పాలన నడిచేదంటూ సోనియాగాంధీని ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు. రాజ్యాంగంపై దాడి చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తోన్న ఆరోపణలను ప్రధానితిప్పికొట్టారు. 'రాజ్యాంగం అంటే కేవలం ఆర్టికల్స్ అనుసరించడం మాత్రమే కాదు. అది లైట్‌హౌస్‌లా మనకు మార్గనిర్దేశం చేస్తుంది. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలుజరపాలి' అని మోడీ వివరించారు. ఆర్థిక వృద్ధిలో భారత్‌ను పది నుంచి ఐదో స్థానానికి తీసుకొచ్చామని.. రానున్న ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థను మూడో స్థానానికి చేరుస్తామన్నారు.



కర్ణాటక ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం చికమగళూరులో సైకిల్ ప్రదర్శన జరిపిన బిజెపి కార్యకర్తలు

# ఎగువసభలో విపక్షంతో కలిసి వాకౌట్‌చేసిన ఒకప్పటి మిత్రపక్షం



**న్యూఢిల్లీ,జులై 3:** ఒకప్పుడు బిజెపికి మిత్రపక్షంగా ఉన్న నవీన్‌పట్నాయక్ ఆధ్వర్యంలోని బిజు జనతాదళ్ ఈసారి ప్రతిపక్షంతో జతకలిసింది. రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్ సందర్భంగా ఇతర విపక్షనేతలతోకలిసి బిజెడి ఎంపిలు సైతం వాకౌట్‌చేసారు. పార్టీకి రాజ్యసభలో తొమ్మిది మంది ఎంపిలున్నారు. యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీపైచేసిన వ్యాఖ్యలకు నిరసనగా విపక్షం మొత్తం వాకౌట్‌చేసింది. ఈ వ్యక్తులు ప్రభుత్వాలను ఆటోపైలట్; రిమోట్‌పైలట్ మాదిరిగా నడపాలని భావిస్తున్నారని, పనిచేసి మన్ననలు పొందడంపై వారికి నమ్మకం ఉండదని, వారికి ఎలా వేచిచూడాలో బాగా తెలుసునని ప్రధానిమోడీ సోనియానుద్దేశించి చేసిన వ్యాఖ్యలపై విపక్షం పెద్దపెట్టున నినాదాలుచేస్తూ వాకౌట్‌చేసింది. రాజ్యసభలో విపక్షనేత మల్లి ఖార్జున్‌ఖర్గే జోక్యంచేసుకుంటానని అనుమతించాలని ఛైర్మన్ జగదీప్ ధంకర్‌ను కోరితే ఆయన మీ వైఖరి సజావుగా లేదంటూ తిరస్కరించారు. దీనితో మొత్తం బిజెపితోపాటు మొత్తం విపక్ష సభ్యులాంతా వాకౌట్‌చేసారు. గడచిన ఏడాది కాలంగా నవీన్‌పట్నాయక్ బిజెడి పార్టీ వివాదాస్పద బిల్లులు రాజ్యసభలో ఆమోదించుకోడానికి బిజెపికి ఉపయోగపడింది. అయితే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరికి వారుపోటీచేయడంతో బిజెపి అధికారంలోకి వచ్చింది. పార్టీకి లోక్‌సభలోకూడా ఒక్కస్థానం కూడారాలేదు. మొత్తం 12స్థానాలు కోల్పోయింది. పట్నాయక్ 24 ఏళ్ల రాష్ట్ర నాయకత్వానికి గండిపడింది. జమ్ము కాశ్మీర్‌లో 370వ అధికరణం రద్దు, రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఏర్పాటు, యుఎపిఎ చట్టానికి సవరణలు, సమాచారహక్కు చట్టం, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు రాజధాని అధికారులపై పూర్తిపట్టు కల్పిస్తూజారీచేసిన బిల్లులకు మద్దతు పలికింది. ఈసారి మాత్రం రాజ్యసభలో బిజెపి, కాంగ్రెస్‌లతో అంటీముట్టనట్లు వ్యవహరిస్తోంది. కేంద్రానికి అంశాలవారీగా మద్దతిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత పట్నాయక్ తన ఎంపిలందరినీ మరింత పటిష్టమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని సూచించారు. బిజెడి రాజ్యసభా పక్ష నాయకుడు సస్మిత్‌పాత్రా మాట్లాడుతూ ఒడిశా ప్రయోజనాలనునిర్లక్ష్యంచేస్తున్న కాంగ్రెస్‌పై పోరాటం తప్పదని అన్నారు. కేవలం కీలక అంశాలపై మాట్లాడమే కాదు, ఒడిశా ప్రయోజనాలను విస్మరిస్తే తప్పకుండా ప్రతిఘటిస్తామన్నారు. బిజెడి ఎంపిలకు స్పష్టమైన ఆదేశాలిచ్చారని పార్లమెంటులో ఒడిశా ప్రజల హక్కులకోసం విజృంభిసానతమన్నారు. బిజెపికి మద్దతు ఉండదని, కేవలం ప్రతిపక్షంగా మాత్రమే ఉంటామన్నారు. ఒడిశాప్రయోజనాలకోసం ఏస్థాయికైనా పోతామని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఒడిశా సహేతుకమైన డిమాండ్లను విస్మరిస్తోందని దుయ్యబట్టారు.



# డిక్టేటర్ ఎవరో ఇప్పుడు చెప్పండి

## మోడీ, రాహుల్ విడియోలు షేర్ చేసిన బిజెపి

**న్యూఢిల్లీ, జులై 3:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతోంది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర విపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మోడీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ నేపథ్యంలో మోడీ, రాహుల్ లోక్‌సభలో వ్యవహరించిన తీరును చూపిస్తూ బిజెపి కొన్ని దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేసింది. వీటిని చూస్తే నియంతలా ప్రవర్తించేది ఎవరో తెలుస్తుందని వ్యాఖ్యానించింది. రెండు విరుద్ధమైన దృశ్యాలివి. మొదటి వీడియోలో సభలో నిబంధనలు ఉల్లంఘించాలని, వెల్‌వైపు దూసుకెళ్లాలని, ప్రధాని ప్రసంగానికి ఆటంకం కలిగించాలని రాహుల్ ఎంపిలకు సూచిస్తున్నారు. మరోవైపు ఇంకో వీడియోలో తనకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ఎంపికీ ప్రధాని మోడీ తాగేందుకు నీరు అందించారు. ఇక్కడ నియంత ఎవరు? అసలు రాహుల్‌కు లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉండే అర్హత ఉందా? అని బిజెపి నేత షెహజాద్ పూనావాలా విమర్శించారు. ఆయన షేర్ చేసిన ఒక వీడియోలో విపక్ష ఎంపిలకు రాహుల్ ఏవో సూచనలు చేయడం కనిపిస్తోంది. ఇంకోదాంట్లో ఒక ఎంపికి మోడీ మంచినీటి గ్లాసు అందించగా సదరు నేత సున్నితంగా తిరస్కరించారు. కానీ పక్కనే ఉన్న మరో విపక్ష ఎంపి మాత్రం ఆ గ్లాసు తీసుకుని, మంచినీళ్లు తాగారు. లోక్‌సభలో రాహుల్ చేసిన ప్రసంగంపై మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ఆయనది పిల్లచేష్ట అని, వంద సీట్లు గెలుచుకోకపోయినా, తమపై గెలిచినట్లు చూపించుకోవాలని అనుకుంటున్నారని దుయ్యబట్టారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ఓటమి చవిచూడాల్సి వచ్చినందుకు కొందరు పడుతున్న బాధను తాను అర్థం చేసుకోగలనన్నారు. వారు ఆత్మ విమర్శ చేసుకోకుండా, అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మోడీ వ్యాఖ్యలపై ఖర్గే ధ్వజం

## నీట్‌నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రధాని యత్నం: అఖిలేష్

**న్యూఢిల్లీ, జులై 3 :** కాంగ్రెస్‌ను 'పరాన్న జీవి' అంటూ మోడీ చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. 2021లో రైతులు నిరసన చేపట్టినప్పుడు అదే మాట అన్నారని, మళ్లీ అదే మాట అంటూ అవమానిస్తున్నారన్నారు. లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీవి పిల్లచేష్టలు అని ప్రధాని నరేంద్రమోడీ అన్న వ్యాఖ్యలపై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలిపాయి. లోక్‌సభలో ప్రధాని మాట్లాడుతూ.. విపక్షనేత రాహుల్ గాంధీవి పిల్ల చేష్టలు అని ఎద్దేవా చేశారు. కేవలం సానుభూతి పొందడం కోసమే సభలో కాంగ్రెస్ కొత్త నాటకాలు ఆడుతోందని ఆరోపించారు. 'దేశంలో ఆర్థిక అరాచకత్వం సృష్టించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఓటమిని అంగీకరించకుండా అహంకారంతో ప్రవర్తిస్తోంది. ఒబిసిలను దొంగలుగా సంభోదించినందుకు వారికి శిక్షపడింది. దేశ అత్యున్నత న్యాయ స్థానంపై బాధ్యతారాహిత్య వ్యాఖ్యలకు వారు క్షమాపణ చెప్పాల్సి వచ్చింది. సందర్భానికి తగ్గట్టు స్వరం మార్చే అలాంటి నేత ఇలాంటి అరాచకమైన మార్గాన్ని ఎంచుకోవడం.. దేశాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేయడమే.. వారి మాటతీరు, వ్యవహార శైలి బాగా లేదు. సభలో ఉన్నట్టుండి ఎవరివ్వదకో వెళ్లి కౌగిలించుకుంటారు..లేదంటే సభలో కూర్చొని కన్నుకొడతారు.

60ఏళ్లు దేశాన్ని పాలించిన పార్టీకి అనుభవజ్ఞులైన నాయకులున్నా అరాచక, అబద్ధాల రహదారిపై వెళ్లాలనుకోవడం అత్యంత ఆందోళనకరం. అందుకే వారితో ఒరిగేదేమీ లేదని ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు'అని మోడీ అన్నారు. దీనిపై ప్రతిపక్షాలు స్పందిస్తూ.. ఈ ఎన్నికల్లో 140కోట్ల మంది భారతీయులు మీతో ఒరిగిందేమీ లేదని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తెలియజేశారని విమర్శించాయి. కాంగ్రెస్‌ను 'పరాన్న జీవి' అంటూ మోడీ చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్ వేదికగా స్పందించారు. 2020-21లో రైతుల నిరసన సమయంలో వారిని ఉద్దేశించి మోడీ అదే పదాన్ని ఉపయోగించారు. ఈ రోజు కాంగ్రెస్‌ను అలాగే అవమానిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 140 కోట్ల మంది భారతీ యులు మీ ప్రభుత్వంతో ఒరిగిందేమీలేదని చెప్పకనే చెప్పారు. మోడీజీ మీరు ముందు ప్రజలు మనోభావాలను అర్థం చేసుకోండి. నియంతృత్వాన్ని వదిలివేయండి' అని కాంగ్రెస్ చీఫ్ పేర్కొన్నారు.



సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ.. నీట్‌పై ఎవరూ ప్రశ్నలు వేయకూడదని ప్రధాని ఈ విషయాలన్నీ మాట్లాడుతున్నారు. పిల్ల చేష్టలు అని మాట్లాడేవారే పిల్ల చేష్టలు చేస్తుంటారు. ఎందుకంటే ప్రజలు ఎన్నుకున్న నాయకులగురించి ఇటువంటి వ్యాఖ్యలు చేయకూడదని వారికి తెలియదు. కేంద్ర ప్రభుత్వంలో ఇప్పటికీ ఎంతో మంది చేతకాని పిల్లలు ఉన్నారు. వారు దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోలేరు' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# హత్రాస్ తొక్కిసలాట అనంతరం బాబా ఎక్కడ?



**లక్నో, జులై 3:** హత్రాస్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కన్పించకుండా పోయిన భోలే బాబా కోసం గాలిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో భోలే బాబా సత్సంగ్ కార్యక్రమం పలు కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. బాబా పాద దూళి కోసం జనం ఒక్కసారిగా ఎగబడడంతో భారీ తొక్కిసలాట చోటు చేసుంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 121కి చేరింది. కాగా.. ఈ విషాదం తర్వాత భోలే బాబా ఆచూకీ తెలియ రావట్లేదు.

ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నారు. 'తొక్కిసటాల తర్వాత ఘటన జరిగిన క్యాంపస్‌లో భోలే బాబా కన్పించలేదు. ఆయన ఇక్కడ లేరు' అని డీఎస్పీ సునీల్‌కుమార్ వెల్లడిం చారు. ప్రస్తుతం ఆయన ఎక్కడున్నారన్నది ఇంకా తెలియ రాలేదు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సత్సంగ్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ముఖ్య సేవాదార్ దేవ్‌ప్రకాశ్ మధుకర్, ఇతర ఆర్గనైజర్ల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. బాబా పేరును ఇందులో పేర్కొనలేదని పోలీసులు తెలిపారు.

**సత్సంగ్‌కు 2.5 లక్షల మంది..**

హత్రాస్ జిల్లా ఫుల్‌రయీ గ్రామంలోని ఓ ఖాళీ ప్రదేశంలో తాత్కాలిక షెడ్లు వేసి ఈ సత్సంగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 80 వేల మంది వరకు హాజరయ్యేందుకు పోలీసులు అనుమతినిచ్చారు. కానీ 2.5 లక్షల మందికిపైగా వచ్చినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈఘటనపై దర్యాప్తు నిమిత్తం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. మరోవైపు, హాథ్రస్ ఘటనపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. గతంలో జరిగిన తొక్కిసలాట ఘటనల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని, దీనిపై కఠిన మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషన్ అభ్యర్థించారు. అటు ఘటనపై సిబిఐ దర్యాప్తు చేపట్టాలని అలహాబాద్ హైకోర్టులో మరో వ్యాజ్యం దాఖలైంది.

# జికావైరస్‌పై రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

## పుణేలో మరో రెండు కేసులు నమోదు

## గర్భిణులకే జికావైరస్ ముప్పు ఎక్కువ!



**ముంబయి, జులై 3:** మహారాష్ట్రనుంచే జికా వైరస్ కేసులు పెరుగుతుండటంతో కేంద్ర ఆరోగ్యశాఖ రాష్ట్రాలను అలర్ట్‌చేసింది. ముఖ్యంగా గర్భిణీలపై ఎక్కువ శ్రద్ధచూపించాలని, జికావైరస్ పాజిటివ్ ఉన్న మహిళల గర్భంలో పిండం పెరుగుదలపైనా పరిశీలనచేయాలని సూచించింది. ఆసుపత్రుల్లో ఇందుకు సంబంధించిన ఆరోగ్య సౌకర్యాలు, అన్ని వనరులు కల్పించాలని, అంతేకాకుండా ఏడీస్ దోమలరహితప్రాంతాలుగా ఆసుపత్రులను తీర్చిదిద్దాలని ఆదేశించింది. అంతేకాకుండా నివాసిత ప్రాంతాల్లో దోమల నిర్మూలనకు ఎక్కువప్రాధాన్యత ఇవ్వాలని, నివాసితులను కూడా అప్రమత్తంచేయాలని సూచించింది. నివాసితప్రాంతాలు, ఉద్యోగులు పనిచేసే ప్రాంతాలు, నిర్మాణ ప్రాంతాలు, వైద్య కేంద్రాలు, పాఠశాలల్లోను దోమల నిర్మూలనకు ఎక్కువ కృషిచేయాలని సూచించింది.అదనంగా జికావైరస్ ఇపుడు పూణెప్రాంతంలో మరింతగా ప్రభలుతోంది. ఇప్పటికే నాలుగు కేసులు నమోదుకాగా పూణెలో మరో రెండు కేసులు నమోదయ్యాయి. ఎరంద్‌వాణెలో ఒక గర్భిణీకి సైతం ఈ వైరస్ సోకినట్లు తేలింది. ఒక వైద్యుని కుమార్తెకు మొట్టమొదటిగా ఈ కేసునమోదయింది. అదేప్రాంతంలో మరో రెండు కేసులు వెలుగులోకి వచ్చాయి. వైరస్ సోకిన కుటుంబాల నుంచి రక్తనమూనాలుసేకరించి పరీక్షలకు పంపించినట్లు తెలిపారు. పూణె మున్సిపల్ కార్పొరేషన్ వైద్య అధికారి డా.కల్పనాబలివంత్ మాట్లాడుతూ 25 నమూనాలుసేకరించామని, వీటిలో 12 వరకూ ఎరంద్‌వానేలోను, మరో ఏడు గర్భిణీలనుంచి సేకరించామని, వీటిలో కేవలం రెండు మాత్రమే పాజిటివ్ వచ్చినట్లు చెప్పారు. అదనంగా మరో 13 నమూనాలను ముంధ్వానుంచి సేకరించామని, అయితే పాజిటివ్ రాలేదని ఆమె తెలిపారు. జికావైరస్ సోకిన గర్భిణీలకు ఎక్కువ సమస్యలుంటాయని, ముందుగా స్కానింగ్‌చేయించుకోవడం ఉత్తమమనిఅన్నారు. అలాగే పూణె మున్సిపల్ కార్పొరేషన్‌కూడా పౌరులను అప్రమత్తంచేసింది. పోలీస్ శాఖసైతం ఈ వైరస్‌కు సంబంధించి ప్రజలను అప్రమత్తంచేస్తూ నివాసిత ప్రాంతాలను పరిశుభ్రం చేసుకోవాలని హెచ్చరికలు జారీచేసింది.



# 17.42 గంటల్లో ఇంగ్లిష్ ఛానల్ ఈదిన భారతీయ మాతృమూర్తి

**న్యూఢిల్లీ, జులై 3:** ఇంగ్లిష్ ఛానల్‌ను ఈదిన మొదటి భారతీయ మాతృమూర్తిగా మహారాష్ట్రలోని నాసిక్‌కు చెందిన తన్వీ చవాన్ దేవరె (33) రికార్డు సృష్టించారు. బ్రిటన్‌లోని డోవర్ నుంచి ఫ్రెంచ్ తీరం వరకు 42 కిలోమీటర్ల దూరాన్ని ఇద్దరు పిల్లల తల్లి అయిన తన్వీ 17.42 గంటల్లో చేరుకున్నారు. జూన్ 29 ఉదయం 8 గంటలకు ప్రారంభించి, మధ్యలో ఎలాంటి విశ్రాంతిలేకుండా లక్ష్యం పూర్తి చేశారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లను వేరుచేసే ఇంగ్లిష్ ఛానల్‌ను ఈదడం చాలా కష్టమైన ప్రక్రియ. ఇందుకోసం ప్రతిరోజు 8 నుండి 10 గంటల పాటు అభ్యాసం చేసినట్లు తన్వీ తెలిపారు. 16 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉన్న చల్లటి నీటిలో ప్రయాణాన్ని మొదలుపెట్టినప్పుడు ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని వివరించారు.

# 132 సీట్ల బస్సు.. విమానం తరహాలో సౌకర్యాలు

## పైలట్ ప్రాజెక్టుపై నితిన్ గడ్కరీ!



**న్యూఢిల్లీ, జులై 3:** వ్యక్తిగత, ప్రజా రవాణాను మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు కాలుష్యం రహిత మార్గాలను అన్వేషిస్తున్నామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. కాలుష్యం అనేది దేశంలో అతిపెద్ద సమస్యగా మారిందని, ఈ నేపథ్యంలో వ్యక్తిగత, ప్రజా రవాణాను మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు కాలుష్యరహిత మార్గాలను అన్వేషిస్తున్నామని కేంద్ర ఉపరితల రవాళాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఓ జాతీయ వార్తా ఛానల్ ఇటీవల నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. 132 సీట్లతో కూడిన బస్సులను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందుకోసం నాగ్‌పూర్‌లో పైలట్ ప్రాజెక్టు కొనసాగుతోందని చెప్పారు. 'కాలుష్యం ముప్పును ఎదుర్కొనేందుకు దిగుమతి ప్రత్యామ్నాయం, కాలుష్య రహితం ఇంధనం, స్వదేశీ పరిజ్ఞానం, తక్కువ ఖర్చు వంటి పరిష్కార మార్గాలు అవసరం. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాలు వచ్చాయి. వందల సంఖ్యలో ఇథనాల్ పంపులు ఏర్పాటు కానున్నాయి. రూ. 120 లీటరు పెట్రోల్‌కు ఖర్చుపెట్టే బదులు.. రూ.60తో ఇథనాల్ వాడొచ్చు. డీజిల్ బస్సు కి.మీ. ప్రయాణానికి రూ.115 ఖర్చు అవుతుంది. అదే ఎలక్ట్రిక్ ఏసీ బస్సుకు రూ.50 నుంచి రూ.60 అవుతుంది. దీంతో టికెట్ ధర 15 నుంచి 20 శాతం తగ్గుతుంది' అని నితిన్ గడ్కరీ వెల్లడించారు. 'చెక్ రిపబ్లిక్ వెళ్లినప్పుడు అక్కడ మూడు బస్సులు కలిపి ఒకే ట్రాలీ బస్సుగా ఉండటం చూశాను. ఇక్కడ కూడా టాటా సహకారంతో నాగ్‌పూర్‌లో ఓ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాం. మన ప్రాజెక్టులోనూ 132 మంది కూర్చునే విధంగా బస్సును రూపొందిస్తున్నాం. 40 కి.మీ. దూరంలో వెళ్లాక ఛార్జింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. కేవలం 40 సెకన్ల పాటు ఛార్జింగ్ చేస్తే మరో 40 కి.మీ. దూరం వెళ్లాక ఛార్జింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. కేవలం 40సెకన్ల పాటు చార్జింగ్ చేస్తే మరో 40 కి.మీ. వెళ్లొచ్చు. దీంతో కి.మీ. ఖర్చు రూ. 35 నుంచి రూ. 40 మాత్రమే అవుతుంది' అని కేంద్ర మంత్రి తెలిపారు.

సౌకర్యాలు : 'ఈ బస్సులో విమానంలోలా సీటింగ్,ఎసీ, సీటు ముందు ల్యాప్ టాప్ పెట్టుకొనే సౌలభ్యం ఉండాలని సూచించా. ఎయిర్ హోస్టేస్ మాదిరిగా పండ్లు, ప్యాక్ చేసిన ఆహారం, శీతల పానీయాలు అందించేందుకు 'బస్ హోస్టేస్' ఉంటారు. డీజిల్ బస్సుతో పోలిస్తే దీని నిర్వహణకు 30 శాతం ఖర్చు తగ్గుతుందని అంచనా వేస్తున్నాం. ఒకవేళ సోలార్ పవర్ వినియోగిస్తే ఈ ఖర్చు మరింత తగ్గుతుంది' అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఇలా దేశంలో కాలుష్యరహిత రవాణా సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు అనేకమార్గాలు అన్వేషిస్తున్నామని చెప్పారు.

# బీహార్‌లో కూలిపోయిన రెండు వంతెనలు

## పక్షంరోజుల్లోనే ఏడు వంతెనలు కూలినట్లుగా నివేదికలు



**పాట్నా,జులై 3:** బీహార్‌లో మరో రెండు వంతెనలు కూలిపోయాయి. ఈ వంతెనలను 35 ఏళ్లక్రితం కట్టినట్లుగా అధికారులు చెపుతున్నారు. ఒక వంతెనను 1998లోను, మరో వంతెనను 2004లోను నిర్మించారు. అప్పటినుంచి వీటికి ఎలాంటి మరమ్మతులు చేయలేదు. బీహార్‌లో ఇలా గడచిన 15 రోజుల్లోనే ఏడు వంతెనలు కూలినట్లుగా తెలుస్తోంది. బీహార్‌లోని సివాన్ జిల్లాలో ఈ రెండు వంతెనలు కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. అయితే ఎలాంటి ప్రాణహాని జరగలేదని తెలుస్తోంది.

జిల్లాలోని డియోరియా బ్లాక్‌తోపాటు మహరాజ్ గంజ్‌ను అనేక గ్రామాలను కూడా కలుపుతుంది. తాజాగా ఈ రెండు వంతెనలు కూలడంతో ట్రాఫిక్‌కు విపరీతంగా అంతరాయం ఏర్పడింది. ఓపక్క భారీ వర్షాలు కురుస్తుండటంతో ఈ వంతెనలు కూలి ప్రజలకు మరింత ఇక్కట్లను పెంచాయి. ఒక వంతెనను ఎంపి ప్రభునాథ్ సింగ్ నిధులు ఆరులక్షల రూపాయలతో నిర్మిస్తే మరో వంతెనను 2004లో అదే ఎంపి నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించారు. గడచిన రెండుమూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కూడా ఒక కారణం అయిందని చెపుతున్నారు. గండకి నదికి భారీ వర్షాల కారణంగా భారీ ఎత్తున వరదలు రావడంతో ఈ వంతెన కట్టడాలు కూలిపోయినట్లు చెపుతున్నారు. 11 రోజులక్రితమే సివాన్‌లో మరొక వంతెన కూలిపోయింది.

జూన్ 22వ తేదీ దరౌండా ప్రాంతంలో ఒక వంతెనలో కొంతభాగం కూలిపోయింది. మధుబని, అరారియా, తూర్పు చంపారన్; కిషన్‌గంజ్ ప్రాంతాల్లోకూడా ఇలాంటి సంఘటనలే నమోదయ్యాయి. బీహార్ ప్రభుత్వం ఈ సంఘటనలపై ఒక కమిటీని నియమించి ఎందుకు ఇలా జరుగుతున్నాయో విచారణ జరిపించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి.

# వైభోగం వదర పాయసం ఉత్సవం

## వరుణుడు కరుణించాలని ఏటా నిర్వహణ



సింహాచలం, జూలై 3, ప్రభాతవార్త

శ్రీవరహలక్ష్మినృసింహస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం వదర పాయసం ఉత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది కూడా ఆలయ ఈవో ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. ఉత్సవంలో భాగంగా తోలుత అప్పన్న ఆయలానికి ఉత్తరాన ఉన్న వైకుంతవాసుడు మెట్ట పై శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వైకుంత నారాయుణుడు అమ్మవార్లును తోలుత అందంగా తీర్చిదిద్దారు. తదుపరి విశ్వక్సేన, పుణ్యాహవచనం, ఆరాధన పంచామృతాభిషేకం కలశారాధనతో పాటు విశేష పూజలు జరిపించారు. అనంతరం అక్కడే తయారు చేసిన పాయసం తీసుకువచ్చి స్వామి అమ్మవార్లు కు నివేదించారు. వేద పండితులు వేద మంత్రాలు వల్లిస్తుండగా, మృదు మధుర మంగళవాయిద్యాలు నడుమ ఉత్తరం బాగాన ఉన్న కోండపై నుంచి పాయసం బండల మీదుగా పారబోశారు. వరద పాయసం ఉత్సవము నిర్వహిస్తే ఆ వరుణుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని భక్తకోటి ప్రగాడ విశ్వసం అందుకు తగ్గట్లుగానే ప్రతిఏటా వరద పాయసం ఉత్సవము నిర్వహించడం తరువాత వర్షాలు కురవడం అనవాయితిగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఈఏడాది కూడా ఈ ఉత్సవం కూడా ఈ ఉత్సవం అత్యంత వైభవంగా జరిపించారు. స్థానాచార్యులు టిపిరాజగోపాల్ ఆలయ పురోహితులు ,అలంకార్ క్ర్రి. సీతారామాచార్యులు, ప్రధానార్చుకులు గోడవర్తి శ్రీనివాసాచార్యులువేదపండితులు ,అర్చకపరివారం, పూజలు నిర్వహించారు.

# అప్పన్నను దర్శించుకున్న విశాఖజిల్లా కొత్త కలెక్టర్



సింహాచలం, జూలై 3, ప్రభాతవార్త

సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని విశాఖ జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించిన ఎం.ఎన్. హరింద్రప్రసాద్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి పులి రాంబాబు, పర్యవేక్షకులు పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభముతో ఆహ్వానించారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

చింతూరు, జూన్ 03, ప్రభాతవార్త



చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి పి.బ్రహ్మజి రావు బుధవారం ఆకస్మికంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. పాఠశాలలో అన్ని విభాగాలను, క్రిడా మైదానాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమములో ఆయన వెంట మండల విద్యాధికారి లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# జిల్లా విద్యాధికారికి ఘన సన్మానం



చింతూరు, జూన్ 03 ప్రభాతవార్త

జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావును బుధ వారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో విద్యాభివృద్ధికి కృషిచేయటం అభినందనీయమని, ఏజెన్సీ విద్యా ప్రమాణాల మెరుగు ప్రత్యేక చర్యలు చేపట్టి పేద, గిరిజన, గిరిజనేతర విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావు మాట్లాడుతూ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్ సేవలను కొనియాడారు. విద్యార్థులకు వెన్నుదన్నుగా ఉండటం, క్రీడా స్ఫూర్తి కలిగించటం, పేదలకు వైద్యం,ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటం, మంచినీటి బోర్లు, గృహనిర్మాణాలకు సామాగ్రి అందించటం, వరదలు, విపత్తుల్లో ప్రజలు సహాయం చేయటం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి జమాల్‌ఖాన్ ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసు కున్నారని, ఆయన సేవలు మరింత ప్రజలు చేరువకావాలని ఆయన ఆకాంక్షించారు.

# ఉద్యానవనసాగు పనులు వేగంగా పూర్తి కావాలి : ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, జూలై 3, ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకంలో చేపట్టే ఉద్యానవన పంటలు సాగు పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఏపిఓ సురేష్‌కుమార్ క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. బుధవారం ఉపాధిహామీ కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందితో వారాంతపు ప్రగతిపై సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏపిఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ రోజువారీ వేతనదారుల సంఖ్యను పెంచా లన్నారు. ఆధార్‌సీడింగ్, ఎన్‌పిసిఐ లింక్ వంటి సమస్యలు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలో ల్లకు మంజూరైన వాటికి దినసరి వేతన వివరాలను నమోదు చేయాలన్నారు. ఉపాధిహామీ ద్వారాగిరిజన రైతులకు తోడ్పాటును అందించే జీడిమామిడి, మామిడి, పామాయిల్, కొబ్బరి వనాలను నాటడానికి రైతులు గోతులు తీసి సిద్ధంగా ఉంచేలా చూడాలన్నారు. ఈసమావేశంలో ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాస రెడ్డి, టిఏలు వెంకటప్పారావు, సుబ్బారెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాసరెడ్డి, బిఎఫ్‌టిలు రాజబాబు, దుర్గాశ్రీను, తులసి తేజస్విని, లోవకుమారి, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# అపోలోలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ విజయవంతం

ఆరిలోవ, జూలై 3, ప్రభాతవార్త

తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న ఓ యువకుడికి ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో బోన్ మ్యారో మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ రాజేష్‌రెడ్డి, తన వైద్య బృందంతో కలిసి ఈ ప్రక్రియ నిర్వహించారు. నగరానికి చెందిన 16 ఏళ్ల ఎం. యువరాజు అనే యువకుడు 4 సంవత్సరాల వయస్సు నుండి తీవ్రమైన సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్నాడు. మందులతో చికిత్స కొనసాగగా, మందులకు శరీరం స్పందించకపోవడంతో రక్తమార్పిడి, ఎముకల నొప్పి నివారణకు ఆసుపత్రిలో పదేపదే అడ్మిషన్లు పొందుతుండేవాడు. అయితే వ్యాధి తీవ్రత నేపథ్యంలో శస్త్రచికిత్స శరణ్యమని భావించి విజయవంతం చేసినట్లు డా॥ రాజేష్‌రెడ్డి పేర్కొన్నారు. బాలుడి అన్నయ్య బోన్ మ్యారోను యువరాజుకి అమర్చి, మార్పిడి చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో స్టెమ్ సెల్ మార్పిడితో సికిల్ సెల్ అనీమియాను విజయవంతంగా నయం చేసిన మొట్టమొదటి కేసుగా వివరించారు. శస్త్రచికిత్సల్లో డా॥ రాజేష్‌రెడ్డితో పాటు వైద్యుల బృందం డా॥ ప్రదీప్ వెంట్రపతి, డా॥ సుమన్‌దాస్, డా॥ వేణుగోపాల్, డా॥ రవీంద్ర పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు చేరే విధంగా కృషి చేయాలి

## తెదేపా సమావేశంలో పార్టీ శ్రేణులు



ఆరిలోవ, జూలై 3, ప్రభాతవార్త

పేదప్రజలకు ప్రభుత్వం నుండి అందవల్సిన సంక్షేమ పథకాలు చేరే విధంగా వార్డులో ఉన్నటువంటి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెదేపా శ్రేణులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక 13వ వార్డులో వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి చేరే విధంగా కృషి చేయాలని, మనందరం కూటమిగా ఏర్పడి పార్టీని ఎలాగైతే అధికారంలో తెచ్చామో... అదే విధంగా మనమందరం కలిసి ఒకేమాట మీద ఉండి కలిసి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమల్లి సురేష్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, క్లస్టర్ ఇంచార్జ్ తురకపల్లి బాలస్వామి, 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, వడిసెల శ్రీను తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# మెడికవర్‌లో విజయవంతంగా ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌కి రోబోటిక్ శస్త్రచికిత్స



ఆరిలోవ, జూలై 3, ప్రభాతవార్త

మెడికవర్ హాస్పటల్ వైద్యులు 77 ఏళ్ల వయస్సు కలిగిన ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ రోగిని రక్షించడానికి ప్రత్యేకమైన రోబోటిక్ సహాయంతో శస్త్రచికిత్స విజయవంతంగా చేసినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం డైరెక్టర్ డా.బిశ్వబసుదాస్ మాట్లాడుతూ విప్పల్ ప్రొసీజర్ అని పిలవబడే ఈ శస్త్రచికిత్సను యుఎస్ కేంద్రం గా కలిగిన ఇంట్యూటివ్ రూపొందించిన అత్యుత్తమ రోబోటిక్-ప్రక్రియను ప్రపంచవ్యాప్తంగా కొద్ది మంది సర్జన్లు మాత్రమే చేశారన్నారు. కామెర్లు ముదిరి పోవటంతో పాటుగా శరీరమంతా దురదతో బాధపడుతున్న రోగికి చేసిన పరీక్షలలో ప్యాంక్రియాస్ తలలో క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారయిందని, ఇతర కొన్ని ఆసుపత్రులు అతినికి ఓపెన్ విప్పల్ విధానంతో శస్త్ర చికిత్స చేయించుకోవాలని సూచించారన్నారు. రోగికి రోబోటిక్ విప్పల్ శస్త్రచికిత్స చేయించుకోవాలని, ఈ ప్రక్రియలో ప్యాంక్రియాస్, డ్యూడెనమ్, పిత్త వాహిక, పిత్తాశయం యొక్క కొంత భాగాన్ని తొలగించడం అవసరమని, క్యాన్సర్ కణజాలాలను తొలగించిన తర్వాత సర్జన్లు ఈ భాగాలన్నింటినీ మళ్లీ కనెక్ట్ చేయాలని, దీనికి ఖచ్చితమైన పునర్నిర్మాణం అవసరం పడుతుందని, దీంతో ఈ శ్త్రచికిత్స అత్యంత శిక్షణ పొందిన సర్జన్ల ద్వారా మాత్రమే చేయబడిందన్నారు. రోబోటిక్-సహాయక శస్త్రచికిత్స చేయించుకున్న రోగి కేవలం నాలుగు రోజులలో డిశ్చార్జ్ చేయబడి, రోజువారీ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించారన్నారు. ఈ అరుదైన ప్రక్రియను ప్రపంచవ్యాప్తంగా కొద్దిమంది సర్జన్లు మాత్రమే చేశారని తెలిపారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



ఆరిలోవ, జూలై 3, ప్రభాతవార్త

మనస్థాపంతో ఓ వ్యక్తి ఆరిలోవ పోలీసుస్టేషన్ పరిధిలో ఆత్మహత్య చేసుకున్నాడు.ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు రామాలయం వీధి, ఎండాడలో నివాసముంటున్న ప్రగడ సతీష్(31) అనే వ్యక్తి గ్యాస్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ ఉండేవాడు. రోజు తన భర్త ఫోన్ చూస్తున్నాడని భార్య ప్రగడ దేవి భర్తతో గొడవపడి తన కన్నవారింటికి వెళ్ళిపోయింది. దీంతో సతీష్ భార్యను రమ్మని ఎన్నిసార్లు పిలిచిన, ఫోన్లు చేసిన, మేసేజులు పెట్టిన తిరిగి రాకపోవడమే కాకుండా తన భార్య స్విచ్ ఆఫ్ చేసిందని మనస్తాపం చెంది ఎవరు లేని సమయంలో ఇంటిలో ఫ్యాన్‌కు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కె.జి.హెచ్ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసు సీఐ గోవిందరావు ఆధ్వర్యంలో ఎఎస్‌ఐ వి. ఆనందమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సురభి నాటక కుటుంబీకుల కళానైపుణ్యం అద్వితీయం



జగదాంబ, జూలై 3, ప్రభాతవార్త

పౌరాణిక పద్యనాటకాన్ని ప్రేక్షక దేవుల్లే ఆదరించాలని లీడర్ పత్రిక సంపాదకులు వి.వి.రమణ మూర్తి పిలుపునిచ్చారు. మన సంస్కృతి పురోగతికి సంరక్షణకు దోహదపడే ఈ విధానం రేపటి తరానికి అందివ్వడం ద్వారా కాపాడుకోవాలన్నారు. సురభి నాటక కుటుంబీకుల కళా నైపుణ్యం అద్వితీయమని ఆయన కొనియాడారు. బుధవారం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో సురభి 140వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న నాటకాల్లో భాగంగా విశాఖపట్నం కళాభారతి ప్రాంగణంలో జైపాతాళభైరవి నాటకం ప్రదర్శించింది. రంగసాయి నాటకసంఘం బాదంగీరుసాయి మీడియా ద్వారా ఏర్పాటు చేసిన సురభి కుటుంబీకుల ఈ నాటక ప్రదర్శన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ నాటక రంగం పరిరక్షణలో బాదంగీర్‌సాయి ప్రయత్నం నిత్య ఆదర్శనీయం అన్నారు. నాటక ప్రదర్శనకు అధిక సంఖ్యలో నాటక ప్రియులు పాల్గొని ఆనందించారు.

# స్వరూపానందేంద్ర స్వామిపై దుష్ప్రచారం తగదు

## -విశాఖ బ్రాహ్మణ సంఘం నేతలు హితవు




విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త

స్వార్ధపరమైన రాజకీయ దురుద్దేశాలతో హిందూమత స్వాములపై దుష్ప్రచారం తగదని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్పి) నేత విజయశంకర్ ఫణి హితవు పలికారు. డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం పెందుర్తి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కొంతమంది స్వామీజీల వైఖరి వల్ల బ్రహ్మిన్ వ్యవస్థకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామీల మీద దుష్ప్రచారం తగదని హితవు పలికారు స్వామిలు అంటే సర్వ సంఘాపరిత్యాగం చేసే వారిని ఆయన గుర్తు చేశారు. కాగా క్రైస్తవులు మసీదులలో జరిగే వ్యవహారంల మీద ఎవ్వరూ రొడె్డక్కడం లేదన్నారు. కాషాయం ముసుగులో ఆజెండా అంటూ రాద్ధాంతం చేయడం తగదన్నారు. కొందరు స్వామీలు తీరు మారకుంటే అన్ని వర్గాలు కులాల వారు బుద్ధి చెబుతామని హెచ్చరిచారు అన్యమత అక్రమాలు అక్రమణలపై మీద చర్యలు తీసుకోవాలని కోరారు. సాదు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆనందవర్మ రాజకీయాలు మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. శారదా పీఠం అధిపతి స్వరూపానంద సరస్వతి మీద లేనిపోనీ ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు. పీఠాలకు ప్రభుత్వాలు భూములు ఇవ్వడం సర్వసాధారణ విషయమన్నారు. స్వాములు స్వార్ధపరమైన రాజకీయాలకు దూరంగా ఉండాలన్నారుఈకార్యక్రమంలో రాష్ర మానవ హక్కుల సంఘం డైరెక్టర్ శివగణేష్ శాస్త్రి ఏ ఎన్ కే శాస్త్రి , సూర్యప్రకాష్‌శర్మ స్వారూప్ శర్మ, ప్రమోద్ శర్మ, అశోక్‌శర్మ బీజేపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవిలత, చార్లెస్, సంఘ నేతలు విజయకుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను తక్షణం పరిరక్షించాలి : జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



చింతూరు జూన్ 03 ప్రభాతవార్త

గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను తక్ష ణం పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ యూనిట్ అధికారులను ఆదేశిం చారు. బుధవారం చింతూరు ఐటిడిఎలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ఫిర్యాదులను ప్రజల వద్ద నుంచి నేరుగా తీసుకొని సమస్యలను అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్‌తో పాటు రంపచోడవరం పివో సూరజ్ గనోరియా,జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట, సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్,ఓయస్‌డి మహేశ్వర్‌రెడ్డి చింతూరు ఐటిడిఎ పివో కావూరి చైతన్య,డియఫ్‌వో భవిత, వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

# పాడేరు అగ్నిమాపక కేంద్రం అధికారిగా కెపి నాయుడు

## ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు సభ



పాడేరు,జూలై3,ప్రభాతవార్త

పాడేరు అగ్నిమాపక కేంద్రం అధికారిగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన కెపి నాయుడుకు సిబ్బంది ఘనంగా పదవీ విరమణ విడ్కోలు సభను స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన కెపి నాయుడు ఫైర్ స్టేషన్ అధికారులు,సిబ్బంది శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు.ఫైర్ స్టేషన్‌కు ఈయన అందించిన సేలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రావణాపల్లి, వైఎస్‌పాకలు 'ఆశ్రమా'ల్లో వైద్యశిబిరాలు



కొయ్యూరు, జూలై3, ప్రభాతవార్త

మండలంలోని రావణాపల్లి, వైఎస్‌పాకలు బాలికల గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠ శాలల్లో బుధవారం రాజేంద్ర పాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి డా.మనోజ్ఞ నేతృ త్వంలో ప్రత్యేకశిబిరాలను ఏర్పాటుచేసారు. ఈ సంధ ర్భంగా రెండు పాఠశాలల్లో విద్యార్థినులకు వైద్యపరీక్షలు నిర్వహించి, చికిత్స అందిం చడంతోపాటు పలుసూచనలు, సలహాలు అందించారు. ఈ సంధర్భంగా వైద్యాధికారిణి డా.మనోజ్ఞ మాట్లాడుతూ-వాతావరణంలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా సీజనల్‌వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. ఇందులోభాగంగా 420మంది విద్యార్థినులకు వైద్యపరీక్షలు చేసారు. కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రశాంత్, వైద్యసిబ్బంది, రావనాపల్లి, వైఎస్‌పాకలు పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు శుభాకాంక్షలు వెల్లువ

విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త



విశాఖ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరేంధిర ప్రసాద్‌ని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్త రాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవ స్థాపక అధ్యక్షులు రాజ్‌గౌడ్ మైనారిటీ జనసేనాయకులు సయ్యద్ ముస్తఫా, యాతా శెట్టిబలిజ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి వడిసెల సూరిబాబు, జిల్లా సర్వేయర్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నబాబు తదితరులు కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

# చేటు తెస్తున్న ఐనాక్స్ థియేటర్లు

## ఐనాక్స్ థియేటర్ల యాజమాన్యాలకు సామాన్యుల బాధలు పట్టవు, గిట్టవు




విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త

చేటు తెస్తున్న ఐనాక్స్ థియేటర్లు ప్రేక్షకులకు వినోదం ఇవ్వడంలో తప్పు లేనప్పటికి అది వికటిస్తేనే చేటు జరుగుతుంది. ఐనాక్స్ థియోటర్ల యాజమాన్యాలకు సామాన్యుల బాధలు పట్టవు, గిట్టవు, సినిమా వ్యాపారంపై ఉన్నదృష్టి థియేటర్లో సినిమా చూసేవారికి కనీసం సౌకర్యాలు కల్పించాలని ప్రేక్షకులు కోరుతున్నారు. సినిమా టికెట్లు అప్పటికప్పుడు కొనుగోలు చేసేవాళ్లు తమ వెంట తెచ్చుకునే వాహనానికి పార్కింగ్ స్థలాలు ఉండవు రోడ్డుపైనే వాహనాలను పార్కింగ్ చేస్తూ ఇతర వాహనాలను రాకపోకలకు ఇబ్బందులు కల్పిస్తున్నారు. వారి వల్ల ట్రాఫిక్ కంట్రోల్ వుండటం లేదు అడ్డదిడ్డంగా ఆడియన్స్ పార్కింగ్ వల్ల పబ్లిక్ కి చాలా ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నారు. థియేటర్స్ వదిలిన తరువాత అటు సినిమా ఆడియన్స్ ఇటు పబ్లిక్ నరకం చూస్తున్నారు. ఇవి ఏమి థియేటార్స్ యాజమాన్యానికి పట్టదు వారి దందా వారిది లీలామహల్ నుంచి జగదాంబ జంక్షన్ వరకు ఆ రోడ్డు ఎప్పుడు రద్దీగా ఉంటుంది. దీంతో చిత్రాలయ ఐనాక్స్ థియేటర్లకు వెళుతున్నావారు తమ వాహనాలు ఎక్కడ పారి ్కంగ్ చేసుకోవాలో తెలియనటువంటి పరిస్థితి ఉంటోంది. ఇక లోపల పెట్టిన ఫుడ్ స్నాక్స్ ఇతర తినుబండారాలు ఖరీదు ఆకాశాన్ని అంటుతున్నాయి. సామాన్యమానవుడు ఐనాక్స్ థియేటర్స్‌లో సినిమా టికెట్ కొనుక్కోవడం ఒక ఎత్తు అయితే అక్కడ అమ్మే స్నాక్స్ అందుబాటులో లేని రేట్లు.ఇక చిత్రాలయ థియేటర్ ఆవరణలో దండిగా దుకాణాలు ఉన్నాయి. కష్టమర్ల తాకిడి అధికంగా ఉంటోంది. ఇవన్నీ యాజమాన్యానికి పట్టవు. ధనార్జన పై ఉన్న దృష్టి థియేటర్కు వచ్చే ప్రేక్షకుడి పై గాని లేదా షాపులకు వచ్చే జనంపై గాని ఉండదు. మరోవైపు థియేటర్లు టికెట్ ధరలు అమాంతంగా పెంచేస్తున్నారు. దీంతో సామాన్యుడు థియేటర్ కి వెళ్లి సినిమా చూసేందుకు త్రీవ ఇబ్బందులకు గురవుతున్నాడు జిల్లా అధికార యంత్రాంగం ఇతర ప్రభుత్వ భాగాలు ఈ థియేటర్లో ఆగడాలపై ఉక్కుపాదం మోపితే తప్ప సామాన్యులకు మేలు జరిగే అవకాశాలు లేవు.

# దాడి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త

మాజీ మంత్రి దాడి వీరభద్రరావు జన్మ దిన వేడుకలు మునగపాక తెలుగు దేశం పార్టీ ఆఫీసులో రాష్ట్ర కార్యనిర్వహక కార్య దర్శి కర్రీ సాయికృష్ణ అద్యక్షతన జరిగాయి. ఈకార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి దాడిముసిలి నాయుడు క్లస్టర్ ఇన్చార్జి మొల్లేటి సత్యనారాయణ టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు దాడి శివ, నియో జకవర్గం తెలుగు రైతు కార్యదర్శి ఆడారి లక్ష్మణరావు తెలుగు యువత నాయకులు విల్లూరి సాయిరాం సూరిశెట్టి అప్పలనాయుడు మండల పార్టీ కోశాధికారి పూసర్ల సత్యనారాయణ నీటి సంఘం మాజీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం, ఆడారి కన్న బాబు వెలగ మురళీ, ఆడారి గోవింద్ బీలా లక్ష్మణరావు, దాడి భీమునాయుడు, వేగి దేవత నాయుడు, పెంటకోట శ్రీరామ్ మూర్తి దాడి జగదీష్ కాండ్రేగుల భాద్యరాజ్, భిశెట్టి గోవింద ఆడారి రామ అప్పల నాయుడు అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దాడి వీరభద్రరావు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎమ్‌విపిఎస్ మూర్తికి గీతం ఘన నివాళి


విశాఖపట్నం,జూలై3 ప్రభాతవార్త



గీతం విద్యాసంస్థల వ్యవస్థాపకులు, విశాఖపార్లమెంట్ మాజీ సభ్యుడు గాంధేయవాది స్వర్గీయ ఎమ్‌విపిఎస్ మూర్తి 86వ జయంతిని బుధవారం గీతం డీమ్స్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. గీతం ప్రాంగణంలోని డాక్టర్ మూర్తి విగ్రహం వద్ద గీతం సమీపంలోని డాక్టర్ మూర్తి స్మృతి వనం వద్ద గీతం అధికారులు భోదన ,భోధనేతర సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై నివాళులరి ్పంచారు. గీతం ఉపాధ్యక్షుడు ప్రొసెసర్ ఎమ్.గంగాధరరావు మాట్లాడుతూ రాజకీయ ,సామాజిక ,సేవారంగాలలో విశేష కృషి చేసిన డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి దేశ ఉన్నత విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్‌ను గీతం విద్యాసంస్థల ద్వారా అగ్రస్థానంలో నిలిపారని కొనియాడారు. గీం విశాఖ హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాల ద్వారా వేలాది మంది వృత్తి నిపుణులను దేశానికి అందించారన్నారు. గాంధీ మార్గంలో ప్రయాణించడం పట్ల ఎప్పుడూ ఆసక్తి కనబరిచేవారని అందుకే గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజింగ్ గా (గీతం) నెలకొల్పారని తెలిపారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొపెసర్ దయానంద సిద్ద మాట్లాడుతూ సైన్స్ విజ్ఞానానికి పెద్దపీట వేయాలనే డాక్టర్ మూర్తి ఆశయసాధనకోసం రూ 100 కోట్లరూపాలతో మూర్తి ప్రయోగశాలలు నెలకొల్పామని ఏటా ప్రతిభగల పరిశోధకులను గుర్తించి మూర్తి ఫెలోషిప్ లను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గీతం ప్రోస్ ఛాన్సలర్‌లు ప్రొఫెసర్ వై.గౌతమరావు, డాక్టర్ బి.గీతాంజలి పాల్గొన్నారు.

# వరదలు సంభవిస్తే ప్రాణ-ఆస్తి నష్టం సంభవించకుండా చర్యలు ఉండాలి

## వరదలు ముగిసేవరకు సెలవులు మంజూరి చేయొద్దు -వరద సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్



చింతూరు, జూన్ 03, ప్రభాతవార్త

పాడేరు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ బుధ వారం సాయంత్రం చింతూరు ఐటిడిఎలో నిర్వహించిన వరద సమీక్షా సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి,శబరి నదులకు వరదలు సంభవించి ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా గత అను భవాలను దృష్టిలో పెట్టుకోని ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.గతంలో గోదావరి,శబరి నదులకు వచ్చిన వరదలు,వరదలకు గురైన కుటుంబాలు,వారి ఏర్పాటుచేసిన ఫ్లడ్ షల్టర్లు తదితర అంశాలపై పిపిటి ద్వారా వరద సమీక్షా సమావేశానికి వచ్చిన అధికారులకు రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరియా వివరించారు.పిపిటి కార్యక్రమము తరువాత జిల్లా కలెక్టర్ వివిధ శాఖల వారిగా అధికారులను వరదలకు ముందు తీసుకోవలసిన చర్యలు, వారికి ఉన్న సమస్యలు వాటి పరిష్కారాలు వంటి అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు.ముఖ్యంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహార కొరత రాకుండా యంయల్‌స్ పాయింట్ల ద్వారా మొత్తం నాలుగు మండలాల్లో ఉన్న ముంపు గ్రామాలకు బఫర్ స్లాక్ తరలింపు,గోదావరికి ఏస్థాయిలో వరద వచ్చిన యంయల్‌స్ పాయింట్లు లేదా గోదాములు ముంపుకు గురి కాని ప్రాంతాల్లో భద్రపర్చుకోవటం వంటి అంశాలపై డిసియస్ఒ సి.శ్రీహరి తీసుకుంటున్న చర్యలను వివరించారు.నాలుగు మండలాల పరిధిలో అవసరమైన 1109 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తరలిస్తున్నట్టు వాటికి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకున్నట్టు ఆయన కలెక్టర్‌కు వివరించారు. వరదలు సంభవించిన తరువాత రహదారులతో పాటు దాదాపు నాలుగు మండ లాల్లోని సగభాగం నీటిమునుగుతుందని, కాబట్టి ముందస్తు చర్యలు అన్ని శాఖల నుంచి ఉండాలని కలెక్టర్ సూచించారు. వైద్యఆరోగ్యశాఖ వ్యాధులు నిర్మూలనకు తీసుకోనే చర్యలు,ఫ్లడ్ ప్రాయారిటి రోడ్లు, మంచినీరు,మర పడవలు, లాంచీల ఏర్పాట్లు,మంచినీరు, పశుగ్రాసం, పోలీసు సిబ్బంది, కమ్యూని కేషన్ వ్యవస్థ, ఫైర్ డిపార్టుమెంటు వంటి అన్ని శాఖలపై ఆయన క్షుణ్ణంగా అడిగితెల్సుకున్నారు.ఇలా సాయంత్రం నుండి రాత్రి వరకు వరద సమీక్షా సమావేశం కొనసాగింది. ముఖ్యంగా రెవెన్యూ అధికారులు, యంపిడివోలు,పంచాయితీ,వైద్యఆరోగ్యశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.వరదల సమయం ముగిసే వరకు ఎవరికి సెలవులు మంజూరు చేయవద్దని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో రంపచోడవరం యంయల్ఏ మిరియా శిరీషదేవి, జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట,సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్,ఓయస్‌డి మహేశ్వర్‌రెడ్డి చింతూరు ఐటిడిఎ పివో కావూరి చైతన్య,డియఫ్‌వో భవిత ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం, 4 జూలై, 2024




# ఉత్కంఠ పోరులో.. ఉత్తరాంధ్ర లయన్స్‌దే విజయం

- కొనసాగుతున్న ఏపిఎల్ సీజన్ -3 క్రికెట్ మ్యాచ్‌లు



9లో




నూతన కలెక్టర్ హరేంద్రప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ
విశాఖపట్నం, ప్రభాతవార్త



మధురవాడలోని విసిఏ- విడిసిఏ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఏపిఎల్ సీజన్ -3 క్రికెట్ మ్యాచ్‌ను వీక్షిస్తున్న కాయల వెంకట్ రెడ్డి, సూరారెడ్డి.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

# 8 నుంచి ఉచిత ఇసుక



9లో

- అమల్లోకి తేవాలని సిఎం చంద్రబాబు నిర్ణయం
- మంత్రి కొల్లు రవీంద్రకు ఆదేశాలు జారీ

# గాజువాకను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



9లో



నూతన సిపి శంఖబ్రత బాగ్చీను బుధవారం విశాఖ జోన్ చైర్మన్ శ్రీనాథ్ చిట్టూరి, పైడా కృష్ణప్రసాద్, ఈసి సభ్యుడు కెఆర్‌బి ప్రకాష్, మహిళా విభాగం చైర్‌పర్సన్ డాక్టర్ గీతా శ్రీకాంత్, హోటల్స్ అండ్ టూరిజం సబ్ కమిటీ చైర్మన్ ఎంవి పవన్ కార్తీక్‌తో కూడిన ఏపి ఛాంబర్స్ బృందం కలిసింది.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

# ది గ్రేట్ కమిషనర్

- స్వచ్ఛసర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకులు
- మాస్టర్ ప్లాన్ రహదారులకు రూపకల్పన
- వేగవంతంగా బీఆర్టీఎస్ కారిడార్ నిర్మాణం
- విధుల్లో అంకితభావం, అభివృద్ధిలో అలుపెరుగని పయనం



9లో



# విద్యార్థులకు స్కూల్ కిట్లు

- దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేత



9లో

# జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటా

- బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ హరేంద్రప్రసాద్



9లో




విజయవాడలో హోంమంత్రి అనితను బుధవారం ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

# 89,92 వార్డుల్లో కమిషనర్ పర్యటన



9లో

# నేడు స్వర్గీయ కొణిజేటి రోశయ్య 91వ జయంతి



విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త

మాజీ సిఎం కొణిజేటి రోశయ్య 91వ జయంతిని ఈనెల 4వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు పైడా సంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం ఆరు గంటలకు సిరిపురంలోని విఎంఆర్‌డి చిల్డ్రన్ థియేటర్లో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, గౌరవ అతిథిగా యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అతిథులుగా ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, కొణతాల రామకృష్ణ, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్‌బాబు, లలిత కుమారి, విశాఖ ఎంపీ శ్రీభరత్ హాజరవుతున్నారని - మిగతా 9లో

# చెప్పడం కాదు.. చేసి చూపిస్తా..!



9లో

- ప్రజలే నాకు కళ్లు, చెవులు
-7995095799 నెంబరే ఆయుధం
- అవినీతి, అన్యాయం, మోసాలపై ఫోన్ చేసి చెప్పండి
- రోజంతా ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటాం
- విశాఖలోని పరిస్థితులపై అధ్యయనం చేస్తున్నా
- వారం రోజుల్లో యాక్షన్ ప్లాన్ వెల్లడిస్తా
- ప్రభాతవార్తతో నూతన సిపి శంఖబ్రత బాగ్చీ

# అన్నను చంపిన తమ్ముళ్లు

- రెండో తారీఖున మిస్సింగ్ కేసు నమోదు- 20 కి.మీ దూరంలో మృతదేహం పూడ్చివేత
- రెండు రోజుల్లోనే కేసు ఛేదింపు - ఆస్తి తగాదాలే హత్యకు కారణం : సిఐ గఫూర్

8వ పేజీలో

# కంచరపాలెం హైవేపై ప్రమాదం

- తండ్రి దుర్మరణం.. కుమారునికి గాయాలు
- కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు
- కేసు నమోదు చేసిన పోలీసులు



9లో

# విశాఖ అభివృద్ధిలో ఎంవివిఎస్ మూర్తి పాత్ర

- టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ



విశాఖపట్నం,జూలై3, ప్రభాతవార్త:

విశాఖ అభివృద్ధిలో ఎంవివిఎస్ మూర్తి పాత్ర ఉందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండిబాబ్జి అన్నారు. లోక్‌సభ మాజీ సభ్యులు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్గీయ ఎమ్‌వివిఎస్ మూర్తి జయంతి సదర్భంగా బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి అధ్యక్షులు గండి బాబ్జి దక్షిణ నియోజవర్గం ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధిలో ఎంవిఎస్ పాత్రను - మిగతా 9లో

# ఏసిపిల బదిలీలు.. ఉత్తర్వులు జారీ

- నగర స్పెషల్ బ్రాంచ్ ఏసిపిగా కింజరాపు ప్రభాకర్



విశాఖక్రైమ్, ప్రభాతవార్త

రాష్ట్రంలో పని చేస్తున్న ఏసిపిలను బదిలీ చేస్తూ డిజిపి ద్వారకా తిరుమలరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరు డిటిసిలో ఉన్న కింజరాపు ప్రభాకర్‌ను విశాఖ స్పెషల్ బ్రాంచ్ ఏసిపిగా నియమించారు. విశాఖ ఎస్‌బిలో ఉన్న ఎం. శ్రీనివాసరావును అనకాపల్లి డిటిపికి బదిలీ అయ్యింది.

## మీ నాన్న... మాకు నాన్న లాంటి వాడే..

**ఆర్థిక సహాయం చేసి ఔదార్యం చాటుకున్న స్నేహితులు**



వి.ఆర్.పురం, జులై 03, ప్రభాతవార్త

చిన్ననాటి తమ స్నేహితుడి తండ్రి అనారోగ్యానికి గురై, మంచాన పడిఉన్నాడని తెలుసన్న పూర్వ విద్యార్థులు, మీ నాన్న... మాకు నాన్న లాంటి వాడే అంటు, ఆర్థిక సహాయం చేసి, తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. సోములగూడెం గ్రామానికి చెందిన ఆసు తమ్మయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బాధితుడి కుమారుడు రామక్రిష్ణ సున్నం వారిగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాల లో 2010–2011 సంవత్సరంలో 10.వ తరగతి చదువుకున్నాడు. రామక్రిష్ణ తండ్రి తమ్మయ్య ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న పూర్వ విద్యార్థులు, ప్రముఖ న్యాయవాది మడివి రవితేజ ఆధ్వర్యంలో బుధవారం సోముల గూడెం గ్రామం వెళ్లి, స్నేహితుడి తండ్రి తమ్మయ్య ను పరామర్శించిన ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులకు బాగులేకుంటేనే పట్టించుకోని ప్రభుద్దులున్న ఈ రోజుల్లో, స్నేహితుడి తండ్రికి బాగులేదని తెలుసుకొని,తమ ఔదార్యాన్ని చాటుకున్న యువకులు ఆదర్శపరులే.....

## రెజ్లింగ్‌లో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

పాడేరు, జులై 03, ప్రభాతవార్త



సౌత్ ఇండియా అండర్–23 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో తమిళనాడులో గత నెల 28, 29 తేదీల్లో రెజ్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పి.బుజ్జిబాబు, బిఏ ఫైనలియర్, జి.అశోక్ సెకండ్ బికాం, ఎం రమణ. సెకండ్ బిఏ ఈ ముగ్గురు విద్యార్థులు బ్రాంజ్ మెడలను సాధించారు. ఈ మెడలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ రసూల్ , సీనియర్ అధ్యాపకులు ఎన్ఎస్–ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఐక్యూ ఏసీ కో–ఆర్డినేటర్ పి కోటేశ్వరరావు ఫిజికల్ డైరెక్టర్ కె ప్రసాద్ నాయుడు కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## గంజాయి కేసులను సమీక్షించిన జిల్లా ఎస్పీ

**గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి**



అనకాపల్లి, జులై 03, ప్రభాతవార్త

గంజాయి అక్రమ రవాణా ఇతర డ్రగ్స్ నివారణకు 100 రోజుల ప్రత్యేక కార్యచరణ లో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గంజాయి కేసులను సమీక్షించి దర్యాప్తు అధికారులకు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సూచనలు చేశారు. ఆంధ్ర ఒడిషా బోర్డర్, ఏజెన్సీ ప్రాంతం నుండి రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన కేసులను సమీక్షించి దర్యాప్తు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దర్యాప్తు అధికారులు గంజాయి కేసులను ప్రత్యేక శ్రద్ధ వహించి నేరాభియోగ పత్రాలను సంబంధిత కోర్టులో నమోదు చేయాలని, కేసులలో పురోగతిపై పి.పి గారితో అనుసంధానంతో సదరు కేసులలో శిక్షలు పడేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్. అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్ లు లక్ష్మణ్ మూర్తి, గణేష్, కుమారస్వామి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీడర్ అంబెన్స్ డ్రైవర్లు సమస్యలు పరిష్కరించండి : సిఐటియు డిమాండ్

అరకులోయ, జులై 03, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో మారుమూల రోడ్డు సౌకర్యం లేని గ్రామాలోని ఎమర్జెన్సీ రోగులను ఫీడర్ అంబులెన్స్ ద్వారా తరలిస్తున్న డ్రైవర్లు సమస్యలు పరిష్కరించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మారుమూల రోడ్డు సౌకర్యం లేని గ్రామాల్లోని ఎమర్జెన్సీ రోగులను తరలించడానికి ఫీడర్ అంబులెన్స్ 2018 ఏర్పాటు చేశారన్నారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో 42 అంబులెన్స్ ఉన్నాయని, వీటిని నడుపుతున్న డ్రైవర్లు కు అతి తక్కువ వేతనాలతో పని భారంతో పనులు చేయిస్తున్నారని, పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 26000 చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు తెలిపితే జీవీకే సంస్థ అంబులెన్స్ డ్రైవర్ పట్ల అనుచితంగా వ్యవహరిస్తూ జీతాల్లో కోతల విధిస్తున్నారని తెలిపారు. తక్షణం వీరి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శంకర్రావు, కార్యదర్శి హేమంత్, నాయకులు గోవిందు, కామేష్, శ్రీనివాస్, మణికంత తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి : ముంచంగిపుట్టు ఎస్సై కే రవీంద్ర



ముంచంగిపుట్టు, జులై 03, ప్రభాతవార్త

మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా యువత వాటికి దూరంగా ఉండాలని అదేవిధంగా గంజాయి నాటు సారాల వంటి వాటితో యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని ముంచింగి పుట్టు ఎస్సై కే రవీంద్ర యువతకు సూచించారు. మండల కేంద్రం నుండి కుమడ గ్రామానికి వెళ్లే మార్గంలో దేగల పుట్టు జంక్షన్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణా అవుతుందనే సమాచారం మేరకు మండలంలో మారుమూల గ్రామాలకు కలిపే రహదారులపై ముంచంగిపుట్టు ఎస్సై కే రవీంద్ర గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఎప్పటికప్పుడు ఆయా రహదారుల ప్రాంతాల్లో వాహన తనిఖీలను ముమ్మరం చేస్తూ విస్తృతంగా తనిఖీలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ మన్యంలో గంజాయిని అక్రమ రవాణా చేసే స్మగ్లర్ల సమాచారం తమ వద్ద ఉందని వారు ఎక్కడ దాక్కున్న విడిచి పెట్టేది లేదని ఆయన హెచ్చరించారు.

## హిందూ ధర్మపరిరక్షణకు మనందరం కృషిచేద్దాం..

ఎస్.రాయవరం జులై 03, ప్రభాతవార్త



హిందూ ధర్మపరిరక్షణకు మనందరం కృషి చేద్దామని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా మహిళా కన్వీనర్ కలిగట్ల లలిత అన్నారు. బుధవారం ఉదయం తిమ్మాపురం అడ్డురోడ్డు శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో సమరసత సేవా ఫౌండేషన్ యస్ రాయవరం, నక్కపల్లి మండలాల విస్తృత స్థాయి సమావేశంను ఆమె ప్రారంభించారు. జూలై మాసంలో సభ్యులు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను ఆమె వివరించారు. ప్రతి నెల వచ్చే ఏకాదశి రోజున నగర సంకీర్తన, పౌర్ణమి రోజున సామూహిక హారతి కార్యక్రమం చేయాలని సూచించారు. మత మార్పిడి జరిగిన కుటుంబాలతో సత్సంబంధాలు కొనసాగించి, వారిని స్వధర్మంలోకి వచ్చేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. హిందూ ధర్మపరిరక్షణలో మనమంతా భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యస్ రాయవరం మండల కన్వీనర్ ముత్తా గోవిందరావు, జిల్లామహిళా సమన్వయ ప్రముఖ్ పోతు రంగారావు, పాయకరావుపేట ఖండ ధర్మప్రచారక్ కట్టా వీరబాబు, జిల్లా పరియోజన సహ కన్వీనర్ పిల్లి శ్రీరాములు, మండల సహ కన్వీనర్ బత్తుల వీరభూషణం, మహిళా కన్వీనర్ సుందరపు శ్రీదేవి,నక్కపల్లి మండల కన్వీనర్ శ్రీమంతుల సాంబమూర్తి,కో కన్వీనర్ బంగారిశివ, మహిళా కన్వీనర్ నాగలక్ష్మి, భజన సంఘం సభ్యులు నాగేశ్వరి, అప్పల నర్సమ్మ, ప్రసాదుల పార్వతి, కుమారి పాల్గొన్నారు.

## మత్స్యరాస బంగార్రాజు పార్థివ దేహానికి నివాళులర్పించిన పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

పాడేరు, జులై 03, ప్రభాతవార్త



పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు కుటుంబ సభ్యులైన మత్స్యరాస బంగార్రాజు (రిటైర్డ్ టీచర్) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మృతి చెందారు. ఈ మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే జి.మాడుగుల గ్రామంలో చేరుకుని బంగార్రాజు పార్థివ దేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు. శాసనసభ్యులతో పాటు మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు , వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జి.మాడుగుల మండల జెడ్పిటీసీ మత్స్య రాస వెంకటలక్ష్మి , మండల పార్టీ అధ్యక్షులు సుర్మని మత్స్యకొండం నాయుడు, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, సీనియర్ నాయకులు సెర్రెకి సోమలింగం, సిరిమా పండన్న , లోచలి వేణుబాబు, తదితరులు పాల్గొని బంగార్రాజు పార్థివ దేహాన్ని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు,

## జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఐటీడీపీఓను సన్మానించిన జమాల్



చింతూరు, జులై 03, ప్రభాతవార్త

చింతూరు కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాలా?న్ బుధవారం చింతూరు పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ దినేష కుమార్ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య లను itda సమావేశ మందిరంలో శాలువా కప్పి, మేమోంటో అందజేసి ఘనంగా సన్మానించారు.

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

మధురవాడ, జులై 03, ప్రభాతవార్త

ఈ నెల 5న శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మధురవాడ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి శివశక్తి నగర్ ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఆపరేషన్ జోన్ 3, ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు, తెలిపారు. మారికవలస JNNURM హౌసింగ్ కాలనీ, వై.ఎస్.ర్ కాలనీ, గాయత్రీ విద్య హాస్పిటల్, కార్పెంటర్స్ కాలనీ, వికలాంగుల కాలనీ,శివశక్తి నగర్ రోడ్, అయ్యప్పనగర్, శ్రీ లక్ష్మి నగర్, సద్గురుసాయి నాథ్ కాలనీ, గణేశనగర్ రోడ్, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అల్లూరి పార్కుకి... అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న



గొలుగొండ జులై 03, ప్రభాతవార్త

విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏ ఎల్ పురం విచ్చేస్తున్నారు. అల్లూరి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరవుతున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అడిగేర్ల అప్పలనాయుడు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి మండల పార్టీ ముఖ్య నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు విరివిగా హాజరుకావాలని ఈ సందర్భంగా కోరారు. ఉదయం 8 గంటలకే అయ్యన్న పార్కుకి చేరుకుంటారని తెలియజేశారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్‌ను అభినందించిన ప్రజాప్రతినిధులు

నక్కపల్లి, జులై 03,, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న శివ కుమార్ విశాఖపట్నం లో గల కిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం చేరిన ఇసరపు సత్యనారాయణ అనే వ్యక్తికి విశాఖ వెళ్లి పింఛన్ సొమ్ము అందించారు, ఇటువంటి సేవ అందించిన శివ కుమార్ ను వేంపాడు ఎంపీటీసీ కుంచే మధు,గ్రామ ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, గ్రామ పెద్దలు పల్లా రాంబాబు,కమ్మిళ శివరామకృష్ణన్ రాజు,కళ్ళేపల్లి వరహాలరాజు, వెంకటపతి రాజు,అయినంపూడి రవి,శ్రీను రాజు ,కాంధ్రకోట చిన్న అప్పన్న,గుడాల దావీదు,పిట్టా నాగేశ్వరరావు, గొడుగు చైతన్య,కమిడి బాబురావు,పల్లా నాగరాజు,వెంకట రమణ తదితరులు అభినందించారు.లి

## రాష్ట్ర స్థాయి గణిత ఫోరంలో గుంటపల్లి హైస్కూలు విద్యార్థుల ప్రతిభ

**గణిత ఉపాధ్యాయుడు షేక్ నాగూర్, హెచ్.ఎమ్. రామారావులను అభినందించిన జిల్లా విద్యాశాఖాధికారి ఎమ్.వెంకటలక్ష్మి**

నక్కపల్లి, జులై 03,, ప్రభాతవార్త



ఇటీవల రాష్ట్రస్థాయి గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలలో గుంటపల్లి హైస్కూలు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. గణిత ఉపాధ్యాయుడు షేక్ నాగూర్ పర్యవేక్షణలో చిన్నారులు పలు గణిత ప్రదర్శనలు చేపట్టారని రాష్ట్రస్థాయి లో మూడవ స్థానం సాధించడం గర్వకారణంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రామారావు అన్నారు. దీనిలో భాగంగా బుధవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి ఎమ్.వెంకటలక్ష్మి చేతులమీదుగా ఉపాధ్యాయులు షేక్ నాగూర్, రాంగోపాల్ రవి లను అభినందిస్తూ జ్ఞాపికను ఆమె అందజేశారు. అదేవిధంగా అందరు ఉపాధ్యాయులు కష్టపడిపనిచేసి అంకిత భావంతో చిన్నారులలో ప్రతిభను వెలికితీసేలా బోధన చేయాలని ఆమె పేర్కొన్నారు

## పూడికతీత పనులు వేగవంతం : జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు

భీమునిపట్నం జులై 03,ప్రభాతవార్త



జీవీఎంసీ ఒకటవ వార్డు తగరపువలస ఎల్లారమ్మ గుడి దారి శ్మశాన వాటిక వద్ద ఉన్న కల్వర్టు పూడిక తీత పనులను జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులు సచివాలయ సిబ్బంది వేగవంతం చేస్తున్నారని జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబావు తెలిపారు. పనులు సచివాలయం సిబ్బంది సత్యవతి , ప్రసాద్ , జిల్లా పార్లమెంటరీ యూత్ సెక్రెటరీ పిల్ల రాజేష్ , భీమిలి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పందిరి నాని బాబు, సీనియర్ నాయకులు పొట్నూరు శ్రీను, భీమిలి నియోజకవర్గ యూత్ ఆర్గనైజేషన్ సెక్రటరీ బంక ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## సేవలకు సత్కారం



మధురవాడ, జులై 03, ప్రభాతవార్త

ప్రజా ఆరోగ్య వేదిక, ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జాతీయ వైద్యుల రోజు సందర్భంగా డాక్టర్ వై వి ఎల్ నరసింహారావు, కేజీహెచ్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ రాధాకృష్ణన్ ,కేజీహెచ్ న్యూరో సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ప్రామెజీత్రే ,డాక్టర్ రామారావు, డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు, డాక్టర్ ఎన్ ఎస్ రాజు , డాక్టర్ ఉమ వైద్యులు లను ఘనంగా సన్మానించారు వైద్య సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇందులో డాక్టర్ నిహాల్ డాక్టర్ హారిక ప్రజా ఆరోగ్య వేదిక సభ్యులు శ్రీకాంత్, చంద్రమౌళి, శేషు కుమార్ మెడికల్ రిపలు తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య సమాజస్థాపనలో అందరూ భాగస్వామ్యం కావాలి

**జోన్-6లో చెత్త తరలింపుకు నూతన వాహనం - వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా**

గాజువాక, జులై 03, ప్రభాతవార్త



గాజువాక జీవీఎంసీ జోన్–6 పరిధిలో చెత్త తరలింపుకై ఏర్పాటు చేసిన కొత్త వాహనం(టిప్పర్)ను నియోజకవర్గ శాసన సభ్యుడు పల్లా శ్రీనివాసరావు జోనల్ కార్యాలయం వద్ద బుధవారం ప్రారంభించారు. జోనల్ కమిషనర్ బంటు సన్యాసి నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లా మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గ పరిధిలో శుభ్రతకు పెద్దపీట వేయాలని సూచించారు. ఆరోగ్య సమాజ స్థాపనలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ పరిధిలోని కార్పొరేటర్లు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండ్రుపల్లి జలపాతంలో ఆటో బోల్తా - పలువురికి గాయాలు



గూడెం కొత్తవీధి, జులై 03, ప్రభాతవార్త

మండలంలో కొండ్రుపల్లి జలపాతం వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడి పలువురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో కోటేశ్వరరావుకు కాలికి గాయం కాగా మిగతావారు స్వల్ప గాయాలు కావడంతో ప్రాణాపాయం తప్పిందని జలపాతాన్ని వీక్షించేందుకు వచ్చిన వారిగా స్థానికులు తెలిపారు.

## ఘనంగా సుందరపు సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

ఎలమంచిలి,జులై 03, ప్రభాతవార్త



జనసేన పార్టీ ఉత్తరాంధ్ర అధికార ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను ఎలమంచిలి జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు బొద్దపు శ్రీను,సర్పంచ్ ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, కూటమి నాయకులు పల్లా సత్యనారాయణ, కొటారు సాంబ, టిడిపి పట్టణ కార్యదర్శి ఆడారి రమణబాబు, పిట్టా శ్రీను, లవుడు లావరాజు, ఊటకూటి రమేష్, బొద్దపు రమణ, బాబురావు,చిట్టిబాబు, కొటారు నరేష్, గుర్రాల శేఖర్, కరణం రవి, పందురి శ్రీను, రామకృష్ణ, రమేష్ జన సైనికులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణ బందోబస్తుపై సీపీ ముందస్తు రివ్యూ సమావేశం

**- మార్గాలన్నీ కెమెరాలతో పర్యవేక్షించాలని ఆదేశం**

విశాఖ క్రైమ్, జులై 03, ప్రభాతవార్త



గిరి ప్రదక్షిణ మార్గాలన్నీ పూర్తి లైటింగ్ ఏర్పాటు చేయాలనీ, డ్రోన్ , బాడీ వార్న్ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించే విధముగా ఏర్పాట్లు చేయాలని నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి అధికారులను ఆదేశించారు . బుధవారం పోలీసు కమీషనర్ సమావేశమందిరంలో సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులతో ముందస్తు రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ నెల జూలై 20,21 వ తేదీలలో జరుగనున్న శ్రీ సింహాచలం లక్ష్మీ నరసింహ స్వామి గిరి ప్రదక్షిణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు . గతంలో జరిగిన పలు గిరి ప్రదక్షిణ బందోబస్తు ఏర్పాట్లను వీడియోల ద్వారా పరిశీలించారు, గిరిప్రదక్షిణ నిమిత్తం వచ్చే భక్తులతో పాటుగా నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఎక్కడా ట్రాఫిక్ స్తంభించి పోకుండా తగు ముందస్తు చర్యలపై చర్చించి పలు ఆదేశాలు జారీచేశారు. సముద్ర స్నానాలు చేయు భక్తులు ప్రమాదాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయు ఏర్పాట్లపై చరించారు. భక్తులకు క్యూలైన్లు వద్ద ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఎక్కడిక్కడ బారికేడ్ల ఏర్పాటుతో పాటుగా, గిరి ప్రదక్షిణ ప్రశాంతముగా,విజయవంతముగా నిర్వహించుటకు చేయవలసిన ఏర్పాట్లపై క్షుణ్ణంగా చర్చించారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కే.ఫక్కీరప్ప, ,డి.సి.పి–1(ఎల్ అండ్ ఓ) బి.లక్ష్మీ నారాయణ , నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు, సంబంధిత ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరు ఫైర్ స్టేషన్ అధికారిగా ఎ.వి,రమణ భాధ్యతల స్వీకరణ



పాడేరు, జులై 03, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు అగ్నిమాపక కేంద్రం అధికారిగా ఎవి రమణ బుధవారం భాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు విధులు నిర్వహించిన కెపీ నాయుడు పదవీ విరమణ చేయడం తో పాడేరు ఫైర్ స్టేషన్ అధికారిగా ఎవి రమణ ను ఆ శాఖ ఉన్నతాధికారులు నియమించటం తో విధుల్లో చేరారు.

## షీలానగర్ వెంకటేశ్వర కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పల్లాకు వినతి

గాజువాక, జులై 03, ప్రభాతవార్త



షీలానగర్ వెంకటేశ్వర కాలనీ వాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ కమిటీ సభ్యులైన వీరరాజు, పార్వతీశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. గాజువాక పార్టీ కార్యాలయంలో పల్లాను కలిసి సమస్యలను ఆయన దృష్టి కి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారని,అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కాలనీ సభ్యులు తెలిపారు. ఆనంతరం ఎమ్మెల్యేను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమం...సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం

**ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్**

గాజువాక, జులై 03, ప్రభాతవార్త



కార్మిక సంక్షేమం,సమస్యలు పరిష్కరించడంలో రాజీలేని పోరాటాలు చేస్తామని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు నేడు సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు వేతన సవరణ కోసం ఏడేళ్లగా ఎదురు చూస్తున్నారన్నారు. విశాఖ స్టీల్ప్లాంట్ను సెయిల్లో మెర్జ్ చేయాలని, అప్పుడే ప్లాంట్కు పూర్వ వైభవం వస్తుందన్నారు. యాజమాన్యం దుర్మార్గ ఆలోచనలు మాని ప్లాంట్ ప్రగతి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్లాంట్లో నెలకొన్న ప్రధాన సమస్యలు పరిష్క రించాలని, నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో డి.మోహన్, వై. శ్రీనివాస్, వైవీ.సుబ్బారావు, జీవీ.సుబ్బయ్య, గంట్యాడ గురుమూర్తి, వేణుబాబు, సత్యనారాయణ, గంగవరం గోపి పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై కలెక్టర్‌కి వినతి



ఎటపాక, జులై 03, ప్రభాతవార్త

గ్రామ సమస్యలపై అల్లూరి జిల్లా కలెక్టర్ కీ గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ వినతి పత్రం అందజేశారు. బుదవారం చింతూరు లో జిల్లా కలెక్టర్ కి వినతి ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లడుతూ రానున్న వరదల ద్రుష్ట్యా గన్నవరం పంచాయతీ లోనీ వరదలు సమయంలొ జరిగే ఇబ్బందులు గూర్చి వివరించారు. ముందస్తు గా నిత్యావసర సరుకులు ఆందుబాటులో ఉంచాలని. అలాగే ఈ నాలుగు మండలాలోని పోలవరం నిర్వాసితులను ప్రత్యేక ద్రుష్టి తో పరిగణనలోకి తీసుకుని , ఉపాధి హామీ కూలీల పని దినాలు 200వందల రోజులకు పెంచెలా చూడాలని, గన్నవరం పంచాయతీ లోని రోడ్లు డ్రెనేజీలు తదితర సమస్యలను కలెక్టరేట్ గారి ద్రుష్టి కి తీసుకెళ్ళరు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలు వీలయినంత వరకు సమస్లు పరిష్కారిస్తామని ,ఉపాధి హామీ కూలీల విషయమై పిడి తో చర్చించారు. తాము ఈ విషయం ఈ నాలుగు పోలవరం విలీన మండలాలనుపరిగణలోకి తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసి ,తమ వంతు క్రుషి చేస్తామని తెలిపారు.

## బయ్యవరంలో అక్రమ కట్టడంపై కసింకోట తాసిల్దార్‌కు ఫిర్యాదు

కసింకోట జులై 03, ప్రభాతవార్త



మండలంలోని బయ్యవరం గ్రామంలో గల గ్రామకంఠం చెరువుకు అనుకుని ఉన్న సర్వే నెంబరు 299లో గత ప్రభుత్వంలో బయ్యవరం కు చెందిన వైసీపీ నాయకుడు అక్రమంగా వ్యాపార సముదాయం నిర్మించాడని అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని బుధవారం కసింకోట తహసిల్దార్ ఎల్. మధుసూదన్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే బాబర్ మండల నాయకులు అప్పారావు గుమ్మాల మాణిక్యం సిద్ది రెడ్డి ప్రసాద్ గొల్లవిల్లి ప్రవీణ్ మహిళా నాయకురాలు సేవ వెంకటలక్ష్మి చామంతుల శ్రీను అలాగే జనసేన నాయకులు శెట్టిపల్లి అప్పలనాయుడు బలిజ చంటి గండిపోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు

## వరి విత్తనాలు పంపిణీ



గొలుగొండ జులై 03, ప్రభాతవార్త

కొత్త ఎల్లవరంలో రైతు భరోసా కేంద్రం వద్ద వరి విత్తనాల ను కంప్లీట్ కొల్లు రాంబాబు రైతులకు పంపిణీ చేశారు. అలాగే పాత మల్లంపేటలో నేను కావాలని నమ్మరు సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి వరి విత్తనాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాబురావు , గడ్డం నానాజీ మరియు నాయకులు ,రైతులు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంటు లు పాల్గొన్నారు.

## డయేరియాపై విద్యార్థులకు అవగాహన

దుంబ్రిగుడ రూరల్ జులై 03, ప్రభాతవార్త



మండలంలోని యండపల్లివలసలో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలలో బుధవారం డయేరియాపై విద్యార్థినులకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.మాడగడ పిహెచ్సి డాక్టర్ ధణేష్ మాట్లాడుతూ.కలుషిత తాగునీరు జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల వ్యక్తిగత శుభ్రత పాటించకపోవడం వల్ల డయేరియా సోతుందని తెలిపారు.కనుక ప్రతి ఒక్కరూ భోజనం చేసేటప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు.అలాగే ప్రతి ఒక్కరూ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని కోరారు.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో దోమ కాటుకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ భద్రయ్య హెల్త్ అసిస్టెంట్ వెంకటమణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తదితరులు ఉన్నారు.

## అన్నను చంపిన.. తమ్ముళ్లు (పెంపుడు తమ్ముళ్లు)

**రెండో తారీఖున మిస్సింగ్ కేసుగా కేసు నమోదు... ఆమె హత్య చేశామన్న నిందితులు...**

**ఆస్తి తగాదాలే హత్యకు కారణం,-సీఐ గఫూర్**

**20 కిలోమీటర్ల దూరంలో వి నిర్జీవ ప్రదేశంలో మృతదేహం పూడ్చివేత...**

**కేసు నమోదు చేసిన రెండు రోజుల్లోనే చేదించిన పోలీసులు....**



ఎలమంచిలి,జులై 03, ప్రభాతవార్త



మృతుడి ఫైల్‌ఫోటో

ఎలమంచిలి పట్టణంలో సోమవారం కుమారుడు తప్పిపోయాడు అంటూ తల్లి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు దర్యాప్తు కొనసాగించారు .ఈ కేసు పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును సాగించారు సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ ఆధ్వర్యంలో తప్పిపోయిన వ్యక్తి తులసి నగర్ భూలోకం మాంబ గుడి సమీపంలో నివాసం ఉంటున్నాడు. సిఐ గఫూర్ తన బృందంతో ఇంటిని పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీం ప్రత్యేక అన్నవాళ్ళు దొరుకుతాయని కోణంలో పరిశీలించారు అనుమానతలుగా ఇద్దరు వ్యక్తులను (మృతునికి వరుసకు తమ్ముళ్లుగా భావించేసాయి మనోజ్ కుమార్, రాజేష్) గుర్తించి వారిని విచారించగా తాము హత్య చేసినట్లు అంగీకరించి మృతదేహాన్ని పూడ్చిన ప్రదేశాన్ని పోలీసులకు చూపించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు బయటికి తీసుకొచ్చారు అనంతరం పంచినామా చేసి బంధువులకు అప్పగిం చారు. నందిత లిద్దరూ హత్య చేయబడిన వ్యక్తికి తమ్ముళ్లు. దీనిపై సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ విలేకరులతో మాట్లాడుతూ ఆస్తి తగాదాలే కారణంగా అన్నను చంపినట్లు , మృతుడు సున్నం సతీష్ కుమార్ (38)రెండో తారీఖున తల్లి కుమారుడు కనబడట్లేదంటూ ఫిర్యాదు చేశారని ఆ ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించామని దర్యాప్తులో భాగంగా మృతునికి తమ్ముడు మరొకరితో కలిపి హత్య చేసి మృతదేహాన్ని ఎస్ రాయవరం మండలం దార్లపూడి సమీపంలో గల పోలవరం కాలవ సమీపంలో పూడ్చివేశారని నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా క్లూస్ టీమ్ మరియు ఎస్ రాయవరం ఎమ్మార్వో సమక్షంలో మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా చేసి బంధువులకు అప్పగించి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తామని దీనిపై త్వరలోనే పూర్తి సమాచారం అందజేస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ తెలియజేశారు ఈ దర్యాప్తులో పట్టణ ఎస్సై పాపినాయుడు రూరల్ ఎస్సై సింహాచలం సర్కిల్ పోలీసులు పాల్గొన్నారు

## భార్య అదృశ్యంపై భర్త ఫిర్యాదు

విశాఖ క్రైమ్, జులై 03, ప్రభాతవార్త



కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వివాహిత అదృశ్యం అయ్యింది .పోలీసులు అందించిన వివరాల ప్రకారం, కంచరపాలెం మెట్టు, గాంధీనగర్ వద్ద నివాసముంటున్న కాకర మౌనిక(19) భర్త గోపాలస్వామితో నివాసం ఉంటున్నారు. గత నెల 29న ఆమె భర్త గోపాల స్వామి అతని సోదరిని సీతమ్మదారలోని మొబైల్ దుకాణం వద్ద దించి ఇంటికి వచ్చేసరికి ఆమె కనిపించలేదు. దీంతో భర్త గోపాలస్వామి భార్య కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువులు ఇళ్ల వద్ద వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీఐ ఎస్ భాస్కరరావు నేతృత్వంలో కంచరపాలెం మహిళా హెడ్ కానిస్టేబుల్ కృష్ణకుమారి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఉత్కంఠ పోరులో సత్తాచాటిన ఉత్తరాంధ్ర లయన్స్

**విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త**

ఏపీఎల్ మూడో సీజన్‌లో మూడోరోజు జరిగిన మ్యాచ్లో గోదావరి టైటాన్స్ పై ఉత్తరాంధ్ర లయన్స్ విజయం సాధించారు. గోదావరి టైటాన్స్‌మీద జరిగిన రెండవ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఉత్తరాంధ్ర లయన్స్ బౌలింగ్ తీసుకోగా, తొలుత బ్యాటింగ్ చేసిన టైటాన్స్ ఓపెనర్ కెప్టెన్ ఘనేశ్వర్ రెండు పరుగులకే వెనుదిరిగాడు. మరో ఓపెనర్ వంశీ (17), హేమంత్ (30) తోడవడంతో రెండో వికెట్‌కు 43 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.. పాండు రంగరాజు 10, సందీప్ 21, ఐదు వికెట్లకు 85పరుగులకు చేరగా, ప్రసాద్ 21, చిరంజీవి 11, శశికాంత్ 12, నీటౌట్, ఏడు వికెట్లకు 127పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఉత్తరాంధ్ర లయన్స్ 14 పరుగులకే కీలక మూడు వికెట్లను కోల్పోయింది తదుపరి రాహుల్ మూడు ఫోర్లు, ఒక సిక్స్, 33 బంతుల్లో 31 పరుగులు, సాత్విక్ ఒక సిక్స్ 33 బంతుల్లో నాలుగు సిక్స్‌లతో 26 బంతుల్లో 38 పరుగులు లయన్స్ గెలుపు కోసం చెలరేగిపోయారు. శ్రీనివాస్ 12 పరుగులు ధీరజ్ 22 పరుగులు చేశారు. చివరికి 19.5ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి ఉత్తరాంధ్ర లయన్స్ విజయం సాదించారు. ఏపీఎల్ గేమ్ చేంజార్‌గా సాత్విక్ బెందాళం, ఏసీఏ ప్లేయిర్ ఆఫ్ ద మ్యాచ్ పృధ్వీరాజ్ విజయాన్ని చేజిక్కింటుకున్నారు.

# విద్యార్థులకు స్కూల్ కిట్స్ పంపిణీ చేసిన వంశీకృష్ణ

**విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త**

31వ వార్డు పరిధిలో గల రమాదేవి బోనోజీరావు పాఠశాలలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ విద్యార్థులకు స్కూల్ కిట్స్‌ను అందజేశారు. స్కూల్ ప్రాంగణం పరిశీలించి స్కూల్ ఆవరణలో మొక్కను నాటారు. ఈసందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్ధి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని చిన్నతనం నుంచి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని చేరుకోవాలని అన్నారు. స్కూల్‌కు సంబంధించిన ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారని సందర్భంగా తెలిపారు. అనంతరం విద్యార్థులు పెట్టే భోజనాన్ని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల సంబందించిన ఉపాధ్యాయులు ఎంఈఓలు, స్థానిక కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# నేడు స్వర్గీయ కొణిజేటి రోశయ్య 91వ జయంతి

7వ పేజీ తరువాయి..

తెలిపారు. కార్యక్రమాన్ని వైస్ జెన్ అండ్ వైశ్య అసోసియేషన్స్ వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ విశాఖ పట్నంలోని అన్ని క్లబ్లు కలిపి నిర్వహణలో నూతనంగా గెలిచిన ఎమ్మెల్యేలు అందరికీ సన్మాన కార్యక్రమం ఉంటుందాన్నారు.ముందుగా మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు.

# జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటా



**విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని వారి అవసరాలను తీరుస్తానని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధ్ర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలు తనను ఎప్పుడైనా కలవొచ్చని అన్నారు. ఇప్పటి వరకు పలు విభాగాల్లో పలు స్థానాల్లో పని చేశానని, అన్ని వర్గాల వారి కష్టాలు సమస్యలు తెలుసని వాటి పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. విశాఖ జిల్లా నూతన కలెక్టర్‌గా ఎం ఎన్ హరేంధ్ర ప్రసాద్ బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో ఉదయం 10:11 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై స్పందించారు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన విశాఖ సర్వతోముఖాభివృద్ధికి అవిరళ కృషి చేస్తానని ఉద్ఘాటించారు. పర్యాటకంగా గుర్తింపు పొందిన ఈ ప్రాంతానికి మరింత గుర్తింపును తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా అర్బన్ ప్రాంతంలో ఉండే ప్రధాన సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తానని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తానని చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా అందరికీ సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని వైద్య పరమైన సేవలను మరింత విస్తృతం చేస్తానని, రాష్ట్రప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

**యువత నైపుణ్యానికి ఉపాధికి ప్రాధాన్యం**

రాష్ట్రంలో విశాఖపట్నానికి ఓ ప్రత్యేక ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ నగరాన్ని ఆర్థిక రాజధానిగా కూడా భావిస్తోందని గుర్తు చేశారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని యువతకు అన్ని అంశాల్లో నైపుణ్య శిక్షణ అందిస్తామని ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా అన్ని రకాల కంపెనీలు వచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఆర్థిక వాణిజ్య అంశాలే అజెండాగా కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగుతానని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అందరి సహకారంతో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా నూతన కలెక్టర్ ఎంఎన్ హరేంధ్రప్రసాద్ పేర్కొన్నారు.

**కలెక్టర్‌కు అధికారులు, ప్రముఖుల శుభాకాంక్షలు**

జిల్లా నూతన కలెక్టర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. తన ఛాంబర్లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఏడీసీ కెఎస్ విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్, విశాఖపట్నం ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ భీమిలి ఆర్డీవో భాస్కర్‌రెడ్డి కలెక్టరేట్ ఏవో దేవ్ ప్రసాద్, ఇతర విభాగాల సూపరింటెండెంట్లు, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు వైద్యాధికారులు తహశీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీసుశాఖకు చెందిన అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ఎంవివిఎస్ మూర్తి జయంతి వేడుకలు

7వ పేజీ తరువాయి..

మర్చిపోలేమని తెలిపారు. అధికారంలో ఉన్న లేకపోయినా... ఆయన ప్రజా సేవకే ప్రాధాన్యత ఇచ్చేవారని తెలిపారు. టిడిపికి ఆయన చేసిన సేవలు మర్చిపోలేమని టిడిపి కార్యకర్తలు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమరెడ్డి శ్రీనివాసరావు తదితర, నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

# కంచరపాలెం హైవేపై రోడ్డు ప్రమాదం

**విశాఖక్రైమ్ , ప్రభాతవార్త**

విశాఖను ప్రమాదరహిత నగరంగా తీర్చిదిద్దడానికి పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా కొందరి నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. తాజాగా నగరంలోని కంచరపాలెం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ బైక్ పై వెళ్తున్న తండ్రి దుర్మరణం చెందగా కుమారుడు గాయల పాలయ్యారు. స్థానిక జయభారత్ నగర్ బర్మా క్యాంప్‌లో నివాసముంటున్న యల్ల శ్రీను (50) సి పోర్టులో ప్రైవేట్ గా పనిచేస్తున్నాడు అతని కుమారుడు యల కళ్యాణ్ కుమార్ (22) సి పోర్టులో ప్రైవేట్ గా పనిచేస్తున్నాడు ఈ తరుణంలో బుధవారం ఉదయం సుమారు 11గంటల సమయంలో కుమార్తు శ్రీను ని అక్కయ్య పాలెం లోని ఆసీసుకు కంచరపాలెం నుంచి జాతీయ రహదారిపై మోటార్ బైక్‌పై వీరు బయలుదేరారు. కంచరపాలెం జంక్షన్ దాటిన తరువాత రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే తండ్రి శ్రీను మృతి చెందగా కుమారుడు కళ్యాణ్ గాయల పాలై కిందపడ్డాడు వెనుక నుంచి వేగంగా వస్తున్న ఆటో ఛ్యాన్ ఫ్రీ కోనడంతో ఈప్రమాదం జరిగినట్లు స్థానికులు చెప్తున్నారు. తండ్రి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. ప్రమాదంలో గాయాలపాలైన కాలు విరిగిన కళ్యాణ్ ని సీతమ్మధార ఎన్నారై ఆసుపత్రిలో చేర్పారు. మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ట్రాఫిక్ సిఐ ప్రసాద్ నేతృత్వంలో ఎయిర్పోర్ట్ ఎస్సై బాలాజీ రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గాజువాకను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చుదిద్దుతా

**గాజువాక, జూలై 3, ప్రభాతవార్త**

గాజువాకను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అందుకు సముగాభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర టీడీపా అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం గాజువాక జోనల్ కార్యాలయంలో వివిధ వార్డుల కార్పొరేటర్లు ఆయా శాఖల అధికారులతో ఆయన తొలిసారిగా సమీక్ష నిర్వహించారు. విద్యుత్ తాగునీరు పార్కులు డ్రైనేజ్ వ్యవస్థ క్రీడా మైదానాలు రోడ్లు తదితర అంశాలపై రెండున్నర గంటలు పాటు సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కొంతమంది అధికారుల వలన గాజువాకలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. శాఖలన్నింటినీ సమన్వయ పరచి అభివృద్ధి కార్యక్రమాలు దశల వారీగా చేపడతామని తెలిపారు. వ్యవస్థలన్నింటిని ప్రక్షాళన చేయడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు దశల వారీగా చేపడతామని తెలిపారు. వ్యవస్థలన్నింటిని ప్రక్షాళన చేయడం ద్వారా అభివృద్ధి పనుల్లో అన్ని మరింత గా మెరుగుపడుతుందన్నారు. అధికారులు అంకిత భావంతో పనిచేసి గాజువాక అభివృద్ధికి పాటు పడాలని ప్రజల సమస్యలను ఫిర్యాదులపై సత్వరమే స్పందించి అందుకు తగ్గ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజాకార్యక్రమాలపై నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవని అన్నారు. కార్పొరేటర్లు బొండా జగన్ పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు స్టాలిన్ రాజన రామారావు, భూపతిరాజు సుజాత, గాజువాక జోనల్‌కమిషనర్ బంటు సన్యాసి నాయుడు శ్రీలక్ష్మి యూసీడీ అధికారి రాము, తదితరులు పాల్గొన్నారు.

# ది గ్రేట్ జివిఎంసి కమిషనర్

**విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త**

విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాయిశ్రీకాంత్ గ్రేట్ అని అంటు ప్రజలు ఇటు ఉద్యోగులు ఏక కంఠంతో ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో సాధించిన మాస్టర్ ప్లాన్ రహదారులు అతి వేగంగా పుంజుకున్న బీఆర్టీఎస్ కారిడార్ నిర్మాణం పనులు ఆయన సమర్ధతకు దిక్చూచిగా మారాయి విధుల్లో అంకిత భావం అభివృద్ధిలో అలుపు ఎరుగని పయనం ఆయన నిజాయితీకి దర్పణంగా మారాయన్న కితాబు సర్వత్రా వినిపిస్తోంది బీచ్ రోడ్డును అందంగా తీర్చిదిద్దడం, పార్కులకు మెరుగులు దిద్దడం మురుగునీటిని శుద్ధి చేసి మంచినీటిగా మార్పు చేసే అనేక యూజీడీ ప్రాజెక్టులు కమిషనర్ హాయాంలో రూపుదిద్దుకున్నాయి ప్రధానంగా మలా ్కపురం పెందుర్తి ప్రాంతాల్లో సుమారు రూ. 850కోట్లతో ప్రతిష్టాత్మకంగా మురుగునీటిని శుద్ధి చేసి మంచినీటిగా మార్పు చేసే ప్రాజెక్టు పనులు రెండో దశకు చేరుకున్నాయి. అనేక సంస్కరణలు అమలు చేసి భారీగా ఆదాయం జీవీఎంసీ కి సమకూర్చారు క్షేత్ర స్థాయి పర్యటనలలో గుర్తించిన అనేక ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి సమృద్ధిగా విశాఖ ప్రజలకు సమకూర్చడంలో ఆయన పంథా కొత్త విధానాన్ని అమలయ్యేలా చేసిందని జీవీఎంసీ వర్గాలు ఎలుగెత్తి చాటుతున్నాయి సింహాచలం వరాహలక్ష్మినృషింహస్వామిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు సువిశాల రహదారి అందుబాటులోకి తెచ్చారు. అటల్ మిషన్ ఫర్ రెజావ్ నేషన్ అండ్ అర్బన్ ట్రాన ్స్ఫర్ మిషన్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు పూర్తి చేశారు. సింహాద్రినాదుడి చందనోత్సవంతో పాటు అన్ని ఉత ్సవాల్లోనూ జీవీఎంసీ తరుపున కమిషనర్ గా భక్తులకు విశేష సదుపాయాలు కల్పించారు. గత ఏడాది గిరి ప్రదక్షిణ విజయవంతానికి కమిషనర్ చక్కని రహదారులు సిద్ధం చేసి మంచినీరు మురుగుదొడ్ల వీధి దీపాలు ఏర్పాటు చేసి భక్తులు మన్ననలు పొందారు. భక్ు లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సింహాచలం కారిడార్ను ఇప్పటికే చాలా వరకు అందుబాటులోకి తెచ్చారు. త్వరలోనే ఈ 5కారిడార్ పూర్తి స్థాయిలో అందుబాటులో కి రానుంది విశాఖ అనకాపల్లి రహదారలు నిర్మాణంతోపాటు బీచ్ రోడ్డును అందంగా తీర్చిదిద్దడం మురుగునీటిని శుద్ధి చేసి మంచినీటిగా మార్పు చేసే అనేక యూజీడీ ప్రాజెక్టులు ఈ కమిషనర్ హాయాంలో చేపట్టినవే ప్రధానంగా మల్కాపురం పెందుర్తి ప్రాంతాల్లో సుమారు రూ. 850 కోట్లతో ప్రతిష్టాత్మకంగా మురుగునీటిని శుద్ధి చేసి మంచినీటిగా మార్చే ప్రాజెక్ు పనులు రెండు దశల్లో పూర్తి చేయిస్తున్నారు. ప్రతి సోమవారం సైకిల్‌పెయిన్ తన విధులకు హాజరయ్యే శ్రీకాంత్ యంత్రాంగం వీధులో నిజాయితీగా ఉండేలా అవినీతి రహితంగా ఆదర్శంగా తానుండి అందరూ ఉండేలా ఆచరించి చూపిన ఆదర్శ అధికారిగా నిలిచిన కమిషనర్ మా అధికారి అని ప్రతి ఉద్యోగి గర్వంగా చెప్పుకుంటున్నారంటే కమిషనర్ గ్రేట్ కదా అని అందరూ అనుకుంటున్న గొప్ప మాట.

# చెప్పడం కాదు..చేసి చూపిస్తా...!

**విశాఖక్రైమ్, ప్రభాతవార్త**

విశాఖ నగర ప్రజలకు 7995095799 నెంబరనే ఆయుదాన్ని ఇచ్చానని అవినీతి అన్యాయం మోసాలపై ఫిర్యాదు లేదా సమాచారం అందిస్తే పోలీస్ పరమైన చర్యలు తీసికోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి అనానరు బుధవారం ఉదయం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ విశాఖలోని పరిస్దితిలుపై అధ్యానం చేస్తున్నానని అన్నారు. క్షేత్రస్దాయిలో అన్ని విభాగాల్లో పరిస్దితులను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తానని సీపీ అన్నారు రోజంతా ప్రజ సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటానన్నారు. ఉదయం 6గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు ప్రజలు తాను వెల్లడించిన ఫోన్ నెంబర్‌కి కాల్ చేసి సమస్యలను తెలియజేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు భయంతో బయటకు రాని వారు ధైర్యం తెచ్చుకొని గంజాయి ఇతర సమస ్యలపై ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. విశాఖలో తాను ఎప్పుడూ పనిచేయకపోవడంతో ఇక్కడది పరిస్థితులపై అవగాహన లేదన్నా రు. కావున ప్రజలే తనకుకళ్ళు చెవులు అని ఎక్కడ ఏం జరిగినా ప్రజలే సమాచారం అందజేస్తున్నారని సీపీ అన్నారు. విశాఖలోని గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలనకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తానని చెప్పారు. రౌడీ కార్యకలాపాలపై స్పెసల్ ఫోకస్ పైటెనున్నట్లు చెప్పారు. రౌడీలు జైల్లో గానీ లేదా నగరానికి దూరంగా గానీ ఉండాలన్నారు. ప్రజలు జీవించడానికి భద్రతతో కూడిన ప్రశాంత వాతారణానిన కల్పించడమే పోలీసుల పని అన్నారు. ఆ దిశగా విశాఖలోని శాంతి భద్రతలను పరిరక్షించి నేరాలను నియంత్రిస్తూనే తాను రోజంతా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# 89, 92 వార్డులలో జీవీఎంసీ కమిషనర్ పర్యటన

**విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త**

విశాఖపట్నం నగరపాలక సంస్థ 8వ జోన్ 89, 92వ వార్డుల పరిధిలోని కొత్తపాలెం లోని ఎర్ర చెరువు గోపాలపట్నం ప్రాధమిక ఉన్నత పాఠశాల, తదితర ప్రాంతాలలో జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పిజివిఆర్ నాయుడు జివిఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. ముందుగా కమిషనర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గోపలపట్నం ప్రాధమిక ఉన్నత పాఠశాలలో మహాత్మా గాందీ విగ్రహానికి పూలమాల వేసి ఈసందర్భంగా గోపాలపట్నం హైస్కూల్ స్వర్ణోత్సవాలు జరుపుకున్న పురాతనమైన స్కూల్ అని ఇక్కడ నుంచి ఎంతోమంది క్రీడాకారులు జాతీయస్థాయిలో పలు క్రీడల్లో రాణించారని తెలిపారు. ఈస్కూల్లో ఉన్న క్రీడామైదానంలో లైటింగ్‌తో కూడిన వాకింగ్ ట్రాక్, స్కేటింగ్ రింక , వంద మీటర్ల క్రీడా మైదానం మొదలైనవి అబివృద్ధి చేయాలని శాసనసభ్యులు కమిషనర్‌ను కోరగా కమిషనర్ స్పందిస్తూ పరిశీలిస్తామన్నారు. అనంతరం 89వ వార్డు లో గల కొత్తపాలెం ఎర్ర చెరువు ను వారు సందర్శించారు. ఈసందర్బంగా శాసనసభ్యులు ఎర్ర చెరువలో పూడికలు తొలగించి చెరువును అభివృద్ధి చేయాలని తెలపగా కమిషనర్ పరిశీలించి చర్యలు చేపడతామని శాసనసభ్యులకు హామీ ఇచ్చారు. ఈపర్యటనలో జివిఎంసీ అదనపు కమిషనర్ డా. నరేష్‌కుమార్, జోనల్ కమిషనర్ హేమావతి పర్యవేక్షక ఇంజనీర్లు కేవీఎన్ వి, రామ్‌మోహన్‌రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు రత్నాకర్ ఏడుకొండలు, ఏడిహెచ్ సురేష్ ఏసీపీ రఘునాధరావు, తదితరులు పాల్గొన్నారు.

# 8 నుంచి ఇసుక ఉచితం

**విశాఖపట్నం,జూలై3, ప్రభాతవార్త**

ప్రజలకు మేలు చేయడమే తమ ముందున్న తక్షణ కర్తవ్యమని రాష్ట్రమైన్స్, భూగర్భ,ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇసుకను ఆదాయ వనరుగా భావించి పేదల ప్రజల నోట్లో మట్టికొట్టిందని మరో వైపు నాయకులతో ఇసుక దందాను ప్రోత్సహించిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రజలకు ఇసుకను ఉచితంగా అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయించారని ఆమేరకు విధి విధానాలను రూపొందించి త్వరలోనే నిర్ణయం వెలువరుస్తాం అని తెలిపారు. జగన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రంలో నిర్మాణ రంగం పూర్తిగా కుదేలైందని ఇసుక మొత్తన్ని పీల్చి పిప్పి చేసి పేదల పొట్ట కొట్టాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేదవానికి ఇసుక అందుబాటులో ఉంచి నిర్మాణ రంగానికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అందుకు తగ్గట్లుగా రాష్ట్రంలోని ఇసుక రీచుల్లో ఇసుక అందుబాటులో ఉంచుతామని నూతన పాలసీని జిల్లాల్లో కలెక్టర్లు మానిటర్ చేస్తున్నారని జగన్‌రెడ్డి ప్రభుత్వంలో భవన నిర్మాణరంగం కుదేలైందని తెలిపారు.దీని పై ఆధారపడిన కార్మికులందరు రోడ్లుపై పడ్డారని వారి యాచించే దుస్థితికి తీసుకువచ్చారని ఆయన తెలియజేశారు. వచ్చే మూడు నెలల్లో కోటి టన్నులకు పైగా ఇసుక అవసరం ఉంటుందని అంచనా అందుకు సంబంధించిన అనుమతులు కూడా ఆయిపోయాయని పేర్కొన్నారు. గత పాలకులు అనుమతులత సంబంధం లేకుండా తోడుకున్నారని కేంద్రం, ఎన్జీటీ నుండి మొట్టికాయలు వేసినా పట్టించుకోలేదని ప్రస్తుతశాఖలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించడానికి 15 రోజులకు పైగా సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాంతంలో కూడా ఇసుక లోటు అనే మాట వినబడదూడదన్నదే మా ధ్యేయం అని అందుకు అనుగుణంగా అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఎవరైనా బ్లాక్ మార్కెట్ వ్యాప్తి చేయాలని చూస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనధికారిక ఇసుక రీచ్‌లను అదుపులోకి తీసుకుని ఉచిత ఇసుక పాలసీని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని గతంలోనే తెలుగుదేశం ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తే జగన్‌రెడ్డి ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకున్నారని ఇసుక కుంభకోణంలో దొంగలకు శిక్షతప్పదని ఆయనహెచ్చరించారు. సాంకేతికంగా ఎదురవుతున్న సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ఎక్కువ సమయం పడుతుందని వర్షాకాలంలో రీచుల్లో ఇసుక త్వకాలకు అవకాశం ఉండదని రికార్డులన్నీ తనిఖీ చేసి ఒక్కొక్కదన్ని కరెక్ట్ చేసుకుంటూ ముందకెళ్తాం అని ఆయన తెలియజేశారు. టోల్ ఫ్రీ సెంటర్ ఏర్పాటు చేసి కలెక్టర్ ఆధ్వర్యంలో ఇసుక రవాణా సక్రమంగా జరిగేలా చేస్తామని స్పష్టం చేశారు.

# గణిత ఉపాధ్యాయురాలుకి సత్కారం

**నక్కపల్లి, జులై 03,, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ గణిత ఫారం నిర్వహించిన సర్వేలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో మొదటి బహుమతి పొందిన గణిత ఉపాధ్యాయుని కే. స్వర్ణ గౌరీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేపు పోలవరం. స్వర్ణ గౌరీ ని అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారిని వెంకట లక్ష్మమ్మ సత్కరించారు. మొదటి బహుమతి రావడం పట్ల ఎస్. రాయవరం మండలం పి ఆర్ టి యు అధ్యక్షులు వీరభద్ర , ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, సమన్వయకర్త సత్యనారాయణ, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లా శ్రీనివాస్ , వివిధ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వర్ణ గౌరీ సేవలు విద్యార్థులకు సమాజానికి ఎంతో అవసరమని జిల్లా పిఆర్టియు అధ్యక్షులు గోపీనాథ్ తెలియజేశారు.



**సింహాచలం అప్పన్నను టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీనివాస్‌మూర్తి స్వాగతం పలికారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. సింహాచలం, ప్రభాతవార్త**

# బేటీ బచావో - బేటీ పడావోపై అవగాహన సదస్సు



**గాజువాక, జులై 03, ప్రభాతవార్త**

గాజువాక పాతకర్నవానిపాలెం రామాలయం ఎదురుగా గల అంగన్ వాడీ కేంద్రంలో టీచర్ పూర్ణా ఆధ్వర్యంలో బుధవారం బేటీ బచావో ....బేటీ పడావో అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్య అతిధిగా బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ 2015 జనవరి ఇరవై రెండో తేదీన ప్రవేశ పెట్టిన బేటీ బచావో బేటీ పడావో పథకం ద్వారా ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో బాలింతలకు పౌష్టికాహారం పిల్లలకు పాలు గుడ్లు దుస్తులు పుస్తకాలు బ్యాగులు ఉచితంగా అందజేస్తున్నారని అన్నారు. ఆడపిల్ల పుడితే ఐదు వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇస్తున్నామని అన్నారు. కళాకారుల ద్వారా కళాజాత కార్యక్రమం ప్రతి అంగన్ వాడీ కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సిరసపల్లి అప్పారావు అంగన్ వాడీ టీచర్ పూర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం - కేఎన్ఆర్

**గాజువాక, జులై 03, ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డు భేల్ యూనియన్ కార్యాలయ ప్రాంగణంలో ,శీలానగర్ శ్రీ లలితాదేవి ఆలయ ప్రాంగణంలో బుధవారం వార్డు అధ్యక్షులు బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద మొక్క నాటుదాం కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. పూల మొక్కలు, జామ,నేరేడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కానూరు.అప్పలరాజు ,భేల్ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు బాబూరావు , ఉపాధ్యక్షులు దేముడు ,సీనియర్ నాయకులు నాగేంద్ర ,68వ వార్డు అధ్యక్షులు ఇందల అప్పారావు ,శ్రీరామమూర్తి,రాజాసింగ్,తదితరులు పాల్గొన్నారు.

# పసుపులో ఆదాయం పెంచేందుకు ప్రత్యేక చర్యలు : రైతు సాధికార సంస్థ జిల్లా మేనేజర్ భాస్కరరావు

**పాడేరు, జులై 03, ప్రభాతవార్త**

ఏజెన్సీలో ఆదివాసీలు సాగు చేస్తున్న పసుపు పంటలో ఆదాయం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నట్టు రైతు సాధికార సంస్థ జిల్లా మేనేజరు ఎల్.భాస్కరావు పేర్కొన్నారు. ఈ మిర్చా ప్రాజెక్టులో భాగంగా ఉద్యానశాఖ, డిజిటల్ గ్రీన్ సంస్థల ఆధ్వర్యంలో పసుపు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై సిద్ధం చేసిన వీడియోలను రైతులకు అందించేందుకు హుకుంపేట మండల కేంద్రంలో మంగళవారం వ్యవసాయ, ఉద్యానశాఖల సిబ్బంది, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త పీబీ ప్రదీప్,కేవీకే శాస్త్రవేత్త సత్తిబాబు,వ్యవసాయశాఖ అధికారి విజయలక్ష్మి,స్పైసెస్ బోర్డు ప్రతినిధి కల్యాణి,కేవీకే ప్రోగ్రాం అధికారి రాజ్ కుమార్, ఉద్యాన అధికారులు ప్రియాంక, శరణ్య, మాధవి,డిజిటల్ గ్రీన్ ప్రతినిధి శ్రీకాంత్ తదితరులు రైతులకు అవగాహన కల్పించారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా



**అనకాపల్లి, జులై 03, ప్రభాతవార్త**

మద్యం తాగి వాహనాలు నడిపిన 28 మందికి రూ.10,000/- చొప్పున రూ.2,80,000/- రూ. జరిమానా ఎం. ఎం. కోర్టు విధించింది. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్-డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు సూచనల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 28 మంది పట్టుబడ్డారు. వీరిని అనకాపల్లి, 13వ ఎం.ఎం కోర్టులో బుధవారం ప్రవేశపెట్టగా జడ్జ్ బి.వి.విజయలక్ష్మి వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున మొత్తం రూ.2,80,000/- జరిమానా విధించడం జరిగింది. అనకాపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ ద్విచక్ర వాహనదారుల పై 21 కేసు నమోదు చేసి, రూ.9,335/- జరిమానా అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులు విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ పైడపునాయుడు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందని కౌన్సిలింగ్ చేశారు. మద్యం సేవించిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10,000/- జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చని అన్నారు. రెండవ సారి నేరం చేస్తే రూ.15,000/- లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని కావున వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా, రహదారి నిబంధనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని కోరారు.

# నేడు మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు పర్యటన

**వి.ఆర్.పురం, జులై 03, ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయుడు, మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు, నేడు వి.ఆర్.పురం మండలం రేఖపల్లిలో పర్యటించనున్నారు. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్,ఖమ్మం జిల్లాలో ఉన్న వి.ఆర్.పురం మండలంతో, జలగం కుటుంభానికి విడదీయని బంధం ఉంది. మండల ప్రజలతో జలగం కుటుంభానికి ఉన్న ఆప్యాయత దృష్ట్యా, తమ తండ్రి జలగం వెంగళరావు పేరిట నిర్వహిస్తున్న ట్రస్ట్ ద్వారా గిరిజనులకు విద్యుత్ మోటార్లు అందించే విషయమై, ప్రసాద్ రావు వి.ఆర్.పురం పర్యటనకు వస్తున్నట్లు అతని సన్నిహితులు చెప్తున్నారు.

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల చిత్ర పటాలకు వికలాంగుల పాలాభిషేకం



**వి.ఆర్.పురం, జులై 03, ప్రభాతవార్త**

మండలంలోని ఒడ్డిగూడెం గ్రామంలో, బుధవారం వికలాంగులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల చిత్ర పటాలను పాలాభిషేకం చేశారు. వికలాంగులు బొడ్డు రవి, పెట్టా హరినాద్, ముత్యాల శ్రీనివాస్, బొర్రా సాయి, బాగుల శంకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావు, టిడిపి నేతలు బొర్రా నరేష్, బొర్రా నరసింహా రావు, ముత్యాల చంద్రశేఖర్ రావు, ముత్యాల సిద్దార్థ (సిద్దు),ముత్యాల రమేష్ తదితర నాయకులు, కార్యాకర్తలు, అభిమానులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి 10 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషనకు అవకాశం

**అరకులోయ, జులై 03, ప్రభాతవార్త**



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి ఈనెల 10వ తేదీ వరకు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ కు అవకాశం ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ, బీకాం ,బీఎస్సీ గ్రూపులకు సంబంధించి 360 సీట్లు ఉన్నాయన్నారు. వీటి ఆన్లైన్ లో ప్రవేశాలకు ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్లు జారీ చేసినట్లు తెలిపారు. ఈనెల రెండో తేదీ నుంచి జూలై 10 వరకు విద్యార్థులు ఆన్లైన్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.. ఈనెల 11 నుంచి ఆప్షన్లు ఎంపికకు అవకాశం కల్పిస్తారని చెప్పారు. 20 నుండి 22వ తేదీలోగా సీట్లు పొందిన విద్యార్థులు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులకు ఈ ఏడది కొత్త కోర్సులు సీట్లు పెంచారని కళాశాలలో జెకెసి, ఎన్ఎస్ఎస్, ,లైబ్రరీ ,ల్యాబ్స్ ,యోగ క్రీడలు ఉన్నాయని, విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు.

# వర్షాకాలంలో వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కిలగాడ పీహెచ్ సీ వైద్యాధికారి రమేష్



**ముంచంగిపుట్టు, జులై 03, ప్రభాతవార్త**

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వలన ప్రబలే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కిలగడ వైద్యాధికారి రమేష్ ప్రజలకు సూచించారు. మండలంలో గల దారెల పంచాయతీ కేంద్రంలో గల సబ్ సెంటర్లో బుధవారం కిలగాడ పీహెచ్ సీ వైద్యాధికారి, వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి తులసి రత్నం, ఏఎన్ఎం కాంతమ్మ రాజేశ్వరి , డీఈవో కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.2.50 కోట్లతో వంజంగికి బీటీ రోడ్ నిర్మాణం

**ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్:**

**పాడేరు, జులై 03, ప్రభాతవార్త**



ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి హిల్స్ కు రూ. రెండు కోట్ల 50 లక్షలతో 3.5 కిలోమీటర్ల తారు రోడ్డు మంజూరు చేశామని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి .అభిషేక్ వెల్లడించారు. బుధవారం అధికారులతో కలిసి వంజంగి హిల్స్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పీ ఓ అభిషేక్ మాట్లాడుతూ వంజంగి నుండి కల్లాల బయలు వరకు తారు రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు. రానున్న ఆరు నెలల్లో రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారుల ఆదేశించారు. పర్యావరణానికి హాని కలవకుండా వ్యూ పాయింట్ వద్ద రైలింగ్ నిర్మించాలని చెప్పారు. పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండేలా నీటి సదుపాయంతో కంటైనర్ టాయిలెట్లు నిర్మించాలని స్పష్టం చేశారు. నిర్మాణంలో పటిష్టమైన నాణ్యతల పాటించి నిర్దిష్టమైన గడువులోగా రోడ్డు పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డివిఆర్ఎం రాజు, డి. ఈ. అనుదీప్, ఎంపీడీవో సాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

# ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు ఉన్నట్టా లేనట్టా?



సాలూరు, జూలై 3 ప్రభాతవార్త :

సాలూరు మండలం కురుకూట్టి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మలేరియా జ్వరాలతో పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ డిఎంఅండ్‌హెచ ఒ డాక్టర్ శివకుమార్ ఆసుపత్రికి వెళ్ళి విద్యార్థులను పరామర్శించారు. అక్కడ ఉన్న వార్డెన్ రోజారాణితో ఇంత మందికి జ్వరాలు వచ్చినప్పుడు దగ్గరలో ఉన్న పిహెచ్‌సిలో మందులు సౌకర్యాలు ఉండగా సాలూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా ఇవి సాధారణ జ్వరాలని బుధవారం ఉదయం హాస్టల్ విద్యార్థులు డిశ్చార్జ్ అయ్యారని వార్డెన్ రోజారాణి తెలిపారు. మరి ఈ మాత్రం దానికి ఏరియా ఆసుపత్రికి విద్యార్థులను తీసుకొచ్చి చికిత్స చేయడం సమయం వృధా చేయడం ఏమిటో అర్థం కాలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇంతకీ నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అవసరమైన మందులు ఉన్నట్టా లేనట్టా నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

బాడంగి, జూలై 3 ప్రభాతవార్త :



రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్టూడెంట్స్ కిట్లు పంపణీ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు దేశ భవిష్యత్ ప్రపంచ నలుదిశాల ప్రతిష్ట చేసి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేయడం తన అదృష్టమన్నారు. బాడంగి హైస్కూల్‌కు ఇంతటి ఘన చరిత్ర ఉందని ఇప్పుడే తెలిసిందన్నారు, ఇంతటి విశాలమైన స్థలాన్ని దానం చేసిన దేవరపల్లి సన్యాసిరావును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు, జడ్పీటీసీ పెద్దింటి రామారావు, ఎంపిపి బోగి లక్ష్మి, మండల వైస్ బాస్కరరావు, స్థానిక ఎంపిటిసి దేవరపలి శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొట్యాడ-కిర్ల మీదుగా బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జూలై 3 ప్రభాతవార్త :



ఎస్.కోట నియోజకవర్గంలో జామి మండలం కిర్ల గ్రామంలో ఎస్.కోట నుంచి కొటా ్యడ కిర్ల గ్రామాల మీదుగా విజయనగరం వెళ్లే ఆర్టీసీ బస్సును బుధవారం ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీని గ పదేళ్ళుగా వైసీపీ ప్రభుత్వం బ్రష్టు పట్టించిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలకి విచ్చేసినప్పుడు గ్రామస్తులందరూ బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందని గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎస్‌కోట ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్ మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో జామి మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి వర్రి రమణ, మాజీ జడ్పీటీసీ బండారు పెదబాబు, ఎల్‌కోట మండల మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి వ్యాసరచన పోటీలు

బలిజిపేట, జూలై 3 ప్రభాతవార్త :



విద్యాశాఖ అమలు చేస్తున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి వ్యాసరచన పోటీలు విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం బలిజిపేట జిల్లా పరషత్ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజిపేట మండల విద్యాశాఖాధికారి సామాల సింహచలం మాట్లాడుతూ వ్యాసరచన పోటీలు వల్ల విద్యారు ్థలో నైపుణ్యత శక్తి అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ పోటీల్లో ఎం.లిఖిత ప్రథమ, జి.హేమంత్ ద్వితీయ, కె.స్రవంతి తృతీయ స్థానాలు సాదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక హైస్కూల్ హెచ్‌ఎం పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలి



రామభద్రపురం, జూలై 3 ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీలను బలపేతం చేసే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం దృష్టి సారించాలని జిల్లా సర్పంచ్‌ల సంఘం అద్యక్షుడు మజ్జి రాంబాబు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ నిధులు లేమి గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయిపోయాయని గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం చేయలేకపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2023-24లో ఆర్థిక సంఘ కింద రెండో క్వార్టర్ నిధులు విడుదల చేయలేదని గత ప్రభుత్వ హయాంలో కేంద్రం నుంచి నిధులు విడుదలైన ఆ నిధులు నేరుగా మళ్ళించారని తెలిపారు. గ్రామ పంచాయతీలో ఎదుర్కొంటున్న సమస్యలపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్‌కు ఒక మెమోరాండాన్ని పంచాయతీ సర్పంచ్ కలిసి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసాపురం సర్పంచ్ కోట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయ నిర్మాణానికి దాతలు వితరణ

చీపురుపల్లి, జూలై 3 ప్రభాతవార్త :



చీపురుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప ఆలయం నిర్మాణం నిమిత్తం చీపురుపల్లిలోని కొత్త గవిడివీధికి చెందిన శ్రీ ఎర్నేని నానిబాబు, రాణిశ్రీ కుటుంబ సభ్యులు అయ్యప్ప ఆలయ నిర్మాణానికి 75 వేల రూపాయలు విలువ చేసే ఇసుకను వితరణ అందజేశారు. అలాగే చీపురుపల్లి మండలం వంగపల్లి పేటకు చెందిన వెల్లి అప్పలనాయుడు అయ్యప్ప ఆలయ నిర్మాణానికి యాభై వేలు రూపాయలు వితరణ ఇచ్చారు. ఆలయట్రస్టీ బర్డు మెంబర్స్ అప్పికొండ ఆదిబాబు, ఎస్.వి.జి.శ్రీనివాసరావు, గంట్యాడ విష్ణుమూర్తి, దాసరి రవిశంకర్, దిలీప్‌కుమార్ తదితరులు శ్లాబ్ నిమిత్తం ఇసును ఇస్తామన్నారు.

# గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించాలి

దత్తిరాజేరు, జూలై 3 ప్రభాతవార్త :



మండలంలోని అన్నీ రెవెన్యూ గ్రామాల్లోని రెవెన్యూ వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లో ఉన్న కౌలు రైతులను గుర్తించాలని వ్యవసాయ ఉప సంచాలకులు మహారాజన్, తహశీల్దార్ సుదర్శనరావులు అన్నారు. మండల కేంద్రమైన రైతుభరోసా కేంద్రంలో విఆర్‌ఒలు, విఎఎలతో కౌలు రైతులు కార్డులపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మహరాజన్ మాట్లాడుతూ పదోతేదీలోపు గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించి పిఆర్‌సి కార్డలను మంజూరు చేసి బ్యాంకు రుణాలు ఇప్పించాలన్నారు. సిసిఆర్సీ కావాల్సిన రైతులు భూమి యజమాని ఎస్.బి, కౌలుదారుని ఆదార్‌కార్డు తీసుకుని గ్రామ రెవెన్యూ అధికారులు సంప్రవించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎ.అనురాధ, గ్రామ రైతులు విఆర్‌ఒలు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# పోలమాంబ అమ్మవారి హుండీ లెక్కింపు



మక్కువ, జూలై 3 ప్రభాతవార్త :

మండలంలో శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు పోలమాంబ అమ్మవారి ఆలయ హుండీలను బుధవారం లెక్కించారు. చదురుగుడి ఆయలంలో రూ.2,28,109 వనంగుడిలో 1,93,342 ఆదాయం వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి బొబ్బిలి తనిఖీదారు ఎస్.రాజకుమారి, ఆలయ కార్యనిర్వహణ అధికారి వి.వి. సూర్యనారాయణ, ఎంపిటిసి టి.పోలినాయుడు, పూడి దాలినాయుడు, మాజీ చైర్మన్ వై.సింహచలమ్మ, సర్పంచ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి కౌలు రైతు గుర్తింపు కార్డు పొందాలి

## వ్యవసాయ శాఖ ఎడి మహారాజన్

గజపతినగరం, జూలై 3 ప్రభాతవార్త :



భూమిని కౌలుకు సాగు చేసే ప్రతి రైతు కూడా తప్పనిసరిగా కౌలు దారు గుర్తింపు కార్డు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు కె.మహారాజన్ సూచించారు. మండలంలోని పాత బగ్గాం గ్రామంలో కౌలుదారు గుర్తింపు కార్డులు (సిసిఆర్‌సి) లపై బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎడి మహారాజన్ మాట్లాడుతూ సిసిఆర్‌సి కార్డులు చేయించుకోవడం వల్ల రైతులకు పంట నష్ట పరిహారం, భీమా తదితర సదుపాయాలు వర్తిస్తాయని అన్నారు. ఈ క్రాప్ చేసుకునేందుకు కూడా ఈ కార్డులు ఉపయోగపడతాయని అన్నారు. తద్వారా పండిన పంటను ధాన్యం కొనుగోలు ద్వారా కనీస మద్దతు ధర కు అమ్ముకోవచ్చని అన్నారు. ఈ కౌలు దారు గుర్తింపు కార్డులను పొందడానికి ఆయా గ్రామాల్లో ఉన్న సచివాలయాల్లో విఆర్‌ఓను గాని గ్రామ వ్యవసాయ సహాయకులను గాని సంప్రదించాలని అన్నారు. ఈ గుర్తింపు కార్డులను పొందడానికి భూమి యజమాని ఆధార్ కార్డు జెరాక్స్, 1 బి లేదా పట్టా దారు పాస్‌పుస్తకం,కౌలు దారు ఆధార్ కార్డు జెరాక్స్, కౌలు రైతు పాస్ పోటోలు, అఫడవిట్ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి సిహెచ్.ధనలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకుడు కె.ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముడిసరుకు కొరత వల్లే జూట్ మిల్లు తాత్కాలిక మూత

## శ్రామిక సంఘం అధ్యక్షుడు చిక్కాల వెల్లడి

నెల్లిమర్ల,జూలై 3 ప్రభాతవార్త :



ముడిసరుకు కొరత, మార్కెటింగ్ ఇబ్బందుల వల్లే నెల్లిమర్ల జూట్ మిల్లును యాజమాన్యం తాత్కాలికంగా మూసివేశారని జూట్ మిల్లు శ్రామిక సంఘం అధ్యక్షుడు చిక్కాల వెంకట గోవిందరావు స్పష్టం చేశారు. ప్రధాన కార్యదర్శి బేతా అప్పారావుతో కలిసి బుధవారం నెల్లిమర్లలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిల్లు యాజమాన్యం తమ యూనియన్ ప్రతినిధులను సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. అయితే రిటైర్‌మెంటు కార్మికులకు జారీ చేసిన 130 చెక్కులకు సంబంధించిన సొమ్ము బ్యాంకులో జమ చేయాలని, పూర్తి స్థాయిలో జూట్ (నార) ఏర్పాటు చేసుకుని కార్మికులకు ఆరు రోజులు పని కల్పిస్తేనే విధులకు హాజరవుతామని యాజమాన్యానికి తేల్చిచెప్పామని అన్నారు. ముడిసరుకు కొరత, అలాగే ప్రభుత్వం నుంచి గోనెసంచుల కోసం ఎటువంటి ఆర్డర్లు రాకే గత్యంతరం లేక మిల్లును తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు యాజమాన్యం ఆ నోటీసు బోర్డులో పేర్కొందని వారు వివరించారు. మిల్లు ఎప్పటి నుంచి పున: ప్రారంభం అవుతుందో ఈ నెల 13న యాజమాన్యం నోటీసు బోర్డులో పెడుతుందని తెలిపారు. పై షరతులకు యాజమాన్యం అంగీకరిస్తేనే కార్మికులు విధులకు హాజరవుతారని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో ప్రధాన కార్యదర్శి బేతా అప్పారావుతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రపు సత్యనారాయణ, సంఘం ప్రతినిధులు రెడ్డి సన్యాసినాయుడు (అబద్దం), సముద్రపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# తోటపల్లి కుడికాలువ పరిశీలించిన ఎమ్మెల్యే

బొబ్బిలి, జూలై 3 ప్రభాతవార్త :



తోటపల్లి కుడికాలువ అల్లుపాల్తేరు వద్ద గండి పడపడంతో ఆయుకట్టు రైతులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. బుధవారం ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) బాడంగి మండలం అల్లుపాల్తేరు వద్ద పెద్ద గండిపడడంతో అక్కడ ఆయుకట్టు ౦ైతులు ,ఎమ్మెల్యే కాలువ గండి వద్దకు వెల్లి పరిశీలించి అధికార్లును రప్పించి గండి పూడ్చుగానికి ఏవిదమైన చర్యలుతీసుకొంటారని అడిగి తెలుసు కొన్నారు. వీటిపనులు తొందరలో చేస్తామని అధికారులు ఆయనకు వివరణ ఇచ్చారు.

# ఎమ్మెల్యే విజయోత్సవ సభ జయప్రదం చేయండి



కురుపాం, జూలై 3 ప్రభాతవార్త :

కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి విజయోత్సవ సభ విజయవంతం చేయాలని టీడీపీ పార్టీ కాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్‌చంద్ర దేవ్ కోరారు. మంగళవారం వైరిచర్ల నివాసంలో నియోజకవర్గ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం కురుపాంలో ఈ నెల 5న దళికేశ్వర ఆలయం నుంచి ర్యాలీ అనంతరం సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న సీతాయ్యమ్మ లేఅవుట్‌లో అభినందన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అన్ని మండలాలనాయకులు కార్యకర్తలు పాల్గొనాలన్నారు.

# జగన్నాథపురంలో గ్రామసభ

మెంటాడ, జూలై 3 ప్రభాతవార్త



మండలంలోని జగన్నాథ పురం పంచాయతీలో గ్రామ సర్పంచ్ ప్రసాద్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయం, హౌసింగ్ పారిశుద్ధ్యంపై సంబందిత అధికారులు గ్రామ ప్రజలు ముందుంటారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పారిశుద్ధ్యంపై సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు కోసం అందరూ సహకరించాలని సంబందిత అధికారులు ప్రజలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జగన్నాథపురం పంచాయతీ టీడీపీ పార్టీ నాయకుడు యారగడ రాధ, గుమ్మడి పెంటయ్య, శంకర్, జనసైనికులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లి సాగునీటి పథకం సకాలంలో పూర్తి చేస్తాం

## ఎంఎల్ఏ కిమిడి కళావెంకటరావు



గరివిడి, జూలై 3 ప్రభాతవార్త :

తోటపల్లి సాగు నీటి పథకం సకాలంలో పూర్తి చేస్తామని చీపురుపల్లి ఎంఎల్ఏ కిమిడి కళా వెంకటరావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో ఈ పథకాన్ని ప్రారంభించారని వైకాపా ప్రభుత్వంలో నత్తనడకన పనులు జరిగాయని ఆయన ఆక్షేపించారు. గరివిడి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారులతో వివిధ పథకాలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. తోటపల్లి కాలువ పూడికతీతకు గాను 20 లక్షల రూపాయిలు మంజూరు చేశామని అన్నారు. అలాగే కాలువ మరమ్మత్తు లకు నిధులు మంజూరు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అధికారులు, ఉద్యోగులు కూటమి ప్రభుత్వం విజయానికి సహకరించారని ఆయన పేర్కొంటూ ప్రభుత్వ ఉద్యోగులంటే తమకు ఎనలేని గౌరవమని స్పష్టం చేశారు. వైద్య శాఖ అధికారులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కుక్క కాటు, పాము కాటు వేక్సిన్ అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైల బలరామ్,మండల టిడిపి అధ్యక్షుడు సారిపాక సురేష్‌కుమార్,మాజీ వైస్ ఎంపీపీ బలగ ం వెంకటరావు, టిడిపి నాయకులు యజ్జిపురపు సత్యం, మహంతి రమణమూర్తి, అడపా సూర్యనారాయణ, గొట్టుముక్కల సత్యరాజు, ఎంపీడీఓ మధుసూదనరావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఇఒ పోలుబోతు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# శివ్వాం దళితుల భూ సమస్య పరిష్కరించాలి



గరుగుబిల్లి, జూలై 3 ప్రభాతవార్త

మండలంలో దళితుల భూసమస్య అనేక సంవత్సరాలుగా పరిష్కరించకుండా రెవెన్యూ యంత్రాంగం సాగదీస్తున్నదని 1970లో రెవెన్యూ యంత్రాంగం శివ్వాం గ్రామ దళితులకు 22 ఎకరాలు 80 సెంట్లు భూమిని ప్రభుత్వం మంజూరు చేసి డి పట్టాలను కూడా ఇచ్చిందని ఆ భూమిని అప్పటి నుంచి దళితులు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారని ఆ భూమిపై పెత్తందారులు కన్ను పడి తరచూ దళితుల సాగు చేసుకుంటున్న భూమిపై తప్పుడు సర్వే నెంబర్లతో కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చి రెవెన్యూ పోలీస్ యంత్రాంగం ద్వారా దళితులను ఆ భూమి నుంచి అన్యాయంగా తొలగించారని విమర్శించారు. దళితులపై తప్పుడు కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని హెచ్చరించారు. ఈ సందర్భంగా బుధవారం వివాదస్పద భూములు పరిశీలించేందుకు నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారన్నారు. ఈ సమస్యను జిల్లా వ్యాప్త సమస్యగా పరిగణించి జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, కొల్లి సాంబమూర్తి, బి.వి.రమణ, తదితరులు పాల్గొని జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు.

# కౌలు కార్డులతో రైతులకు మేలు తహశీల్దార్



లక్కవరపుకోట, జూలై 3 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కౌలు (సిపిఆర్‌సి) కార్డుల ద్వారా కవుల రైతులకు ఎంతో మేలు అని తహశీల్దార్ ప్రసాదరావు అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలో వ్యవసాయశాఖ రెవెన్యూ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న కౌలు రైతుల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా తహశీల్దార్ పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ ఆదేశానుసారం కౌలు రైతులకు మేలు జరిగేలా ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు గ్రామాలలో నిర్వహించే సదస్సులు కౌలు రైతులు పాల్గొని సిసిఆర్‌సి కార్డులను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కొట్యాడ, ఖాసాపేట, తలారి గ్రామాలలో వ్యవసాయశాఖ ఏఒ స్వాతికుమారి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# కిమిడిని కలిసిన మంత్రి కొండపల్లి...!.

విజయనగరం, జులై 3 ప్రభాతవార్త ప్రతినిధి



మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బుధవారం చీపురుపల్లి ఎమ్మెలే ్య కిమిడి కళా వెంకట్రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఇరువురూ కొద్ది సేపు తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. కొండపల్లి కొండలరావు కూడా మంత్రి శ్రీనివాస్ వెంట ఉన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు ఫ్యాన్లు, లైట్లు వితరణ

### విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి -ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ సూర శ్రీనివాసరావు

శ్రీకాకుళం, జూలై 3 ప్రభాతవార్త



విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నతస్థాయికి చేరుకుంటారని ఎస్ఎస్ఆర్ ఫౌండర్ డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. క్రమశిక్షణతో చదివితే లక్ష్యాలు చేరుకోవడం చాలా సులువు అని అన్నారు. ఇంటర్మీడియెట్, డిగ్రీలోనే మీ భవిష్యత్తుని నిర్ణయించుకోవడం జరుగుతుందని అన్నారు. శ్రీకాకుళం నగరంలో ప్రభుత్వ బిసి బాలికల కళాశాల వసతి గృహం విద్యార్థినిలకు ఫ్యాన్లు అందించారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మీరంతా భారతదేశ వనితలాగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. మీరంతా ఎంత క్రమశిక్షణగా ఉన్న తీరు చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు. పరీక్షలు పెద్ద సమస్య కానే కాదని, ఆత్మ విశ్వాసంతో ఇష్టంతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. చదువుల్లో భవిష్యత్తులో రాణించాలంటే సానుకూల ధృక్పదం కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఫ్యాన్లు, లైట్లు వితరణ చేసినందుకు హాస్టల్ వార్డెన్ లలిత, విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశ్రమవాసులకు వైద్య సేవలు

కంచిలి, జూలై 3 ప్రభాతవార్త



సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంలోని ఆశ్రమ వాసులకు డాక్టర్ భాస్కర్ మహంతి, 104 వైద్యసిబ్బంది బుధవారం వైద్య సేవలు అందించారు. అలాగే అనాథ వయోవృద్ధులకు, విద్య నిమిత్తం ఆశ్రమం దరి చేరిన 70 మంది గిరిజన విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ప్రతి నెల క్రమం తప్పకుండా ఆశ్రమ వాసులకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ భాస్కర్ మహంతి, 104 వైద్య సిబ్బంది సీతయ్య ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అంగన్వాడీల సమ్మె ఒప్పందంలో అంగీకరించిన అంశాల ఆధారంగా జీఓ ఇవ్వాలి

### -ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు డిమాండ్

కొత్తూరు, జూలై 3 ప్రభాతవార్త



అంగన్వాడీల సమ్మె ఒప్పందంలో అంగీకరించిన అంశాలను, మినిట్స్ కాపీ ఆధారంగా జీఓలను ఇవ్వాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు సిఐటియు డిమాండ్ చేసింది. బుధవారం యూనియన్ నాయకులు కె.వి.హేమలత, కె.లక్ష్మి, సీఐటీయు నేత సిర్ల ప్రసాద్‌లు స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావును నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నం క్యాంపు కార్యాలయంలో కలిసి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఆయన్ని కోరారు. అంగన్వాడీలకు గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని వారంతా డిమాండ్ చేశారు. వీటితో పాటు మెనూ చార్జీలు పెంచాలని, కేంద్రాలకు గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని ఈ సందర్భంగా కోరారు. గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు అనేక రకాలైన సేవలు అందిస్తున్న అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు అందజేశారు. ఎమ్మెల్యే ఎంజీఆర్‌ను కలిసిన వారిలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు కె.లక్ష్మి, కె.వి.హేమలత, ఎం.సుధీష్ణ, రోహిణి, జయలక్ష్మి, సాయకుమారి, రమా, రమణమ్మ, నిర్మల, అరుణలతో పాటు సిఐటియు నేత సిర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌కు భారీగా వినతులు

సంతకవిటి, జూలై 3 ప్రభాతవార్త




మండలంలో బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌లో రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దువలస ఆయకట్టుకు సంబంధించి సాగునీరు అందేలా చూస్తానని చెప్పడం జరిగింది. రాజాం నుంచి వైజాగ్ వెళ్లే ప్రభుత్వ బస్సు ఆపి వేయడం జరిగిందని, దాన్ని మరలా పునరుద్ధరించాలని చెప్పడం జరిగింది. మండలంలో ఐదు సంవత్సరాల నుంచి ఉన్న సమస్యలను ప్రజల నుంచి అర్జీలు అందుకున్నారు. అలాగే సంతకవిటిలో పలు గ్రామాల్లో రహదారులు లేక ఇబ్బంది పడుతున్నారు. వాటి మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని చెప్పడం జరిగింది. త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని చెప్పడం జరిగింది. కొందరికి ఇల్లు బిల్ అవ్వలేదని అర్జీ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు, మండల అధ్యక్షుడు గట్టి భాను, రఘుబాబు, మండల నాయకులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# కౌలు రైతుల గుర్తింపునకు గ్రామ సభలు

ఆముదాలవలస, జూలై 3 ప్రభాతవార్త



మండలంలోని గ్రామాల్లో ఉన్న కౌలు రైతులను గుర్తించడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ విస్తరణాధికారి జీవనజ్యోతి అన్నారు. గట్టుముడిపేట గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలురైతులు తమ యొక్క పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. పేర్లు నమోదు చేసుకున్న వారికి పంటల బీమా, విత్తనాలు, పురుగు మందులలో సబ్సిడీపై రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. జనసేన నాయకులు వీరగొట్టపు బాల మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని రైతులు ఈ పథకాలను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా గుర్తింపు కార్డు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పైడి లక్ష్మి, ఎండ అప్పలనాయుడు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కిట్లు పంపిణీ

కంచిలి, జూలై 3 ప్రభాతవార్త



ఎంఎస్‌పల్లి హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, మోడల్ స్కూల్ డీజీపురం, ముండల, సిర్తలి, గ్రామాల్లో పిల్లలకు స్కూల్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఎంఈఓ శివప్రసాద్, ఎంఈఓ 2 కురయ్య, రామారావు, చిన్నబాబు, పురుషోత్తం, కిషోర్, టీవీ రమణ, పూర్ణ సూర్యనారాయణ, శ్రీకాంత్ వంశీ, హరిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్వాక్రా సిఎఫ్‌ల అక్రమ వసూళ్లను అరికట్టండి

ఇచ్ఛాపురం, జూలై 3 ప్రభాతవార్త




డ్వాక్రా సంఘాల సిఎఫ్‌లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఎంపీటీసీ సభ్యులు ధ్వజమెత్తారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన మండల సాధారణ సమావేశం జరిగింది. కేశుపురం ఎంపీటీసీ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, సిఎఫ్‌లు డ్వాక్రా రుణాలు మంజూరు చేసేందుకు స్వయంశక్తి సంఘాల సభ్యుల నుంచి లంచాలు వసూలు చేస్తున్నారని అన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు నుంచి కూడా సిఎఫ్‌లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, డబ్బులు ఇవ్వకపోతే రుణాలు రాకుండా అడ్డుకుంటున్నారని సభ్యులు నిలదీశారు. ఈ విషయం ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎపిఎం గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నీటి పారుదల రంగం పనులు జరగలేదని కేశుపురం గ్రోయిన్ పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలని ఎంపీటీసీ చక్రవర్తి కోరారు. అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఐసిడిఎస్ పీఓ నాగరాణిని కేశుపురం సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు చెప్పారు. మండలంలో 741 క్వింటాళ్ల వరి విత్తనాలు అందజేశామని వ్యవసాయాధికారి భార్గవి చెప్పారు. 2019 నుంచి అడంగల్ మార్చిన వారికి కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ నిధులు వేయడం లేదని తెలుకుంచి సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. గ్రామాల్లో విద్యుత్ కోతలు అధికంగా ఉన్నాయని సభ్యులు ఎలక్ట్రికల్ ఎఈ గోవిందరావును నిలదీశారు. మశాఖపురంలో విద్యుత్ స్తంభాల విషయంలో స్టేషన్ వరకు వెళ్లడం సబబు కాదని ఎమ్మెల్సీ నర్తు రామారావు చెప్పారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు మెరుగుపరిస్తే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని మెడికల్ ఆఫీసర్ కళ్యాణి చెప్పారు. ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదని ఈదుపురం సర్పంచ్ నర్తు వరప్రసాద్ అన్నారు. ఇదే విషయమై స్వల్ప వివాదం చెలరేగింది. ఎమ్మెల్సీ నర్తు రామారావు జోక్యం చేసుకుని శాంతింపజేశారు. బాహుదానది నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా పట్టించుకోవడం లేదని భిర్లంగి ఎంపీటీసీ దక్కత ఏకాంబరిదేవి అధికారులను నిలదీశారు. జలజీవన్ మిషన్ పైప్‌లైన్ లీకుల వల్ల తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ కృష్ణమూర్తిని ప్రశ్నించారు. కోతుల బెడద నివారించాలని ఏకాంబరిదేవి కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో మొట్టమొదటి స్పేస్ యాక్సిలరేటర్ ఏడబ్ల్యుఎస్ 24 స్టార్టప్‌లకు మద్దతు

టెక్కలి, జూలై 3 ప్రభాతవార్త

భారతదేశంలో మొట్టమొదటి స్పేస్ యాక్సిలరేటర్ ఏడబ్ల్యుఎస్ 24 స్టార్టప్‌లకు మద్దతు ఇస్తుంది. తమిళనాడులోని తూత్తుకుడి నుంచి ఒక లాంచ్ వెహికల్, ఇది శాటిలైట్ స్టార్టప్, పోర్ట్‌బ్లెయిర్, అండమాన్, నికోబార్ దీవుల నుంచి ఒక అధునాతన జియో స్పేషియల్ అనాలసిస్ స్టార్టప్ ఎడబ్ల్యుఎస్ స్పేస్ యాక్సిలరేటర్‌లో పాల్గొనడానికి షార్ట్ లిస్ట్ చేసిన 24 స్టార్టప్‌లలో ఇవి కొన్ని. అంతరిక్ష సాంకేతికతపై దృష్టి కేంద్రీకరించిన స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి సాంకేతిక, వ్యాపారం, మార్గదర్శకత్వానికి ఒక అవకాశం.

# వృద్ధి ప్రణాళికలను ఆవిష్కరించిన హిస్సెన్స్

గార, జూలై 3 ప్రభాతవార్త

ప్రముఖ అంతర్జాతీయ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఉపకరణాల తయారీ సంస్థ హిస్సెన్స్, భారత మార్కెట్‌లో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు తమ సమగ్ర వ్యూహాత్మక ప్రణాళికలను నేడు ప్రకటించింది. ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా తమ రిటైల్ నెట్‌వర్క్‌ను గణనీయంగా వృద్ధి చేయడం, టెలివిజన్‌లు, ఎయిర్ కండిషనర్‌లతో సమా అనేక రకాల అగ్రశ్రేణి ఉత్పత్తులను పరిచయం చేయడం వంటివి ఉన్నాయి. ఆఫ్‌లైన్ ఛానెళ్ల ద్వారా హిస్సెన్స్ యొక్క దూకుడైన విస్తరణ, తాజా సాంకేతిక ఉత్పత్తులను గొప్ప విలువతో అందించడానికి ప్రధాన రిటైల్ మరియు పంపిణీ భాగస్వాములతో భాగస్వామ్యం చేయడంపై దృష్టి పెడుతుంది. ఈ వ్యూహాత్మక చర్య భారతదేశాన్ని హిస్సెన్స్‌కు కీలకమైన వృద్ధి ప్రాంతంగా గుర్తించింది.

# మానవాళి మనుగడకు చెట్టు చాలా అవసరం

కోటబొమ్మాళి, జూలై 3 ప్రభాతవార్త



మానవాళి మనుగడ సాగించాలంటే చెట్లు చాలా అవసరమని మన పెద్దలు అవకాశం ఉన్నా చోటంతా మొక్కలు నాటితే మనం అవసరం లేదని ఆ మొక్కలను నరికి వేయడంతో ప్రకృతి వైపరీత్యాలు జరుగుతున్నాయని మండల బిజెపి అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు అమ్మకోసం ఒక మొక్క నాటాలి కార్యక్రమంలో భాగంగా ఆయన హరిశ్చంద్రపురం చెరువు గట్టుపై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా చిన్నతనంలో రోడ్ల పక్క, పెరటిలో, కళ్లల్లో ఎక్కడ బడితే అక్కడ మొక్కలు కనిపించేవని, క్రమేపి అవి కనుమరుగైపోయాయన్నారు. దీంతో వర్షాలు పడక, ఎండలు ఎక్కువై ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, దీనికి కారణం చెట్లు లేకపోవడమేనని తెలుసుకుని ప్రధాని అమ్మపేరుతో ఒక మొక్క కార్యక్రమం పేరుతో మొక్కలు నాటడం ప్రారంభించారన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన నిమ్మక పాండురంగ

వీరఘట్టం, జూలై 3 ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌బాబుని ఉండవల్లి నివాసంలో బుధవారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సోదరుడు, తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ నిమ్మక పాండురంగ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను వివరిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని లోకేష్‌ను ఆయన అభ్యర్థించారు. తాను అందరినీ కలుపుకుని పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పార్టీకి విధేయుడునై తన తండ్రి స్వర్గీయ నిమ్మక గోపాలరావు పేరు ప్రతిష్టలను నిలబెడతామని నిమ్మక లోకేష్‌కు విన్నవించారు.

# దివ్యాంగులకు లబ్ది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని సన్మానించిన దివ్యాంగులు

నరసన్నపేట, జూలై 3 ప్రభాతవార్త

బుధవారం ఉదయం పార్టీ కార్యాలయంకు విచ్చేసిన నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తికి రాష్ట్ర దివ్యాంగుల కమిటీ సెక్రటరీ ఉణ్ణి సాయి, జిల్లా దివా ్యంగుల కమిటీ అధ్యక్షుడు గురుగుబిల్లి రమణమూర్తి ఆధ్వర్యంలో దివ్యాంగ సభ్యులు పెద్దఎత్తున విచ్చేసి ఎమ్మెల్యే గారికి పుష్పగుచ్ఛం అందజేసి పూలమాలలు, దుశ్శాలువలు వేసి ఘనంగా సన్మానించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, కీర్తిశేషులు నందమూరి తారకరామారావు, దివంగత మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రంనాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దివ్యాంగ సోదరులు మాట్లాడుతూ మా కష్టాలను దృష్టిలో ఉంచుకుని ఏదైతే ఎన్నికల్లో ఇచ్చిన మామీ మేరకు ప్రతి దివ్యాంగుడికి పెన్షన్ 6వేలు పెంచి ప్రతి నెల ఇంటి వద్దకే పంపిస్తామన్న హామీ మేరకు 1వ తేదీన ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే వచ్చి అందజేయడం చాలా సంతోషమని భావిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

# పలు కుటుంబాలకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామ్మోహన్‌రావు పరామర్శ

ఆముదాలవలస, జూలై 3 ప్రభాతవార్త



ప్రమాదబారిన పడిన మరియు ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఆముదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు పరామర్శించారు. కొత్తకోట గ్రామం జనసైనికుడు సోల జగన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. తర్వాత నక్కలపేట గ్రామంలో నూక వెంకటరమణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చేయి విరిగిన సంఘటన తెలుసుకుని పరామర్శించారు. తర్వాత ఎత్తురాజులు ధర్మారావు తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. తర్వాత గోనెపాడు గ్రామంలో పేడాడ అప్పన్న ఇటీవల అనారోగ్యంతో కన్ను మూసారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే దేవరశెట్టి నరసింహమూర్తి ఇటీవల అనారోగ్యంతో కన్ను మూసారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయనతో పాటు సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళిమోహన్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంబాల రాంబాబు, జనసేన ప్రధాన కార్యదర్శి పేడాడ రమణ, సతివాడ రామకృష్ణ, సెటిల్ కార్యదర్శి రొట్ట తవిటినాయుడు, గానేపాడు సర్పంచ్ భిర్లంగి నాగేశ్వరరావు, కొత్తకోట ఉపసర్పంచ్ సింగుపురపు రామారావు, నాయకులు, పేడాడ చక్రధర్, గువ్వ రాజశేఖర్, భాస్కరరావు, ఢిల్లేశ్వరరావు, జన సైనికులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం వార్త



# మేజర్ పంచాయతీలో ముమ్మరంగా డ్రైనేజీ పనులు

కొత్తూరు, జూలై 3 ప్రభాతవార్త



కొత్తూరు మేజర్ పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలోగత కొద్ది రోజుల నుంచి డ్రైనేజీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. తరచూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలతో డ్రైనేజీల్లో ఉన్న పూడికలను చెత్తను తొలగించే కార్యక్రమాలను పలు వీధుల్లో చేపడుతున్నారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా డయేరియా, మలేరియా అంటువ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నట్లు ప్రభాతవార్త అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి గ్రామస్తులకు చెత్త చెదారాలను కాలువల్లో వేయవద్దని సూచిస్తూ నిర్దేశించిన చెత్తబండ్లపై వేయాలని గ్రామస్తులను కోరారు. పూడికతీత పనుల నేపథ్యంలో గ్రామస్తులు పూడికలు తొలగించే కూలీలకు సహకరించాలని కోరారు. వర్షాలు విరివిగా పడక మనుపే డ్రైనేజీ క్లీనింగ్ పనులు ముమ్మరంగా చేపడుతున్న సర్పంచ్ కృష్ణవేణమ్మకు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పొన్నంపేటలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

ఆముదాలవలస, జూలై 3 ప్రభాతవార్త



ఆముదాలవలస మండలం పొన్నంపేటలో యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం జరిగింది. సైబర్ మోసాల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 1930, పిఎంజెజెవై, పిఎంఎస్‌బివై ఇన్సురెన్స్‌ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎటిఎం కార్డ్స్ వల్ల కలిగే ఉపయోగాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు ఆర్‌డిఓ సింధు, సిసి రామప్పడు, సిఎఫ్ గాయత్రి, మాజీ ఎంపీటీసీ ఇప్పిలి సత్యం, మాజీ ప్రెసిడెంట్స్ ఇప్పిలి కోటేశ్వరరావు, ఇప్పిలి సూర్యారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్ వెంకటేష్ (చిన్నూ), రామారావు నిర్వహించారు.

# జగనన్న కాలనీల్లో అన్ని అవకతవకలే

### -పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం -అధికారుల సమీక్షల ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం, జూలై 3 ప్రభాతవార్త



వైకాపా ప్రభుత్వంలో నవరత్నాల పేరిట ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో అన్ని అవకతవకలే జరిగాయని, దీనిపై పూర్తి నివేదిక తమకు అందజేయాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అధికారులకు ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షను నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రెవెన్యూ శాఖపై చర్చ జరుగుతుండగా జగనన్న కాలనీలపై తహశీల్దార్ జయప్రకాష్‌ను వివరాలను అడిగారు. దీనిపై ఆయన మాట్లాడుతూ మండలంలో 19 గ్రామాలలో లే అవుట్‌లు వేయడం జరిగిందని ఆయన చెబుతుండగా గ్రామాల వారీగా భూసేకరణ అందుకు సంబంధించిన నగదు మొత్తం ఎంత చెల్లించారో తనకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. అంతే కాకుండా కేటాయించింది. జిరాయితీ భూమా లేదా డిపట్టా భూమా అనేది పూర్తిగా సమాచారాన్ని తనకు ఇవ్వాలని ఆయన అన్నారు. ఇదొక పెద్ద స్కామ్ అని ఆయన చెబుతూ దీనిపై తాను ప్రత్యేక దృష్టిని సారిస్తానని ఏమైనా అవకతవకలు జరిగినా, ఎవరిని ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఇల్లుపట్టాలు ఇచ్చేటప్పుడు కట్టుకునే విధంగా స్థలాలను కేటాయించాలే తప్ప, పెద్దలకు లబ్ధిని చేకూర్చే విధంగా చేయడం చాలా తప్పిదమని ఆయన గుర్తు చేశారు. దీనిపై డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ కూడా దృష్టి సారించారని ఆయన అన్నారు. అలాగే భూసర్వే అంత తప్పులు తడకని, కేవలం పబ్లిసిటీకి మాత్రం ఉపయోగపడుతుంది తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదని ఆయన అన్నారు. రైతులు మిల్లర్లకు ధాన్యం ఇచ్చేటప్పుడు 80 కేజీలకు బదులుగా 85 కేజీలు తీసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇటువంటివి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయశాఖపై చర్చ జరుగుతుండగా రైతులకు విత్తనాలు, ఎరువులు ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మండలంలో ఎన్ని గ్రూపులకు ట్రాక్టర్లు ఇచ్చారని ఎమ్మెల్యే ప్రశ్నించగా 21 ట్రాక్టర్లు అందజేశామని వ్యవసాయశాఖ అధికారి జక్కు సౌజన్య తెలిపారు. ట్రాక్టర్లు గ్రూపుల దగ్గర ఉన్నాయా, నాయకుల దగ్గర ఉన్నాయా ఇంతకీ ఉన్నాయా అమ్మేశారా అంటూ ఎమ్మెల్యే ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై తక్షణమే దర్యాప్తు చేసి ట్రాక్టర్లను విక్రయిస్తే అటువంటి వారిపై పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి సబ్సిడీ అమౌంట్‌ను రికవరీ చేయాలని ఆయన ఆదేశించారు. నాగావళి ఎడమ కాలువ ఆధునీకరణ పనులు నాణ్యత లోపంగా జరిగాయని జంగిల్ ఎక్కువగా ఉండడంతో శివారు భూములకు సాగునీరందించడం ప్రశ్నార్థకమేనని ఆయన అధికారులపై మండిపడ్డారు. తక్షణమే జంగిల్‌ని క్లియర్ చేసి శివారు భూములకు సాగునీరు అందేలా చూడాలని ఆయన ఆదేశించారు. వైద్య, ఆరోగ్యశాఖపై ఎమ్మెల్యే చర్చిస్తూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉండేటట్టు తమ సిబ్బందిచే చూడడమే కాకుండా పిహెచ్‌సిలలో మందులు కొరత లేకుండా, మెరుగైన వైద్యం అందించేలా చూడాలన్నారు. బిటివాడ పిహెచ్‌సికి 50 లక్షల రూపాయలతో అదనపు భవనం మంజూరయ్యిందని దీన్ని అన్ని సౌకర్యాలతో చక్కగా నిర్మించాలని ఆదేశించారు. వీరఘట్టంలో ఇప్పుడున్న ఆరు పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. వండువ గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద అరకొర పనులు జరిపించడంతో పాటు పనులకు వెళ్లని వారికి కూడా మస్టర్లు వేసి సొమ్ములు కాజేస్తున్నారని గ్రామంలోని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామంలోని 33 ఎకరాల్లో రాయల చెరువు ఉందని దానిలో ఉపాధి పనులు కల్పిస్తే ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆ గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా ఇందుకు ఏపీఎం సత్యంనాయుడు సమాధానం ఇస్తూ 33 ఎకరాల్లో ప్రస్తుతం 20 ఎకరాల్లో క్లియర్‌గా ఉందని దీనిలో తాము ఉపాధి పనుల కల్పిస్తామని సమాధానం ఇచ్చారు. పనులకు వెళ్లకుండా సొమ్ములు కాజేసిన వారి నుంచి రికవరీ చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే పంచాయతీరాజ్ ఐసిడిఎస్, విద్యాశాఖ, పశువైద్యశ్రాఖ, విద్యుత్‌శాఖ, గృహనిర్మాణశ్రాఖ తదితర శాఖలపై ఎమ్మెల్యే జయకృష్ణ పూర్తిస్థాయిలో సమీక్షను నిర్వహించారు. మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యే అయినప్పటికీ ఆయనకు అన్ని శాఖలపై పూర్తిస్థాయిలో పట్టు ఉండడంతో అధికారులు ఒక్కసారిగా నివ్వెరపోయారు. ఇంత లోతుగా సమీక్ష నిర్వహిస్తారని తామనుకోలేదని అధికారులు చెప్పుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, సీనియర్ టీడీపీ నాయకులు పొన్నాడ నాగేశ్వరరావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్ల హరిబాబు, చింతా ఉమామహేశ్వరరావు, మాజీ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కనుగుల లలితకుమారి, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు, మత్స వెంకటరమణ, పప్పల మహేష్, ఎంపీడీఓ ఎం.వి.బాలసుబ్రహ్మణ్యం, తహశీల్దార్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండములగాం ఇండోర్ స్టేడియంను పరిశీలించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, జూలై 3ప్రభాతవార్త



మండలంలోని కొండములగాం ఇండోర్ స్టేడియంను బుధవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఆకస్మికంగా పరిశీలించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉన్నటువంటి ఈ స్టేడియంకు వెళ్లే రహదారి మురికినీరు, వర్షపు నీటితోఅధ్వానంగా ఉంది. ఈ సమస్యను క్రీడాకారులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు వివరించారు. రహదారికి సంబంధించిన మరమ్మత్తుల సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఆయన స్టేడియం పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఆయనతో పాటు నాయకులు లంక శ్యామలరావు, ముప్పిడి సురేష్, రౌతు శ్రీనివాసరావు, వెలిచేటి సురేష్‌కుమార్, దన్నాన సత్తిబాబు, నారాయణశెట్టి శ్రీనివాసరావు, కాయితి రమణ, క్రీడాకారులు, గ్రామస్తులు ఉన్నారు.



ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డీఈఓకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు ఎస్.కిషోర్‌కుమార్, బి.శ్రీరామ్మూర్తి, ఎల్.బాబూరావు, హెచ్.అన్నాజీరావు, బి.సురేష్, ఎల్.కోదండరామయ్య, ఆర్.త్రినాధరావు, పి.చిన్నారావు.

ప్రభాతవార్త-జలుమూరు

4-7pg10.qxd:4-7pg10.qxd 1/1/02 5:42 AM Page 1





## ఒలింపిక్స్‌కు భారత్ స్టార్ అథ్లెట్స్ జ్యోతి, అన్ను

**ఢిల్లీ:** ఇండియా స్టార్ స్ప్రింటర్, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి యెర్రాజీ జ్యోతి పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. జ్యోతితో పాటు, ఆసియా గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్ అన్ను రాణి సహా ఎనిమిది మంది ఇండియా ట్రక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్లు వరల్డ్ ర్యాంకింగ్స్ ద్వారా పారిస్ బెర్తు దక్కించుకున్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్ ఈవెంట్ల క్వాలిఫికేషన్ విండో జూన్ 30వ తేదీతో ముగిసింది. అయితే ఈ మెగా గేమ్స్‌లో పోటీపడే అథ్లెట్ల జాబితాను వరల్డ్ అథ్లెటిక్స్ అధికారికంగా ఇప్పుడు నిర్ధారించింది. అథ్లెట్లు ఆయా ఈవెంట్లలో అర్హత ప్రమాణాలను అందుకోవడం లేదంటే క్వాలిఫికేషన్ విండో ముగిసిన తర్వాత రోడ్ టు ప్యారిస్ ర్యాంకింగ్స్‌తో తమ దేశం తరుపున పారిస్ కోటాలను సాధించవచ్చు. ఈ నేపథ్యంలో మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో కటాఫ్ ర్యాంక్ 40 కాగా, జ్యోతి 34వ స్థానంలో నిలిచి పారిస్‌కు ఎంపికైంది. ఇక జావెలిన్ త్రోయర్ అన్ను రాణి, రోడ్ టు ప్యారిస్ ర్యాంకింగ్స్‌లో టాప్ 32, అథ్లెట్లలో 21వ స్థానంలో నిలిచి కోటా దక్కించుకుంది. కాగా మెన్స్ షాట్‌పుట్‌లో రెండు సార్లు ఆసియా ఛాంపియన్ అయిన తేజిందర్ పాల్ సింగ్ తూర్ 23వ ర్యాంక్‌తోను, మహిళల షాట్‌పుట్‌లో అభా ఖతువా 23వ ర్యాంక్‌తో, మహిళల 5,000 మీటర్ల ఈ వెంట్‌లో పారుల్ చౌదరి 34వ ర్యాంక్‌తోను, మెన్స్ ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబేకర్ 21వ ర్యాంక్, ప్రవీణ్ చిత్రవేల్ 23వ ర్యాంక్, మెన్స్ హైజంప్‌లో సర్వేష్ కుషారే 23వ ర్యాంక్‌తో పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. అయితే మెన్స్ లాంగ్ జంప్ నేషనల్ రికార్డు హోల్డర్ జెస్విన్ ఆల్డ్రిన్ 33వ ర్యాంక్‌తో కటాఫ్ మార్కు 32తో కొద్దిలో కోల్పోయాడు. కాగా అర్హత ప్రమాణాలు అందుకోవడంలో ద్వారా ఇండియా నుండి ఇప్పటికే 14 మంది అథ్లెట్లు ఒలింపిక్స్‌కు ఎంపియ్యారు.

## యూరో కప్ క్వార్టర్ ఫైనల్‌కు తుర్కియే

### ఉత్కంఠ పోరులో ఓడిన ఆస్ట్రియా



**ఢిల్లీ:** యూరో కప్-2024 క్వార్టర్ ఫైనల్ బెర్త్‌లన్నీ ఖరారయ్యాయి. స్పెయిన్, జర్మనీ, పోర్చుగల్, ఫ్రాన్స్, ఇంగ్లండ్, స్విట్జర్‌లాండ్, నెదర్లాండ్స్, తుర్కియే జట్లు ఫైనల్-8కి అర్హత సాధించాయి. జర్మనీలోని రెడ్ బుల్ అరెనా ఫుట్‌బాల్ స్టేడియంలో బుధవారం జరిగిన చివరి రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో ఆస్ట్రియాపై తుర్కియే 2-1 గోల్స్ తేడాతో గెలిచింది. తుర్కియే తరపున మెరి దిమిరల్ రెండు గోల్స్ చేయగా, ఆస్ట్రియా తరపున మైఖేల్ గ్రెగోరిచ్ గోల్ చేశాడు. చివరి నిముషంలో తుర్కియే గోల్ కీపర్ మెర్ట్ గునాక్ అద్భుతమైన స్టాప్‌తో మ్యాచ్ డ్రా కాకుండా చేశాడు. మరోవైపు మరో రౌండ్ ఆఫ్ 16 ప్రీ కార్వర్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లో రొమేనియాపై నెదర్లాండ్స్ 3-0 గోల్స్ తేడాతో గెలుపొంది, క్వార్టర్ ఫైల్స్‌కు అర్హత సాధించింది. కాగ్వా క్వార్టర్ ఫైనల్స్ షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 5వ తేదీన స్పెయిన్-జర్మనీ మధ్య, 6వ తేదీన పోరుచగల్-ఫ్రాన్స్, ఇంగ్లండ్-స్విట్జర్లాండ్ జట్ల మధ్య, 7వ తేదీన నెదర్లాండ్స్-తుర్కియే మధ్య మ్యాచ్ జరుగునుంది.

# సిరీస్ టు ఛాంపియన్స్

### 6న జింబాబ్వేతో ఫస్ట్ మ్యాచ్

### ఫిబ్రవరిలో పాకిస్థాన్‌తో చివరి మ్యాచ్

### బిజీ బిజీగా టీమిండియా షెడ్యూల్



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ముగిసిన తదుపరి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జడేజా టీ 20 లాంటి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు గుడ్ బై చెప్పారు. అంతేకాకుండా ఇప్పటి వరకూ టీమిండియా కోచ్‌గా వ్యవహారించిన రాహుల్ ద్రావిడ్ పదవీ కాలం కూడా ముగిసింది. టీమిండియాకు కొత్త కోచ్ రావడంతో పాటు, టీమిండియాలో యంగ్ ప్లేయర్లు తమ సత్తా నిరూపించుకునే అవకాశాలు కలుగుతున్నాయి. ఇదే సమయంలో టీ 20 ప్రపంచ కప్ టోర్నీ ముగిసిన తరువాత కొత్త కోచ్ నేతృత్వంలో టీమిండియా వరుస షెడ్యూల్త్‌తో బిజీ బిజీ కానుంది. జింబాబ్వేతో సిరీస్ మొదలుకుని పాకిస్థాన్‌తో ఛాంపియన్ ట్రోఫీ వరకూ టీమిండియా తన ప్రయాణాన్ని కొనసాగించనుంది. ఈ నెల 6వ తేదీ నుండి జింబాబ్వేతో భారత్ టీ 20 సిరీస్‌లు ఆడనుంది. దీనికి సంబంధించి ఇప్పటికే టీమిండియా జింబాబ్వే టూర్‌కు వెళ్లింది. టీ 20, 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జింబాబ్వే జట్టుతో శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో యంగ్ ప్లేయర్లతో కూడిన టీమిండియా తలపడనుంది. తదుపరి జూలై 27వ తేదీ నుండి శ్రీలంక పర్యటనకు భారత్ టీమ్ వెళ్ల నుండి. అక్కడ టీమిండియా టీ 20లు, మూడు వన్డేలు ఆడుతుంది. ఈ సిరీస్‌లో టీ 20లో ఆడపోయినప్పటికీ వన్డేల్లో మాత్రం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో బంగ్లాదేశ్ భారత్ పర్యటనకు రానుంది. దీంతో స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్ మ్యాచ్‌లు, మూడు టీ 20ల సిరీస్‌లను టీమిండియా ఆడనుంది. ఈ టెస్ట్ సిరీస్ 2023-2025 ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో కౌంట్ అవుతుంది. దీంతో ఈ సిరీస్ బంగ్లాదేశ్, భారత్‌కు కీలకం కానుంది. అలాగే అక్టోబరు, నవంబరులో మూడు టెస్టు మ్యాచ్‌ల కోసం న్యూజిలాండ్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. ప్రంచ టెస్ట్ ఛాంఫియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించడానికి న్యూజిలాండ్, టీమిండియాలకు ఈ రిసీస్ ప్రాధాన్యత సంతరించుకుంది. నంబరులో భారత్, దక్షిణాఫ్రికా మధ్య నాలుగు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ జరగనున్నాయి. టీ 20 ప్రపంచ కప్-2024 తర్వాత మళ్లీ ఈ రెండు జట్లూ తొలిసారిగా తలపడనున్నాయి. ఇందుకోసం భారత్ దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్ల నుంది. నంబరు నుండి జనవరి 2025 వరకూ ఐదు టెస్టుల సిరీస్ కోసం టీమిండియా ఆస్ట్రేలియా వెళ్లనుంది. అక్కడ ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం భారత్ ఆడనుంది. జనవరి, ఫిబ్రరిలో ఇంగ్లండ్‌తో భారత్ తపడనుంది. దీని నిమిత్తం ఇంగ్లండ్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. ఇంగ్లండ్‌తో స్వదేశంలో ఐదు టీ 20లు, మూడు వన్డేలు ఆడుతుంది. ఇక 2024-25లో చివరి మ్యాచ్ కీలకం కానుండి. మార్చి నెలలో పాకిస్థాన్‌తో భారత్ హై వోల్టేజ్‌తో ఢీ కొట్టనుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌లో భారత్ పర్యటించనుంది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లేందుకు భారత్ ప్రభుత్వం అనుమతి ఇస్తుందా లేదా అనేది ఇంకా తేలలేదు.



## 27 నుండి డ్యూరాండ్ కప్ టోర్నీ

**ఢిల్లీ:** ఆసియాలోనే అత్యంత పురాతనమైన ఫుట్ బాల్ టోర్నీగా గుర్తింపు పొందిన డ్యూరాండ్ కప్ ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ సారి ఈ మెగా టోర్నీకి కోల్‌కతా, అస్సోంలోని కోక్రఝర్‌తో పాటు, కొత్తగా జంషెడ్‌పూర్, షిల్లాంగ్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తున్నాయి. 133వ ఎడిషన్‌గా జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక టోర్నీ అగస్టు 31వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. ఈ మెగా టోర్నీలో 24 జట్లు పాల్గొననున్నాయి. ఈ మొత్తం జట్లు ఆరు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. ఈ టోర్నీలో ఇండియన్ సూపర్ లీగ్, ఐ లీగ్ జట్లతో పాటు, పలు అంతర్జాతీయ జట్లూ పోటీ పడనున్నాయి. ఈ టోర్నీ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగనుంది.

## ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా హార్ధిక్

### టి 20 వరల్డ్ కప్ ర్యాంకింగ్స్ ప్రకటించిన ఐసిసి



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రపంచ నెంబర్ వన్ ఆల్ రౌండర్‌గా టీమిండియా వైస్ కెప్టెన్ హార్ధిక్ పాండ్య నిలిచాడు. శ్రీలంకకు చెందిన వనిందు హసరంగను అధిగమించి నెంబర్ వన్ స్థానానికి చేరాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. ఇందులో ప్రపంచ నెంబర్‌గా హార్ధిక్‌ను ప్రకటించింది. ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో హంసరంగ, మార్కస్ స్టోయినస్, సికిందర్ రజా, షకీబ్ అల్ హసన్, మహ్మద్ నబీ, దీపేంద్ర సింగ్, లియామ్ లివింగ్‌స్టోన్, ఐడెన్ మార్‌క్రమ్, మోయిన్ అలీ ఉన్నారు. ఇక టీ 20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అదిల్ రషీద్ మొదటి స్థానంలో ఉన్నాడు. అన్రిచ్ నోర్ట్‌జె రెండో స్థానానికి చేరుకున్నాడు. ఏడు స్థానాలు మెరుగుపరుచుకుని రెండో స్థానానికి ఎగబాకాడు. ఇక ప్రపంచ కప్‌లో 15 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును గెలుచుకున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 12 స్థానాలు మెరుగుపరుచుకుని 12వ స్థానానికి చేరాడు. టాప్-10 బౌలర్లలో అక్షరపటేల్, కుల్దీప్ యాదవ్ చోటు సంపాదింరు. టీ 20 ప్రపంచ కప్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన అర్షదీప్ సింగ్ 13వ స్థానానికి చేరాడు. శ్రీలంక బౌలర్ హసరంగ రెండో స్థానంలో ఉండగా, ఆఫ్గన్ ఆల్ రౌండర్ రషీద్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నాడు. కాగా టీ 20 వరల్డ్ కప్‌లో అద్భుతమైన ఆటతీరును కనపరిచిన పాండ్య రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 222 పాయింట్లతో హసరంగతో సమానంగా నిలిచాడు. వరల్డ్ కప్‌లో బ్యాటింగ్‌లోను, బౌలింగ్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు. లోయర్ ఆర్డర్‌లో బ్యాట్‌తో ఆకట్టు కోగా, అదే సమయంలో జట్టుకు అవసరమైన సమయంలో బంతితోనూ మ్యాజిక్ చేశాడు. 150 కంటే ఎక్కువ స్ట్రయిక్ రేట్‌తో 144 పరుగులు చేయడంతో పాటు 11 వికెట్లు తీశాడు. కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లుక్లాసెన్, డేవిడ్ మిల్లర్‌తో పాటు, రబాడా వికెట్లు తీసి మ్యాచ్‌ను ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టైటిల్‌ను నెగ్గేందుకు సహకారం అందించాడు.

## వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి సరికొత్త రికార్డులను తిరగరాశాయి. సెన్సెక్స్ తొలి సారి 80 వేల మార్కును అందుకుంది. ఇంట్రాడేలో 80,074 పాయింట్ల వద్ద జీవన కాల గరిష్టాలకు చేరింది. తర్వాత కాస్త క్షీణించి 80వేల మార్కు దిగువన ముగిసింది. నిఫ్టీ కూడా 24,307 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టాలను నమోదు చేసింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ బ్యాంకు షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు ప్రధానంగా కలిసొచ్చింది. సెన్సెక్స్ ఉదయం ఆరంభంలోనే 80,013.77 పాయింట్ల ఎగువన ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఇటీవలే 75వేల మార్కును అందుకున్న సెన్సెక్స్ కేవలం 57 రోజుల్లోనే 80వేల మార్కును చేరుకోవడం విశేషం. చివరికి సెన్సెక్స్ 545.35 పాయింట్ల లాభంతో 79,986.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 162.65 పాయింట్లు పెరిగి 24,286.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.52 రూపాయలుగా ఉంది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్ వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. టిసిఎస్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర 86.30 డాలర్లు, ఔన్సు బంగారం 2356 డాలర్ల వద్ద ట్రేడయింది.



## హెక్సావేర్‌లో 8వేల ఉద్యోగాలు!


**ముంబై, జులై 3:** ప్రముఖ ఐటి సంస్థ హెక్సావేర్ టెక్నాలజీస్ 2024లో సుమారు 6వేల నుంచి 8వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధమైంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతిభావంతులను ఆకర్షించేందుకు కంపెనీ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తుందని సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ బాలసుబ్రమణియన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కంపెనీ వర్క్‌ఫోర్స్‌ను విస్తరించాలని భావిస్తున్నాం. ప్రతిభావంతులైన వ్యక్తులను ఆకర్షించడానికి కంపెనీ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తుంది. ఇండియా, యుఎస్, కెనడా,



మెక్సికో, యూకేతో సహా వివిధ దేశాలలో 2024లో 6వేల నుంచి 8వేల మంది ఉద్యోగులను నియమిస్తాం. భారత్‌లో హైదరాబాద్, నోయిడా, కోయంబత్తూరు, డెహ్రాడూన్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోని కంపెనీ కార్యాలయాల్లో ఉద్యోగులను నియమించాలని నిర్ణయించాం. టెక్ లీడ్స్, ఆటోమేషన్ టెస్టింగ్ స్పెషలిస్ట్‌లు, ఎఇఎం ఆర్కిటెక్ట్‌లు, బిగ్ డేటా లీడ్స్, వర్క్ డే ఫైనాన్షియల్ కన్సల్టెంట్‌లకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది' అన్నారు. అంతర్జాతీయంగా ప్రముఖ ఐటి సంస్థలు కాస్ట్‌కటింగ్ పేరిట ఉద్యోగులను తొలగిస్తున్న నేపథ్యంలో కొన్ని కంపెనీలు మాత్రం కొత్త వారికి అవకాశం కల్పిస్తుండడం మంచి పరిణామమని ఐటి నిపుణులు చెబుతున్నారు.

## ఎంక్యూర్ ఫార్మా, బన్సల్ వైర్ ఐపిఒలు షురూ

**న్యూఢిల్లీ, జులై 3:** ఎంక్యూర్ ఫార్మా ఐపిఒ బుధవారం ప్రారంభమైంది. జులై 5 వరకు షేర్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ధరల శ్రేణిని రూ.960-1008గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.1,952 కోట్లు సమీకరించనుంది. కొత్తగా రూ.860 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.1,152 కోట్లు విలువ చేసే షేర్లు అందుబాటులో ఉంచింది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,112తో 14 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి. ఈ ఐపిఒలో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా కొన్ని షేర్లను రిజర్వ్ చేశారు. అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లకు 50శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తామని ఎంక్యూర్ ఫార్మా తెలిపింది. పుణె కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ వివిధ రకాల ఔషధాల అభివృద్ధి, తయారీ, మార్కెటింగ్ వంటి కార్యకలాపాలు చేపడుతోంది. అదేవిధంగా బన్సల్ వైర్ ఐపిఒ కూడా బుధవారమే ప్రారంభమైంది. జులై 5 వకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. రూ.745 కోట్లు





సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. షేరు ధరల శ్రేణిని రూ.243-256గా నిర్ణయించింది. ఈ ఐపిఒ పూర్తిగా కొత్త షేర్లజారీ ద్వారానే జరుగుతోంది. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,848తో 58 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులతో కంపెనీ కొత్త రకం వైర్ల తయారీలోకి ప్రవేశించే యోచనలో ఉంది. అందుకనుగుణంగా దాద్రిలోని తయారీ కేంద్రంలో మార్పులు చేయనుంది. అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లకు 50శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించారు. ఈ కంపెనీ హై కార్బన్ స్టీల్ వైర్, మైల్డ్ స్టీల్ వైర్, స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్ ఇలా మూడు విభాగాల్లో వైర్లను తయారు చేస్తోంది.

## పెరిగిన టెల్కో టారిఫ్‌ల ధరలు ఇవే..

**ముంబై, జులై 3:** ప్రముఖ టెలికం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా తమ మొబైల్ టారిఫ్ ధరలను పెంచాయి. జియో, ఎయిర్‌టెల్ కొత్త ధరలు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయి. వొడాఫోన్ ఐడియా కొత్త ప్లాన్లు నేటి నుంచి అమల్లోకి వస్తాయి. పెరిగిన ఛార్జీలతో 28 రోజులకు జియోలో కనీస రీఛార్జి మొత్తం రూ.189కి చేరగా, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలో రూ.199కి పెరిగింది. 56 రోజుల ప్లాన్ విషయంలో మూడు టెలికం కంపెనీల ధరలు ఇంచుమించు ఒకేలా ఉన్నాయి. ఎక్కువ మంది వినియోగించే 84 రోజుల ప్లాన్ ధర జియోలో రూ.666 నుంచి రూ.799కి పెరగ్గా, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, ప్రీపెయిడ్ ప్లాన్ ధరలు రూ.719 నుంచి ఏకంగా రూ.859కి పెరిగాయి. డేటా ప్లాన్, పోస్ట్ పెయిడ్ ధరలూ భారీగానే పెరిగాయి. దీనికి తోడు ఇన్నాళ్లు కనీస రీఛార్జి ప్యాకేజీలపై 5జి డేటాను ఉచితంగా, అపరిమితంగా ఇస్తూ వచ్చిన జియో, ఎయిర్‌టెల్ సంస్థలు ప్లాన్ల సవరణ సందర్భంగా కొత్త నిబంధనను తీసుకొచ్చాయి. ఎవరైతే 2జిబి కంటే ఎక్కువ రీఛార్జి చేస్తారో వారికే అపరిమిత 5జి డేటాను అందిస్తామని ప్రకటించాయి. దీంతో 5జి ఫోన్ నుంచి అపరిమిత డేటా అందించాలంటే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి ఉంటుంది. అంటే జియో యూజర్లు 84 రోజులకు రూ.859తోనూ, ఎయిర్‌టెల్‌యూజర్లు 979 రీఛార్జి చేయాల్సి ఉంటుంది.


## అన్‌అకాడమీలో మరోసారి లేఆఫ్స్

**ముంబై, జులై 3:** సాఫ్ట్‌బ్యాంకు పెట్టుబడులున్న ఎడ్‌టెక్ సంస్థ అన్‌అకాడమీ మరోసారి ఉద్యోగులను తొలగించింది. ఈ సారి 250 మందిని కంపెనీ నుంచి తీసేసింది. వ్యాపార సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునే ప్రయత్నంతో పాటు, వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 2023 మార్చిలోనే అన్‌అకాడమీ తొలగింపులు చేపట్టింది. కంపెనీ ఆన్‌లైన్ వ్యాపార వృద్ధి క్షీణించిన కారణంగా మొత్తం ఉద్యోగుల్లో 10శాతం నుంచి 12 శాతం మందికి ఉద్వాసన పలికింది. ఆ తర్వాత నష్టాలను తగ్గించుకోవడంతో పాటు నిధుల్ని సమకూర్చుకునేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా గత రెండేళ్లలో దాదాపు 1500 -2000మంది ఉద్యోగులను తొలగించింది. స్థిరమైన వృద్ధి, వ్యాపార సామర్థ్యం లాంటి విషయాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. తమ కంపెనీలోని ఉద్యోగులకు ఉద్వాసన పలికిన విషయాన్ని సంస్థ ప్రతినిధి ధృవీకరించారు. లేఆఫ్‌కు గురైన వారిలో మార్కెటింగ్, సేల్స్‌తో సహా వివిధ భాగాల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఉన్నారు. తాజాగా అన్‌అకాడమీ వ్యవస్థాపకుడు, సిఇఒ గౌరవ్ ముంజాల్ స్టార్టప్ సంస్థల వైఫల్యాల గురించి ప్రస్తావించారు. ఈ విషయం తెలిపిన మరుసటి రోజే సంస్థ నుంచి లేఆఫ్ ప్రకటన రావడం విశేషం. ఇదిలా ఉండగా, 2023 మార్చి నాటికి కంపెనీ ఆదాయం 26.15శాతం వృద్ధి చెందింది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు 41 శాతం మేర తగ్గి రూ.1,678కోట్లకు చేరుకున్నాయి.




## ఓపెన్‌ఏఐ బోర్డులో 'ఆపిల్'!

**న్యూఢిల్లీ, జులై 3:** ప్రపంచ నంబర్ వన్ కంపెనీ ఆపిల్ ఓపెన్‌ఏఐ బోర్డులో పరిశీలన స్థానాన్ని పొందినట్లు ఒక నివేదిక వెల్లడిం చింది. ఆపిల్ తన ఉత్పత్తుఒల్ల ఓపెన్‌ఏఐ ఆధ్వర్యంలోని చాట్‌జిపిటిను వాడుతున్నట్లు ప్రకటించింది. దాంతో ఇరు కంపెనీల విధానాలను ఏకీకృతం చేయడానికి ఆపిల్ ఓపెన్‌ఏఐ బోర్డులో స్థానం పొందినట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు యాప్‌స్టోర్‌కు సారథ్యం వహిస్తున్న ఫిల్ షిల్లర్‌ను బోర్డులో పరిశీలకుడిగా ఎంచుకున్నట్లు కూడా తెలిపింది. ఆయన గతంలో ఆపిల్ మార్కెటింగ్ వ్యవహారాలు కూడా పర్యవేక్షించేవారు. అతడు ఓపెన్‌ఏఐ బోర్డులో సభ్యుడిగా ఉన్నా ఓటింగ్‌హక్కు లు వంటి కీలక అధికారాలు మాత్రం ఉండవని ఆపిల్ స్పష్టం చేసింది. రెండు సంస్థల విధానాలను ఆపిల్‌కు అనుగుణంగా ఏకీకృతం చేయడానికి ఆయన ప్రయత్నిస్తారని తెలిపింది. ఈ యేడాది చివరి నుంచి షిల్లర్ పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు. జూన్ నెలలో నిర్వహించిన వరల్డ్‌వైడ్ డెవలపర్‌నస కాన్ఫరెన్స్ 2024లో భాగంగా ఆపిల్-ఓపెన్‌ఏఐ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఆపిల్ ఉత్పత్తుల్లో చాట్‌జిపిటిను వినియోగిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ యేడాది చివరి నాటికి ఆపిల్ ఉత్పత్తుల్లో చాట్‌జిపిటి అందుబాటులోకి వస్తుందని తెలిపాయి. ఎలాంటి లాగిన్ వివరాలు అవసరం లేకుండానే ఈ చాట్‌బాట్‌ను వినియోగించుకోవచ్చని ఆపిల్ పేర్కొంది. జనరేటివ్‌ఏఐ వినియోగానికి సంబంధించి ఆపిల్ మెటా, గూగుల్‌తోనూ చర్చలు జరుపుతోంది. ఇంకా వాటిపై స్పష్టత రావాల్సి ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.